డాక్టర్స్ కు
సెల్యూట్
ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
అలుపెరగని పోరాటం... తనను తాను రక్షించుకుంటూ....
తమ ప్రాణాలను ఫణంగా పెట్టి ఒకే కుటుంబం... ఒకే లక్ష్యం...
ఒకే గమ్యంతో... కరోనా బాధితుల ప్రాణాలు కాపాడుతున్న
ఫ్రంట్ లైన్ వారియర్స్‌కు
వందనం.. అభివందనం
ADVT Feature
అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
పేజీలు : 20 జులై 01, 2023 ప్రత్యేక అనుబంధం



ఖమ్మం జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ మెరుగైన సేవలతో ప్రజల ఆదరాభిమానాలు చూరగొంటోంది. అనేక విషయాల్లో ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం తర్వాత వైద్య సౌకర్యాలు మెరుగైనట్లు ఖమ్మం జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మాలతి తెలిఆరు. డాక్టర్స్ డే సందర్భంగా వైద్యరంగంలో ఉన్న ప్రతి ఒక్కరికీ ఆమె శుభాకాంక్షలు తెలుపుతూ 'నవతెలంగాణ'తో ప్రత్యేకంగా మాట్లాడారు. మరిన్ని వివరాలు ఆమె మాటల్లోనే...

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి



వైద్యం పురోగతి

- 12 లక్షల మందికి పైగా కంటివెలుగు పరీక్షలు
- రాష్ట్ర ఆవిర్భావం తర్వాత 9 బస్తీ దవాఖానలు
- కేసీఆర్ కిట్‌తో 14,601 మందికి లబ్ధి
- ఇంకా ఎన్నో వైద్య సేవలతో జిల్లా ముందంజ
- జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ మాలతి

- కేసీఆర్ కిట్ మొదలు కంటివెలుగు వరకు...

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావంతో ప్రభుత్వ ఆస్పత్రిలో కాన్పైన ప్రతి బాలింతకు కేసీఆర్ కిట్ ఇస్తున్నారు. అబ్బాయి పుడితే రూ.12వేలు, అమ్మాయి అయితే రూ.13వేల చొప్పున కేసీఆర్ కిట్‌తో పాటు తల్లికి ఇస్తున్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 14,601 మంది గర్భిణులకు రూఏ.16.44 కోట్ల లబ్ధి చేకూరింది. రూ.48,229 కిట్లను సరఫరా చేశారు. దీనితో పాటు 24,048 మంది గర్భిణులకు న్యూట్రిషియన్ కిట్ సైతం అందించారు. దేశంలో ఎక్కడా లేని కంటివెలుగు పథకం 2018లో రాష్ట్రంలో ప్రారంభించారు. కంటివెలుగు తొలి విడత 6,31,361 మందికి స్క్రీనింగ్ టెస్టులు చేయగా వీరిలో 1,02,350 మందికి రీడింగ్ గ్లాసెస్ ఇచ్చారు. ప్రిస్కిప్షన్ గ్లాసెస్ 66,691 మందికి ఇచ్చారు. కంటివెలుగు రెండో విడత ఈ ఏడాది జనవరి 18వ తేదీన ఖమ్మం వేదికగా నలుగురు ముఖ్యమంత్రుల సాక్షిగా ప్రారంభమైంది. ఈ విడత స్క్రీనింగ్ పరీక్షలు 6,10,444 మందికి చేయగా వీరిలో 1,22,928 మందికి రీడింగ్ గ్లాసెస్ ఇచ్చారు. 59,037 మందికి ప్రిస్కిప్షన్ గ్లాసెస్ అందించారు.

- పల్లె, బస్తీ దవాఖానలు...

ప్రభుత్వం పల్లె, బస్తీ దవాఖానలు సైతం నెలకొల్పింది. జిల్లాలో 161 పల్లె దవాఖానలు ఏర్పాటు చేసి వీటిలో 56 మంది ఎంబీబీఎస్ డాక్టర్లు, 33 మంది బీఏఎంఎస్, 72 మంది బీఎస్సీ నర్సింగ్ చేసిన వారికి ఉపాధి కల్పించింది. జిల్లాలో రూ.117 కోట్లతో 9 బస్తీ దవాఖానలు సైతం నెలకొల్పింది. వీటిలో 9 మంది ఎంబీబీఎస్, మరో 9 మంది స్టాఫ్ నర్స్‌లను ఏర్పాటు చేసింది.

- టీ హబ్..ఆరోగ్యమేళ...

24 గంటల ఉచిత ఆరోగ్యపరీక్షల కోసం టీహబ్‌ను ఏర్పాటు చేసిన ప్రభుత్వం దీనిలో 57

మిగతా 17లో...

కరోనా తగ్గాక పెరిగిన కిడ్నీ సంబంధిత వ్యాధిగ్రస్తులు

• డాక్టర్ యాలమూడి మనోజ్, కాకతీయ కిడ్నీ డయాలసిస్ సెంటర్



నవతెలంగాణ - ఖమ్మం

వివిధ రకాల మందుల వాడకం పెరిగి డీ హైడ్రేషన్ కారణంగా కిడ్నీ సంబంధిత వ్యాధులు పెరిగాయని కాకతీయ కిడ్నీ డయాలసిస్ సెంటర్ వైద్యులు యాలమూడి మనోజ్ (ఎండీ, డీఎం, నెఫ్రాలజీ) స్పష్టం చేశారు. 'డాక్టర్స్ డే' సందర్భంగా 'నవతెలంగాణ'కు కిడ్నీ సంబంధిత వ్యాధులపై వివరించారు. కరోనా తగ్గాక కూడా కిడ్నీ సంబంధిత వ్యాధిగ్రస్తులు పెరిగారన్నారు. కిడ్ని జబ్బులు ఉన్నవారు కూడా వ్యాక్సినేషన్ తీసుకోవాలన్నారు. జ్వరం ఉన్నప్పుడు కాకుండా మిగిలిన సమయంలో వ్యాక్సిన్ తీసుకోవాలని తెలిపారు. కిడ్నీ పేషెంట్స్, బీపీ, షుగర్, బరువు నియంత్రణలో ఉంచుకోవాలన్నారు. మూత్రంలో ప్రోటిన్ పోవడం అనేది కిడ్నీ సమస్యలకు సూచికగా పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కచ్చితంగా నెఫ్రాలజిస్టును సంప్రదించాలన్నారు. కాళ్లు, ముఖం వాసాయంటే అది 95శాతం కిడ్నీ సంబంధిత వ్యాధి ప్రభావంగానే గుర్తించాలన్నారు. చిన్నవయస్సులో బీపీ అధికంగా ఉన్నప్పుడు, కిడ్నీలో నీటి బుడగలు, క్రియాటిన్ పెరగడం, విపరీతమైన వాంతులు, ఆకలి లేకపోవడం, చిన్నవయస్సులోనే రక్తహీనత, ఉబ్బు కామెర్లు ఇవన్నీ కిడ్నీ సంబంధిత వ్యాధిగా గుర్తించాలన్నారు. కిడ్నీ సంబంధిత వ్యాధిగ్రస్తులు ఆకు కూరలు ఎక్కువగా తీసుకొని, మాంసహారం తక్కువగా తీసుకోవా లన్నారు. మనం తీసుకునే ఆహారంలో పొటాషియం, సోడియం శాతం తక్కువగా ఉండాలన్నారు. కొబ్బరినీళ్ళు, అరటిపండ్లు, జ్యూస్‌లు, సోడాలు, కూల్‌డ్రింక్స్ తక్కువగా తీసుకోవాలని వివరించారు. ప్రోటిన్ పోయేవారికి కిడ్నీ బయాప్సీ టెస్టు, చిన్నపిల్లల నుంచి పెద్దల వరకు డయాలసిస్ సౌకర్యం తమ హాస్పిటల్‌లో అందుబాటులో ఉన్నాయ న్నారు. ఎక్కువ మంది చిన్నపిల్లల్లో వచ్చే నెఫ్రోటిక్ సిమ్‌టమ్ (ఉబ్బు కామెర్లు)కు వైద్యం చేస్తున్నట్లు తెలిపారు. నీటిలో మలినాల వల్ల కిడ్నీ పరిమాణం తగ్గుతుందన్నారు. జిల్లాలోని మణు గూరు, కొత్తగూడెం కోల్‌బెల్ట్ ఏరియాలతో పాటు నల్లగొండ, సూర్యాపేట జిల్లాల్లో ఈ తరహా కేసులు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. షుగర్ వ్యాధిగ్రస్తులు, కిడ్నీ ఇన్ఫెక్షన్ ఉన్నవాళ్లు అతిమూత్ర వ్యాధికి గురవుతారని చెప్పారు.

జాగ్రత్తలతో గుండె పదిలం

ప్రముఖ కార్డియాలజిస్టు డాక్టర్ గుదిగొండ కిరణ్‌కుమార్



నవతెలంగాణ- ఖమ్మం

గుండె జబ్బుల వలన ప్రజలు జాగ్రత్తగా ఉండాలని దుర్గావిరించి కార్డియాలజీ హస్పిటల్ డాక్టర్ గుదిగొండ కిరణ్‌కుమార్ అన్నారు. 'డాక్టర్స్ డే' సందర్భంగా 'నవతెలంగాణ'తో మాట్లాడారు. సాధారణంగా రక్తం పలుచగా ఉంటేనే రక్తనాళాల ద్వారా గుండెకు సజావుగా సరఫరా జరగుతుందన్నారు. బ్లాక్ కాకుండా ఉంటాయన్నారు. రక్తం ఉండాల్సిన దానికంటే కాస్త చిక్కబడినా రక్తపోటు అత్యంత వేగంగా పెరుగుతుందన్నారు. గుండెకు చేటు తెచ్చి పెడుతుందన్నారు. ఈసీజీ, టూడీ ఎకో పరీక్షలు చేయించుకోవాలన్నారు. మధుమేహం ఉన్నవారు మరింత జాగ్రత్త వహించాలన్నారు. కనీసం సంవత్సరానికి ఓ సారి వైద్య పరీక్షలు చేయించుకుంటే మంచిదన్నారు.

దోమలతో జాగ్రత్త...

• వాత్సల్య పిల్లల హాస్పిటల్ డా॥ రాజ్‌కుమార్



నవతెలంగాణ-ఖమ్మం

వర్షాకాలం ప్రభావం వల్ల దోమల ఉధృతి ఎక్కువగా ఉండడం కారణంగా ప్రజలకు డెంగ్యూ, చికెన్‌గున్యా వస్తుందని, డెంగ్యు వస్తే జ్వరం తగ్గకపోవడం, ఒల్లునొప్పులు, నీరసంగా ఉండడం జరుగుతుందని, చికెన్‌గున్యా వస్తే కాళ్లు, కీళ్లనొప్పులు తీవ్రంగా ఉంటాయని, ఏజెన్సీ ప్రాంతాల్లో మలేరియా, డెంగ్యూ తీవ్రత అధికంగా ఉంటాయని, దానికి కారణాలు కొబ్బరిబోండాలు, టైర్లు, నీరు నిల్వఉండే గుంతలు, ఓపెన్ డ్రయినేజీ ఇలా ఉండడం వల్ల దోమలు విజృంభిస్తాయన్నారు. దీంతో విషజ్వరాలు, కోవిడ్ పెరుగుతాయన్నారు. జ్వరాలు వచ్చిన వెంటనే కొవిడ్ పరీక్షలు చేయించుకుంటే మంచిదన్నారు.

లోటస్‌లో న్యూరో, ఇన్ఫెర్టిలిటీ సేవలు

వైద్యులు రణధీర్, లావణ్య



నవతెలంగాణ-ఖమ్మం

ఖమ్మం లోటస్ న్యూరో హాస్పిటల్‌లో తలనొప్పి, ఫిట్స్, పక్షవాతం, మెడనొప్పి, నడుము నొప్పి వెన్నుపూస సమస్యలు, కాళ్లు చేతులు లాగడం, నరాల బలహీనత, బిపి, షుగరు, థైరాయిడ్ అన్ని రకాల విష జ్వరాలు డెంగ్యూ మలేరియా, టైఫాయిడ్ మొదలగు వ్యాధులకు చికిత్స అందించబడునని, ఈ వ్యాధులతో బాధపడుతున్నట్లయితే హాస్పిటల్‌కు వచ్చి చికిత్స పొందగలరని, అతి తక్కువ ఖర్చుతో అత్యంత నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నామని డాక్టర్ జడల రణధీర్ తెలిపారు. 24 గంటలు అందుబాటులోఉంటామని చెప్పారు. లోటస్ సూపర్‌స్పెషాలిటీ హాస్పి టల్‌లో ప్రసూతీ, స్త్రీల వ్యాధి ఇన్ఫెర్టిలిటీ సేవలు అందుబాటులో ఉన్నాయని డాక్టర్ వి.లావణ్య తెలిపారు. తమ హాస్పత్రిలో గర్భిణీలకు చెకప్, హైరిస్క్ ప్రెగ్నెన్సీ, రక్తహీనత, బీపీ, షుగర్, నెలసరి సమస్యలు, అధిక రక్తస్రవం, తెల్లబట్ట, లైంగిక వ్యాదులు, గర్భసంచి పూత, క్యాన్సర్, గర్భాశయం, అండాశయం, క్యాన్సర్, మోనోఫాజ సంబందిత సమస్యలు, ఎక్కుసార్లు గర్భ స్రావం, సంతానలేమి సమస్యలు, ఫెర్టిలిటీ సెవలు, నార్మల డెలివరీస్, సిజెరియన్‌లు, ల్యాపరో స్కోపిక్ ట్యుబెక్టమీ, హిస్టెక్టమీ, మైయోమెక్టమీ ఎక్టోపిక్ ప్రెగ్నెన్సీ, అన్ని రకాల సర్జరీలు అందు బాటులో ఉన్నాయని తెలిపారు.

శ్రీరక్ష లో అత్యాధునిక వైద్యసేవలు

డాక్టర్ జి.వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-ఖమ్మం

శ్రీరక్ష హాస్పిటల్‌లో అత్యాధునిక వైద్య సెవలు అందుబాటులో ఉన్నాయని డాక్టర్ జి.వెంకటేశ్వర్లు తెలిపారు. తమ హాస్పిటల్‌లో ఎమర్జెన్సీ, క్రిటికల్ కేర్ సేవలు 24/7 అందుబాటులో ఉన్నాయని తమ హాస్పతిలో ప్రపంచస్థాయి పరికరాలు, క్యాజువాలిటీ, ఐసియూ, అత్యంత అదునాతనమైన ఆపరేషన్ థియేటర్, ల్యాబ్, ల్యాప్రోస్క్రోఫి, లేజర్ పరికరాలు ఉన్నాయన్నారు. ఇప్పటివరకు హైదరాబాద్‌లో అయితేనే వైద్యం జరుగుద్దనే కేసులను కూడా మన హాస్పిటల్‌లో చికిత్సలు అందిస్తున్నామన్నారు. పాయిజనింగ్, పాము, తేలుకాటు, ఎమర్జెన్సీ వెంటిలేటర్ సౌకర్యం ఉందని అంతేకాకుండా విషజ్వరాలు, ఉబ్బసం, అయాసం, పక్షవాతం, హార్టెటాక్ వంటి గుండె జబ్బులు, యాక్సిడెంట్, ఎముకలు విరుగుట, తల, వెన్నుముక దెబ్బ, మెదడు అపరేషన్లు, మోకాళ్ళు మార్పిడి అపరేషన్లు, కీడ్నీలో రాళ్లు, డయాలసిస్, అపెండెక్స్, గర్భసంచి గాల్‌బ్లాడర్స్, ల్యాప్రోస్కోపి అపరేషన్‌లు, పైల్స్, ఫిష్టులా, ఫిషర్స్ లేజర్ ఆపరేషన్‌లు తమ హాస్పిటర్ నందు అందుబాలు ఉన్నాయన్నారు. అదేవిదంగా క్రిటికల్ కేసులను సైతం తాము వైద్యసెవలు అందించి రోగిని ఇంటికి వెళ్లే వరకు జాగ్రత్తగా కాపాడుకుంటున్నామని తెలిపారు. ఇప్పటి వరకు ఆరోగ్యశ్రీ ద్వారా 65వేల మందికి వైద్యసేవలు అందిచామని 7వేల కిడ్నీ ఆపరేషన్‌లు, గత 16 సంవత్సరాలనుండి 10 వేల మంది జీవితాలు కాపాడగలిగామని తెలిపారు.





సాంకేతిక పరిజ్ఞానంతో సేవలు

డా॥ శివక్రిష్ణ సైక్రియటిస్ట్ శాన్వీ హాస్పిటల్



నవతెలంగాణ - ఖమ్మం

మానసిక సమస్యలు తలనొప్పి, ఫిట్స్ మానసి ఆందోళన (డిప్రెషన్) అతిగా భయపడడం, ప్రతి దానిని అనుమాన పడడం, మత్తు పానియాలకు లోన వడం, తనలోతాను మాట్లాడుకోవడం, వంటి సమస్యలపై అత్యాధునిక పరికరాలతో సేవలు అందిస్తున్న డాక్టర్ డి.శశాంఖ శాన్వీ హాస్పిటల్‌లో చర్మ వ్యాదులకు సంబందించి లేజర్ చికిత్సలు అవాంచనీయ రోమాలను అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో తొలగించటం గోర్లకి సంబంధించిన వ్యాదులకి చికిత్స, జుట్టు రాలుట, తమర గజ్జి, తొలగించుట హైడ్రాఫిషల్ (ముఖ సౌంధర్యం కోసం) ఎంఎన్‌ఆర్‌ఎఫ్ ద్వారా ముఖంపై ఉన్న ముడతలు, గుంతలు తొలగించుట పిఆర్‌పి ద్వారా జుట్టు రాలుటకి నివారణ కెమికల్ ఫీల్స్ ద్వారా చర్మ కాంతి పెంచుట తదితర సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు

మానసిక ఒత్తిడికి గురికావొద్దు

డాక్టర్ జివి.మురళీ (న్యూరాలజిస్ట్, తెలంగాణ హాస్పిటల్)



నవతెలంగాణ-ఖమ్మం

శరీరంలో అనారోగ్య సమస్యలు తలెత్తితే వెంటనే వైద్యులను సంప్రదించాలని న్యూరాలజిస్ట్, తెలంగాణ ఆసుపత్రి వైద్యులు జీవి.మురళీ అన్నారు. నేడు జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా 'నవతెలంగాణ'తో ఆయన మాట్లాడారు. పక్షవాతం ప్రమాదకరమైన వ్యాధి అని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి. మానసిక ఒత్తిడికి గురి కాకుండా ఉంటే దీన్ని నివారించవచ్చని అన్నారు. ప్రమాదాలలో తల, మెదడు, వెన్నెముక తదితర శరీర భాగాలకు అన్ని రకాల ఆధునిక పద్ధతులలో శస్త్రచికిత్సలు అందించనున్నట్టు తెలిపారు. ఫిల్మ్, తల తిరుగుడు, కాళ్ళు, చేతులు, వనకడం, తిమ్మిర్లు, మంటలు, నరాల బలహీనత తదితర వాటికి అత్యాధునిక వైద్యంతో ఆస్పత్రిలో చికిత్స అందించనున్నట్టు తెలిపారు.

నమ్మకమైన వైద్యానికి చిరునామా షిఫా

డాక్టర్ అరీఫ్



నవతెలంగాణ-ఖమ్మం

నమ్మకమైన, నాణ్యతకు వైద్యానికి చిరునామాగా షిఫా హాస్పిటర్ అని డాక్టర్ ఆరీఫ్ తెలిపారు. తమ హాస్పిటల్‌లో ఎముకటు, కీళ్ళ సమస్యలు, గర్భిణీ స్త్రీల, సంతానం లేని సమస్యలకు తమ హాస్పత్రిలో ప్రత్యేక వైద్యం అందిస్తున్నామని తెలిపారు. 24 గంటలు అందుబాటులో ఉండి ఇన్ హౌజ్ డాక్టర్ ఆరీఫ్, డాక్టర్ ఆష్మా ప్రతిరోజూ అదుబాటులో ఉంటారని తెలిపారు. అంతేకాకుండా యాక్సిడెంట్, గర్భిణీ స్త్రీలకు ఎమర్జెన్సీ కేసులకు 24 గంటలు సెవలు అందుబాటులో ఉంటున్న ఏకైక హాస్పిటల్ షిఫా అని అన్నారు. హైరిస్క్ కేసులు, నార్మల్ డెలివరీలు, చేస్తున్నామన్నారు. లింగోమెంట్ సర్జరీలు, వెన్నముఖ రిస్క్ సర్జరీలు, కీళ్ళ మార్పిడీ శస్త్ర చికిత్సలు మా ప్రత్యేకత అతకని ఎముకలు, వంగిపోయిన ఎముకలు, చిన్నపిల్లలకు, పెద్దలకు రింగ్‌సైజ్ ద్వారా ఇలిజార్ పద్దతి ద్వారా వైద్యం అందించబడును. రెండు వేర్వేరు అత్యధునికమైన మాడ్యూలర్ ఆపరేషన్, డివైడర్‌లు, డిజిటర్ ఎక్సరేలు, ల్యాపరోస్రోపిలు, స్పెషన్ ఏసీ రూమ్‌లు మాప్రత్యేకత, రుమటాలజీ, (కీళ్ళవాతము) సంబందించి ప్రత్యేక వైద్యం అందించబడును. దశాబ్ధ కాలం నుంచి అనుభవం కలిగిన డాక్టర్‌లు, డాక్టర్ ఆరీఫ్, డాక్టర్ ఆస్మా గార్లు ఇప్పుడు తమ స్వంత భవనంలోనే షిఫా



హాస్పిటర్‌ను ఏర్పరిచి ఖమ్మం, కొత్తగూడెం, మహాబూబాబాద్, సూర్యాపేట జిల్లాలకు ఇతరప్రాంతాలకు కూడా వైద్యసేవలు అందిచంచడం జరుతు గుంది. గైనకాలజిస్ట్, అర్థోపెడిక్‌కి సంబందించి వైద్యము తమ అనుభవంతో ఖచ్చితమైన వైద్యం అందించబడును. హైదరాబాద్ లాంటి మహానగరంలో జరిగే పెద్దపెద్ద ఆపరేషన్‌లు ఇప్పుడు ప్రతిరోజు ఖమ్మంలోనే షిఫా హాస్పిటల్ నందు విజయవంతంగా జరుగుతున్నాయని తెలియ జేయుటకు సంతోషి స్తున్నాము పోలియో మరియు షిపిల్యాడ్రీ వ్యాదులకు గురైన పిల్లలకు ప్రత్యేకమైన వైద్యం అందించడం జరుగు తుంది.







Advt Spl. Feature
నవతెలంగాణ ప్రత్యేక అనుబంధం | 01 శనివారం, జూలై 2023

గర్భిణీలకు మానసిక ప్రశాంతత అవసరం



- **ప్రసూతి, స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ బి.ఎస్.వి.పద్మావతి**

నవతెలంగాణ-ఖమ్మం

గర్భవతి సమయంలో ఎలాంటి ఒత్తిళ్లకు గురికాకుండా ప్రశాంత జీవనం. సాగించడం ద్వారా కడుపులో పెరిగే శిశువు ఆరోగ్యంగా ఉంటాడని ప్రసూతి, స్త్రీ వైద్యం నిపుణురాలు డాక్టర్ బి.ఎస్.వి.పద్మావతి తెలిపారు. డాక్టర్స్‌డే సందర్భంగా చెప్పిన మరిన్ని విషయాలు ఆమె మాటల్లో...మహిళలు నెలతప్పిన వెంటనే డాక్టర్ను "సంప్రదించి వైద్య చేయించుకోవాలి. మొదటి ఆరు నెలలు నెలకోసారి.. ఏడు, ఎనిమిది నెలల్లో రెండుసార్లు తొమ్మి దవ నెలలో వారానికి ఒకసారి కనీసం వైద్య పరీక్షలు అవసరం. ప్రసవం ఎలా అవుతుందోనన్న అనవసర భయం నిజంగా ప్రసవాన్ని కష్టతరం చేస్తుంది. అందువల్ల గర్భం, ప్రసవం సృష్టిలో చాలా సర్వసాధారణమైనవన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. వైద్యురాలిపై విశ్వాసం ఉంచి ఆమె చెప్పినట్లు వైద్య పరీక్షలు చేయించుకుంటూ డాక్టర్ ఇచ్చే సలహాలను పాటిస్తూ ఉండాలి. ఎట్టి పరిస్థితిలోనూ వైద్యుల సూచనలు లేకుండా సొంతంగా ఎలాంటి మందులు వేసుకోకూడదు.

ఆరోగ్యమైన శిశువు కోసం విలువైన పౌష్టికాహారం, పాలు, పండ్లు, ఆకు కూరలు, పప్పు, గుడ్లు, మాంసం, చేపలు వంటివి తీసుకోవాలి. గర్భిణీకి మధ్యాహ్నం ఒక గంట విశ్రాంతి, రాత్రి కనీసం 8 గంటల నిద్ర అవసరం. రక్తహీనత గర్భిణీకి ప్రథమ శత్రువులాంటిది. క్రమమైన వైద్యం ద్వారా రక్తహీనతను పూర్తిగా తొలగించవచ్చు. చక్కెర వ్యాధి, రక్తపోటు, మూత్ర పిండాల వ్యాధి, మూర్ఛ రోగం, గుండె జబ్బు ఉన్న వారు నెల తప్పిన వెంటనే డాక్టర్ను క్రమం తప్పకుండా సంప్రదించాలి. ధనుర్వాతం రాకుండా 2 ఇంజెక్షన్లు తీసుకోవాలి. తేలికపాటి వ్యాయామం డాక్టర్ సలహాతో మాత్రమే చేయాలి. బిడ్డకు, బిడ్డకు మధ్య కనీసం రెండు సంవత్సరాలు గ్యాప్ ఉండేలా చూసుకోవడం ఉత్తమం. తల్లి, బిడ్డల ఆరోగ్యానికి ఇది చాలా అవసరం డెలివరీ అయిన ఆరు వారాలకు వైద్యులను సంప్రదించడం ద్వారా సరైన సలహాలు పొందాలి. అన్ని పాల కంటే తల్లి పాలు బిడ్డకు శ్రేయస్కరమన్న సంగతి మర్చిపోవద్దు. సంతానోత్పత్తితోనే కుటుంబ పరిపూర్ణత... సంతానప్రాప్తి దంపతులకు దేవుడిచ్చిన వరం. సంతాన ప్రాప్తితోనే దంపతులకు కుటుంబ పరిపూర్ణత ఏర్పడుతుంది. శాస్త్ర పరిజ్ఞానం ప్రకారం వైద్యం చేయించుకుంటే చాలా మందిలో సంతాన ప్రాప్తి తప్పకుండా కలుగుతుంది. స్త్రీకి 30 ఏండ్లు దాటిన తర్వాత కష్టసాధ్యమైన పని. గర్భం దాల్చిన మహిళలు తరచూ వైద్యం అపడం, వైద్యులను మార్చడం చేయకూడదు.



గర్భిణీలు జంక్‌ఫుడ్స్‌కి దూరంగా ఉండాలి..

డాక్టర్ వై.ఆంధ్రజ్యోతి (గైనకాలజిస్ట్, అంకుర హాస్పిటల్)




నవతెలంగాణ - ఖమ్మం

గర్భిణులు ఆరోగ్యం పట్ల తీసుకోవల్సిన జాగ్రత్తలను ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ వై.ఆంధ్రజ్యోతి నవతెలంగాణకు వివరించారు. గర్భిణులు గర్భం దాల్సిన దగ్గర నుంచి ఆహారపు అలవాట్లు చాలా ముఖ్యం. చిన్నతనం నుంచి తల్లిదండ్రులు గారాబంగా పెంచడం, జంక్‌ఫుడ్ తినడం వల్ల అదే అలవాటు గర్భవతి అయిన తర్వాత కూడా కొనసాగిస్తుంటారు. కానీ అది తల్లికి, బిడ్డకు చాలా ప్రమాదకరం. ప్రస్తుత పరిస్థితుల్లో గర్భం దాల్చిన దగ్గర నుంచే బెడ్ రెస్ట్ పేరుతో విశ్రాంతి తీసుకోవడం వంటివి చేస్తుంటారు. తల్లి దండ్రులు, భర్త వారిని అమితంగా ఆహారం తీసుకోవాలని ప్రోత్సహిస్తుంటారు. అది కూడా మంచిది కాదు. ఎక్కువగా కూర్చుని ఉండడం వల్ల కండరాలు పట్టుకుపోయి ఇబ్బందులు వస్తాయి. శారీరక శ్రమతోనే ఆరోగ్యంగా ఉంటారు. పౌష్టికాహారం తగు మోతాదులో తీసుకోవాలి. అమితంగా ఆహారం తీసుకోవ డంతో ఉపయోగం లేదు. అంకుర హాస్పిటల్ స్త్రీలకు, పిల్లలకు ప్రత్యేకం. సాధారణ, క్లిష్టమైన కాన్పులు, కాన్పునొప్పి తెలియకుండా మత్తు ఇచ్చే సౌకర్యం, గర్భిణులకు వచ్చే మధుమేహం, బీపీ తదితర ప్రమాదకర వ్యాధులకు ప్రత్యేక చికిత్స, స్త్రీలకు, నవజాత శిశవులకు అన్ని రకాల ఆవ రేష న్ల, లాపరోస్కోపిక్ ఆవ రేష న్, పిల్లలు లేని దంపతులకు ప్రత్యేక చికిత్స, 24 గంటల అత్యవసర చికిత్సతో పాటు గైనకాలజిస్ట్, పిల్లల వైద్యులు ఎమర్జెన్సీ వైద్యులు అందుబాటులో ఉంటారు.







అనారోగ్య సమస్యలొస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలి

డాక్టర్ పి.అసాధారణ్ (న్యూరాలజిస్ట్, కార్తీక్ సూపర్ స్పెషాల్టీ హాస్పిటల్)

నవతెలంగాణ-ఖమ్మం

శరీరంలో అనారోగ్య సమస్యలు తలెత్తితే వెంటనే వైద్యులను సంప్రదించాలని న్యూరాలజిస్ట్, కార్తీక్ సూపర్ స్పెషాల్టీ హాస్పిటల్ వైద్యుడు . అసాధారణ్ అన్నారు. నేడు. జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా 'నవతెలంగాణ'తో మాట్లాడారు. శరీరం తిమ్మిర్లు ఎక్కడం, మాట ఆగిపోవడం, కాళ్లు, చేతులు బలహీనపడడం వంటి లక్షణాలు కనిపిస్తే తక్షణమే వైద్యులను సంప్రదించాలి. పక్షవాతం ప్రమాదకరమైన వ్యాధి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి. మానసిక ఒత్తిడికి గురి కాకుండా ఉంటే దీన్ని నివారించవచ్చని అన్నారు. ప్రమాదాలలో తల, మెదడు, వెన్నెముక తదితర శరీర భాగాలకు అన్ని రకాల ఆధునిక పద్ధతులలో శస్త్రచికిత్సలు అందించనున్నట్లు తెలిపారు. ఫిల్మ్, తల తిరుగుడు, కాళ్ళు, చేతులు, వనకడం, తిమ్మిర్లు, మంటలు, నరాల బలహీనత తదితర వాటికి అత్యాధునిక వైద్యంతో ఆస్పత్రిలో చికిత్స అందించనున్నట్లు తెలిపారు. పై లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు.







నేటి తరం యువతకి ఆదర్శంగా నిలుస్తున్న పృథ్వి ఆర్మీ

- 300 మంది సభ్యులతో నిరంతరం రక్తదాన కార్యక్రమాలు



నవతెలంగాణ-భద్రాచలం రూరల్

నిన్నటి తరం చేసిన సేవలను స్ఫూర్తిగా తీసుకొని నేటి తరం యువతకి ఆదర్శంగా నిలుస్తున్న పృధ్వి ఆర్మీ ఏజెన్సీ ప్రాంతంలో బహుముఖ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ నిరంతరాయంగా సేవలను కొనసాగిస్తున్నారు. దుమ్ముగూడెం మండలంలో మార్క్సిస్టు పార్టీ నాయకులైన బొల్లి నాగేశ్వరరావు అమరజీ బొల్లి రాంబాబులు అనేక రకాల పోరాటాలు నిర్వహించి ఏజెన్సీ ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేశారు. అటువంటి కుటుంబం నుండి వచ్చిన బొల్లి పృథ్వీరాజ్ తన స్నేహితులతో సుమారు 300 మందితో ఒక ఆర్మీని ఏర్పాటు చేసి భద్రాచలంతో పాటు చుట్టుపక్కల ఏజెన్సీ గ్రామ ప్రజలకు అనేక రకాలుగా విస్తృతంగా సేవలు అందిస్తున్నారు. 2018 సంవత్సరంలోనే పృథ్వి ఆర్మీని ఏర్పాటు చేసి అతి తక్కువ కాలంలో సుమారు 600 మందికి రక్తదానం చేసిన చరిత్ర పృథ్వి ఆర్మీకే చెందుతుంది. కరోనా సమయంలో దుమ్ముగూడెం మండలంలోని మారుమూల గిరిజన ప్రాంతాలలో పృథ్వి ఆర్మీ ఆధ్వర్యంలో నిత్యవసర వస్తువులతో పాటు పౌష్టికాహార పంపిణీ చేయించడం ద్వారా కరోనాకాలంలోనూ ఛాంపియన్గా పృథ్వి ఆర్మీ నిలిచిందని చెప్పాలి. అంతేకాక కరోనా సేవలు అందిస్తున్న వివిధ స్వచ్ఛంద సంస్థల కూడా ఆర్థిక తోడ్పాటును అందించి పరోక్షంగా ఇతర స్వచ్ఛంద సంస్థలను కూడా ప్రోత్సహించటం పృథ్వి ఆర్మీకి చెల్లుతుంది. తన ముందు తరం వారంతా కూడా మార్క్సిస్టు పార్టీ బాటలో పయనిస్తూ అనేక రూపాలలో ప్రజా పోరాటాలు నిర్వహించి మార్క్సిస్టు యోధులుగా నిలిచిన చరిత్ర గల కుటుంబం నుండి వచ్చిన పృథ్వీరాజ్ ఈ ప్రాంత ప్రజలకు తన వంతుగా ఏదో ఒక రూపాన సహాయ సహకారాలు అందించాలన్న లక్ష్యంతో సేవా మార్గనించుకొని విజయవంతం అయ్యారు. తన తండ్రి గారైన బొల్లి వెంకటరాజు విద్యుత్తు రంగంలో వృత్తిని నిర్వహిస్తూనే విద్యుత్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటా నిర్వహిస్తూ తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ సంఘానికి భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా అధ్యక్షులుగా అనేక రకాల పోరాటాలను నిర్వహిస్తున్నారు.



తన బాబాయిలు సైతం ప్రజాప్రతినిధులుగా ఏజెన్సీ ప్రాంతంలో పలు రకాల ప్రజాసేవ కార్యక్రమంలోనే అంకితమై పనిచేస్తుండగా వారసులు అంటే ఆస్తులకే కాదు ఆశయాలకి కూడా అని నిరూపిస్తూ పృథ్వీరాజ్ ఏజెన్సీ ప్రాంతంలో తన సేవలను విస్తృత పరుస్తున్నారు. భద్రాచలం ఏజెన్సీలో ఎవరికి ఆపద వచ్చినా మేమున్నామంటూ భరోసాని కల్పిస్తూ అగ్ని ప్రమాదాలు గోదావరి వరదలు వంటి విపత్కర పరిస్థితులలో సర్వం కోల్పోయిన పేదలకు పృథ్వి ఆర్మీ ద్వారా నిత్యవసర వస్తువులతో పాటు వంట సామాగ్రిని కూడా అందించారు. పోరాటాల గల కుటుంబంలో జన్మించి సేవా మార్గంలో ప్రయాణిస్తున్న పృథ్వి రాజ్ స్థాపించిన పృథ్వి ఆర్మీ ఏజెన్సీలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని పట్టణ ప్రముఖులు, మేధావులు, అభ్యుదయ భావవాదులు ఆకాంక్షిస్తున్నారు.

వర్షాకాలంలో ఆస్తమా పేషెంట్లు జాగ్రత్తలు తీసుకోవాలి

- భవ్య హాస్పిటల్ వైద్యులు డాక్టర్ రవి ప్రకాష్



నవతెలంగాణ-గాంధీ చౌక్

వర్షాకాలంలో ఆస్తమా పేషెంట్లు, చిన్న పిల్లలు వర్షంలో తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. చల్లగాలికి వెళ్ళకూడదు. టీబీ, ఆస్తమా, ఉబ్బసం, ఎలర్జీతో బాధపడుతున్న వారు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా చూసుకోవాలి. టీబీ పేషెంట్లు మందులను గవర్నమెంట్ హాస్పిటల్ లో గాని ప్రైవేట్ హాస్పిటల్లో గాని క్రమం తప్పకుండా కోర్స్ వాడినట్లయితే టిబి జబ్బు నుండి ఉపశమనం పొందుతారు.

అనుదినం... జనస్వరం నవతెలంగాణ Advt Spl. Feature ప్రత్యేక అనుబంధం | 01 శనివారం, జూలై 2023

ఏజెన్సీ సంజీవని 'నీరజ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్'

- 24 గంటలు అత్యవసర వైద్య సేవలు



నవతెలంగాణ-భద్రాచలం రూరల్

అందరికీ అందుబాటులో కార్పొరేట్ వైద్యాన్ని అందించాలన్న లక్ష్యంతో భద్రాచలం పట్టణంలో నెలకొల్పిన నీరజ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్. ఏజెన్సీ ప్రాంత సంజీవనిగా వెలుగొందుతుందని చెప్పాలి. నైపుణ్యం అనుభవం కలిగిన ముగ్గురు డాక్టర్ల ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న నీరజ మల్టీస్పెషల్టి హాస్పిటల్ 24 గంటల పాటు అత్యవసర కేసులను చూస్తూ అన్ని రకాల నాణ్యమైన వైద్య సేవలను ఈ ప్రాంత ప్రజలకు అందిస్తుంది. ప్రధానంగా గాంధీ హాస్పటల్‌లో విధులు నిర్వహించి ఎంతో అనుభవం కలిగిన డాక్టర్ సబితా రెడ్డి జనరల్ సర్జన్. అన్ని రకాల ఆపరేషన్‌లను విజయవంతంగా నిర్వహిస్తున్నారు. అదేవిధంగా డాక్టర్ నీరజారెడ్డి జనరల్ ఫిజీషియన్ క్రిటికల్ కేర్ నిపుణులు షుగర్, బిపి, థైరాయిడ్ వంటి దీర్ఘకాల వ్యాధులకు అత్యుత్తమమైన వైద్యనందిస్తూ ఈ ప్రాంత ప్రజల ప్రశంసలు పొందుతున్నారు. చిన్నపిల్లల వైద్యంలో అపార అనుభవం నైపుణ్యం కలిగిన డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి చిన్నపిల్లలకు వచ్చు సీజనల్ జ్వరాలతో పాటు ఇతర అన్ని సమస్యలకు వైద్య సేవలు అందిస్తున్నారు. ఈ ముగ్గురి డాక్టర్ల నిర్వహణలో అన్ని రకాల ఆపరేషన్‌లతో పాటు సీజనల్ జ్వరాలు ఇతర వ్యాధులు తోపాటు గుండె జబ్బులు షుగర్, బిపి, కిడ్నీ సంబంధిత వ్యాధులకు ప్రత్యేక వైద్య సేవన అందిస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో మహిళలలో వచ్చే ఆరోగ్య సమస్యలను పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండి వారికి మెరుగైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో భద్రాచలం పట్టణంలో నెలకొలిపిన నీరజ మల్టీ స్పెషల్ హాస్పిటల్‌లో అత్యధిక సదుపాయాలతో రక్తపరీక్ష కేంద్రంతో సహా అన్ని రకాల సదుపాయాలను కల్పిస్తున్నారు. వైద్యని వ్యాపార కోణంలో కాకుండా ఒక సామాజిక సేవ భావనతో వైద్య సేవలను ప్రారంభించి అతి తక్కువ కాలంలోనే భద్రాచలం పినపాక నియోజకవర్గాలలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందిస్తున్న నీరజ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌కి నవతెలంగాణ సాహితీ సంస్థ నుండి వైద్యుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తుంది.

దంతవైద్యంలో మేటి 'నాగుబండి'

- క్వాలిటీ, అడ్వాన్స్డ్ దంతవైద్యానికి చిరునామా
- 0% వడ్డీతో ఈఎంఐ సౌకర్యం
- డాక్టర్లు నాగుబండి కిరణ్‌కుమార్, మాధవి



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి:

అధునాతన దంతవైద్యంలో మేటిగా నాగుబండి లేజర్ అండ్ ఇంప్లాంట్ మల్టీ స్పెషాలిటీ దంతవైద్యశాల నిలుస్తుందని చిగుళ్లు, కృత్రిమ దంత వైద్యనిపుణులు నాగుబండి కిరణ్‌కుమార్, మాధవి పేర్కొన్నారు. పక్క దంతాలు, సపోర్టు లేకుండా... అరగదీయకుండా ఫిక్స్‌డ్ దంతాలు మూడురోజుల్లో అమర్చబడునని తెలిపారు. డాక్టర్స్ డే సందర్భంగా 'నవతెలంగాణ'తో ప్రత్యేకంగా మాట్లాడారు. అన్ని దంత చికిత్సలపై 0% వడ్డీతో సులభ వాయిదా పద్ధతుల్లో ఈఎంఐ సౌకర్యం ఉన్నట్లు పేర్కొన్నారు. పోలీస్, ఎక్సైజ్ శాఖల ఉద్యోగులకు ఆరోగ్య భద్రత ద్వారా ఉచిత దంత వైద్యం అందిస్తామన్నారు. రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు ఈహెచ్ఎస్ ఉచిత వైద్యం చేసి బిల్ రీయింబర్‌మెంట్ ఇస్తామన్నారు.

చికిత్స ప్రత్యేకతలు...

క్వాలిటీ, అడ్వాన్స్డ్ దంతవైద్యానికి నాగుబండి హాస్పిటల్ చిరునామాగా నిలుస్తుందన్నారు. ఏవిధమైన నొప్పి, ఇంజక్షన్స్, రక్తస్రావం లేకుండా చిగుళ్లకు సంబంధించిన ట్రీట్‌మెంట్ చేస్తామన్నారు. పళ్లు గోరు పోవడం, వేడి, చల్లని పదార్థాలు తిన్నప్పుడు దంతాలు లాగడం, నలుపు కలర్ చిగుర్లను పింక్ కలర్‌లోకి మార్చడం వంటి లేజర్ ట్రీట్‌మెంట్ సౌకర్యం హాస్పిటల్‌కు ఉందన్నారు. పుచ్చిన పళ్లను తీసివేయకుండా రోటరీ ఎండోడాంటిక్స్ ద్వారా అడ్వాన్స్ రూట్‌కెనాల్ చికిత్స, రంగుమారిన పళ్లు, దంతాలు లేనివారికి ఫిక్స్‌డ్ పింగాణి పళ్లు అమర్చడం తమ హాస్పిటల్ ప్రత్యేకతగా పేర్కొన్నారు. పళ్లు అరగదీయకుండా ఫిక్స్‌డ్‌గా పళ్లు అమర్చే ఇంప్లాంట్స్ సౌకర్యం కలదని తెలిపారు. పళ్ల మీద ఫ్యాషన్ టూత్ డైమండ్స్, పళ్ల అందం కోసం స్మైల్ డిజైనింగ్, సెరామిక్ వినీర్స్, టీత్ ఎలైన్‌మెంట్‌లో భాగంగా మెటల్ బ్రేసెస్, టూత్ కలర్డ్ బ్రేసెస్, లింగ్వల్ బ్రేసెస్, ఇన్విజిలైన్ బ్రేసెస్ అమర్చబడుననని వివరించారు. హాస్పిటల్ మెయిన్ బ్రాంచి తిరుమల థియేటర్ సమీపంలో ఉండగా నూతన బ్రాంచీ కొత్తబస్టాండ్ పక్కన సీపీఐ కాంప్లెక్స్‌లో ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలి

- మండల ప్రాథమిక వైద్యురాలు కనకం తనుజ

నవతెలంగాణ-చంద్రుగొండ

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల ప్రాథమిక వైద్యురాలు కనకం తనుజ అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా ఆమె నవతెలంగాణతో మాట్లాడారు. వర్షాకాలం ప్రభావం వల్ల దోమల ఉధృతి ఎక్కువగా ఉండటం కారణంగా ప్రజలకు డెంగ్యూ, చికెన్ గున్యా వస్తుందన్నారు. డెంగ్యూ వస్తే జ్వరం, ఒళ్ళు నొప్పులు, నీరసం ఉండటం జరుగుతుందన్నారు. చికెన్ గున్యా వస్తే కాళ్లు, కీళ్లు నొప్పులు తీవ్రంగా ఉంటాయన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో మలేరియా, డెంగ్యూ తీవ్రత అధికంగా ఉంటాయని దానికి కారణాలు కొబ్బరి బోండాలు, టైర్లు నీరు నిల్వ ఉండే గుంతలు, ఓపెన్ డ్రైనేజీ ఉండటం వల్ల దోమల విజృంభియన్నారు. జ్వరాలు వచ్చిన వెంటనే పరపరీక్షల చేయించుకుంటే మంచిది అన్నారు. నీటిని వేడి చేసుకొని తాగాలన్నారు. పౌష్టిక ఆహారాన్ని తినాలని, అప్పుడు వీటి నుండి రక్షించుకోవచ్చు అన్నారు. ప్రభుత్వ వైద్యశాలలో అన్ని రకాల పరీక్షలు చేస్తున్నారన్నారు. అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

జీర్ణకోశ క్యాన్సర్‌తో జాగ్రత్త

- హెపటైటిస్ బీ, సీ ప్రమాదకరం
- అతిశుద్ధ జలంతో నష్టమే..!
- వైద్యానికి ప్రభుత్వ బడ్జెట్ పెంచాలి..
- జనత సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు చీకటి భారవి, ఎంబీబీఎస్, ఎండీ, డీఎం (గ్యాస్ట్రో), డాక్టర్ కె.మాధవి, ఎంబీబీఎస్, డీఎన్‌బీ, డీజీవో (గైనకాలజిస్టు)



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి:

జీర్ణకోశానికి సంబంధించి రకరకాల క్యాన్సర్‌లు ఇటీవల ఎక్కువగా వస్తున్నాయి... ఆహారనాళం, గాల్‌బ్లాడర్, చిన్న పేగు క్యాన్సర్స్‌ను సకాలంలో గుర్తిస్తే నయం చేయవచ్చని ఖమ్మంలోని జనతా సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు, ప్రముఖ గ్యాస్ట్రో స్పెషలిస్టు చీకటి భారవి పేర్కొన్నారు. డాక్టర్స్‌డే సందర్భంగా 'నవతెలంగాణ'తో ఆయన ప్రత్యేకంగా ముచ్చటించారు. వివరాలు భారవి మాటల్లోనే...

జీర్ణాశయ క్యాన్సర్‌లు...

మౌత్ క్యాన్సర్ మొదలు ఆహారనాళం, చిన్నపేగు, పెద్దపేగు, లివర్, గాల్‌బ్లాడర్‌కు సంబంధించిన క్యాన్సర్‌లు ఇటీవల అధికంగా వస్తున్నాయి. వీటిని త్వరగా గుర్తించి వైద్యం చేస్తే నియంత్రించవచ్చు. ఎండోస్కోపీ, కొలనోస్కోపీ ద్వారా ఈ రకమైన క్యాన్సర్‌లను గుర్తించవచ్చు. ఆకలి మందగించటం, మింగడానికి ఇబ్బందిగా ఉండటం, ముద్ద గొంతు దిగకపోవడం, కొద్దిగా తిన్నా కడుపు నిండినట్టు ఉండటం, కడుపులో పదేపదే నొప్పి రావడం, తక్కువ సమయంలోనే ఎక్కువ బరువును కోల్పోవడం అంటే నెలలో ఐదారు కేజీలు తగ్గడం, ఆరునెలల్లో పది కేజీల బరువు కోల్పోవడం, మోషన్‌లో బ్లడ్ రావడం, పదేపదే విరేచనాలు కావడం, మలబద్దకం వంటి లక్షణాలు ఉంటే దీనికి సంబంధించిన తగిన పరీక్షలు చేయించుకోవాలి.

జీర్ణవ్యవస్థలో తలెత్తే సమస్యలు...

జీర్ణవ్యవస్థలో లివర్, గాల్‌బ్లాడర్, ప్యాంక్రియాస్ గ్రంథి, జీర్ణకోశ వ్యవస్థ (నోటి నుంచి కడుపు వరకు)లో ప్రధానమైనవి. లీవర్‌కు ప్రధానంగా కామెర్ల సమస్య ఉంటుంది. కలుషిత నీరు తాగడం వల్ల హిపటైటిస్ 'ఏ', హిపటైటిస్ 'ఈ' వస్తాయి. హిపటైటిస్ బీ, సీకామెర్లు రక్తం ద్వారా వస్తాయి. ఇది అత్యంత ప్రమాదకరం. నిడిల్స్ ద్వారా, రక్తం ఒకరి నుంచి ఒకరికి సంక్రమించడం వల్ల వైరస్ కూడా ఒకరి నుంచి ఒకరికి వ్యాపిస్తుంది. హిపటైటిస్ బీకి చిన్నవయస్సులోనే వ్యాక్సిన్ వేయించుకోవాలి. ఒకవేళ పెద్దవారికి సోకినా వ్యాక్సిన్ వేయాలి.

అతిశుద్ధ...కలుషితం జలం శ్రేయస్కరం కాదు..

కలుషిత నీరు తాగడం ద్వారా లివర్‌కు హిపటైటిస్ ఏ, హిపటైటిస్ ఈ కామెర్లు వస్తాయి. మినరల్ వాటర్ అన్నీ మంచిది కాదు..వీటి ద్వారా లాభం కన్నా నష్టమే ఎక్కువ. ఇప్పుడు వస్తున్న అతిశుద్ధ జలంతోనూ నష్టమే. మానవ శరీరానికి అందాల్సిన లవణాలు కొన్నింటిని కోల్పో తాం. ఆక్వాగార్డు వాటర్ ఒకింత శ్రేయస్కరం. నీటిని కాచి వడబోసి చల్లారక తాగితే ఆరోగ్యానికి మేలు. సీజన్ మారుతున్న సమయంలో వచ్చే జబ్బులు టైఫాయిడ్, కలర, డైయేరియా వంటి వాటిని కాచి చల్లార్చిన నీటితో నియంత్రించవచ్చు.

వైద్యంపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు...

ప్రభుత్వం వైద్యానికి తగిన నిధులు కేటాయించట్లేదు. ప్రభుత్వమే వైద్యావసరాలు తీర్చేలా ఉండాలి. ఇప్పటికీ ప్రభుత్వం కేవలం 30-40% ప్రజానీకం మాత్రమే ప్రభుత్వ ఆస్పత్రిలో వైద్యం చేయించుకుంటున్నారు. ఈ పరిస్థితి మెరుగుపడాలి. ప్రభుత్వ ఆధీనంలోనే వైద్యం లభించాలి. దీనికి తగినట్టుగా బడ్జెట్ రూపొందించాలి.






ఖమ్మం 'న్యూలైఫ్'లో కార్పొరేట్ స్థాయి వైద్యం

- ఎమర్జెన్సీ అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ రామకృష్ణ

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి



ఖమ్మంలో కార్పొరేట్ స్థాయి వైద్యం 'న్యూలైఫ్' హాస్పిటల్‌లో లభిస్తుందని ఆస్పత్రి వైద్యులు టి. రామకృష్ణ అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా 'నవతెలంగాణ'తో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. ఉమ్మడి ఖమ్మం, నల్లగొండ, వరంగల్ జిల్లాల ప్రజలు కార్పొరేట్ స్థాయి వైద్యం ఖమ్మంలోని న్యూలైఫ్ ఎమర్జెన్సీ అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో లభిస్తుందన్నారు. నగరంలోని నిజాంపేటలో తిరుమల థియేటర్ పక్కన ఉన్న న్యూలైఫ్ హాస్పిటల్‌లో పాలిట్రామా, ఆర్థోపెడిక్, క్రిటికల్ కేర్, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, పల్మనాలజీ విభాగాలలో వైద్యసేవలు లభిస్తున్నాయన్నారు. సాధారణ ప్రజలకు సైతం అందుబాటులో ఉండే ఫీజులతో వైద్యసేవలందిస్తున్నట్లు తెలిపారు. తమ ఆస్పత్రిలో ఎంప్లాయిస్ హెల్త్ స్కీం, జర్నలిస్టు హెల్త్ స్కీం, పోలీసు ఆరోగ్య భద్రత వైద్యసేవలు ఉచితంగా లభిస్తాయని తెలిపారు. అత్యవసర సమయంలో 8008007716 నంబర్‌కు ఫోన్ చేయాల్సిందిగా సూచించారు.









మెదడుకు రక్తప్రసరణ ఆగితే స్ట్రోక్

- స్పర్శ న్యూరో, ఎమర్జెన్సీ హాస్పిటల్ వైద్యులు
- డా. అప్పారావు అనుమోలు, న్యూరో ఫిజిషియన్

నవతెలంగాణ-ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

బ్రెయిన్ అటాక్ అందరూ అనుకొన్నట్లు గుండె పోటు కాదని.. బ్రెయిన్ అటాక్ అనేది మెదడుకు రక్తప్రసరణ తగ్గడం లేదా రక్తనాళం చిట్లిపోవడం ద్వారా సంభవిస్తుందని ఖమ్మంలోని స్పర్శ న్యూరో, ఎమర్జెన్సీ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ అప్పారావు అనుమోలు అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా 'నవతెలంగాణ'తో మాట్లాడారు. తలనొప్పి, ఫిట్స్, పక్షవాతం, మెదడు, వెన్నెముక, నరాల సమస్యలకు తమ ఆస్పత్రిలో వైద్యం లభిస్తుందన్నారు. మరిన్ని వివరాలు ఆయన మాటల్లోనే.. మెదడుకు రక్త ప్రసరణ ఆగిపోవడం వలన కణాలు, ఆక్సిజన్ (ప్రాణ వాయువు) అందక చనిపోతుంటాయి. ఈ కణాలు పనిచే యకపోవటం వలన రోగికి ఇబ్బందులు వస్తాయి. 8 శాతం మందిలో రక్తనాళాలు మూసుకుపోయి, రక్తప్రసరణ ఆగిపోవటం వలన మెదడు పోటు వస్తుంది. 20 శాతం మందిలో మాత్రం రక్తనాళాలు చిట్లిపోయి వస్తుంది. ఇలా రక్తనాళాలు చిట్లిపోయిన వారికి ప్రాణానికి ప్రమాదం ఎక్కువగా ఉంటుంది.



ఏ రకంగా అవయవాలకు ముప్పు..

మెదడు పోటు వలన కాలు, చేయి పడిపోవడం, శరీరంలో ఒకపక్క స్పర్శ పోవటం, మాట్లాడలేకపోవటం, గుర్తులేకపోవటం, మరపురావటం, తూలిపడిపోతుండటం, కళ్ళు తిరగడం. ఆహారం మింగలేకపోవటం, చూపుపోవటం లాంటి అనర్థాలు జరగవచ్చు.

ఎవరిలో వచ్చే అవకాశాలున్నాయి...?

అధిక రక్తపోటు (హై బ్లడ్ ప్లజర్) మధుమేహం, (షుగర్ వ్యాధి) అధిక కొవ్వు శాతం, గుండె జబ్బు ఉన్నవారితో పాటు ధూమపానం (స్మోకింగ్), మద్యపానం (ఆల్కహాల్) అలవాటు ఉన్నవారిలో బ్రెయిన్ అటాక్ ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది. బ్రెయిన్ స్ట్రోక్ వచ్చిన 4 గం॥ల లోపు హాస్పిటల్ కు వస్తే ఈ మధ్యకాలంలో బ్రెయిన్ అటాక్ కు కొత్తమందులు వచ్చాయి. కొన్ని మందులు మొదటి నాలుగు గంటలలోపు ఇవ్వవలసి వుంటుంది.

దీని వలన నష్టాన్ని చాలా వరకు నివారించవచ్చును. ప్రపంచవ్యాప్తంగా జరిపిన పరీక్షల్లో, మొదటి గంటలో వైద్యం మొదలు పెడితే 30-40 శాతం మందిలో పూర్తిగా ఇజబ్బు తగ్గినట్లు నిర్ధారించారు. ఫిజియో థెరఫీ చాలా అవసరం. ఒకసారి బ్రెయిన్ అటాక్ వస్తే, అటువంటి రోగికి మరలా వచ్చే అవకాశం ఉంది. తిరిగి రా కుండా ఉండాలంటే, మందులు తప్పనిసరిగా ప్రతిరోజు వాడాలి. మొదటిసారి స్ట్రోక్ వస్తే కోలుకొన్నంతగా రెండోసారి కోలుకోకపోవచ్చు. కాబట్టి వైద్యుని సలహా పాటించండి.

లక్షణాలు కనిపిస్తే వెంటనే ఆస్పత్రికి చేర్చాలి..

శరీరంలో ఒక పక్క తిమ్మిరిగా వుండటం, ఏదైనా వస్తువును సరిగ్గా పట్టుకోలేకపోవటం, నడకలో ఇబ్బందిగా వుండటం, మాట తడబడటం లాంటివి వస్తే వెంటనే వైద్యుని సంప్రదించాలి. ఒక్కోసారి రోగికి తెలియకపోవచ్చు. ప్రక్కన ఉన్నవారు ఎవరైనా గుర్తిస్తే వెంటనే ఆసుపత్రికి తరలించాలి.

ఇతర లక్షణాలు..

ఎదుటి వారు చెప్పేది అర్థం చేసుకోలేకపోవటం. రెండు కళ్ళలో చూపు తగ్గిపోవటం, తూలిపోవడం, పడిపోతుండటం అకస్మాత్తుగా తీవ్రమైన తలనొప్పి రావటం, ఆహారం మింగలేకపోవడం తదితర లక్షణాలు కూడా బ్రెయిన్ అటాక్ అవ్వచ్చును. వెంటనే వైద్యుని సంప్రదించవలెను.

వెంటనే సంప్రదించాలి..

బ్రెయిన్ అటాక్ వైద్యపరంగా అత్యవసర స్థితి (ఎమర్జెన్సీ), ప్రతి క్షణం చాలా విలువైనది. ఎక్కువసేపు రక్తప్రసరణ జరగకపోతే ఎక్కువ శాతం మెదడు దెబ్బతింటుంది. వైద్యం వెంటనే ప్రారంబిస్తే ప్రాణాల్ని రక్షించటమే కాకుండా, అనేక నష్టాల్ని/అవాంతరాల్ని నివారించవచ్చును. అందువలన వెంటనే సంప్రదించాలి.



రక్తం చిక్కబడితే గుండెపోటుకు దారి

- అక్షర గుండె ఆస్పత్రి వైద్యులు, ప్రముఖ కార్డియాలజిస్టు ఆళనే ప్రవీణ్‌కుమార్

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి:



రక్తం చిక్కబడితే గుండెపోటుకు దారి తీస్తుందని అక్షర గుండె ఆస్పత్రి డాక్టర్ ఆళనే ప్రవీణ్‌కుమార్ అన్నారు. 'డాక్టర్స్ డే' సందర్భంగా 'నవతెలంగాణ'తో మాట్లాడారు. సాధారణంగా రక్తం పలుచగా ఉంటేనే రక్తనాళాల ద్వారా గుండెకు సజావుగా సరఫరా జరగుతుందన్నారు. బ్లాక్ కాకుండా ఉంటాయన్నారు. రక్తం ఉండాల్సిన దానికంటే కాస్త చిక్కబడినా రక్తపోటు అత్యంత వేగంగా పెరుగుతుందన్నారు. గుండెకు చేటు తెచ్చి పెడుతుందన్నారు. ఎప్పటికప్పుడు ఈసీజీ, టూడీ ఎకో పరీక్షలు చేయించుకోవాలన్నారు. మధుమేహం ఉన్నవారు మరింత జాగ్రత్త వహిం చాలన్నారు. కనీసం సంవత్సరానికి ఓ సారి వైద్య పరీక్షలు చేయించుకుంటే మంచిదని సూచించారు.





జీవనశైలిలో మార్పుతో చిక్కులు

- సాయిరాం గ్యాస్ట్రో హాస్పిటల్ వైద్యులు జంగాల సునీల్‌కుమార్



నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి:

ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, ఆహారపు అలవాట్లు, జీవనశైలి తదితర కారణాల వల్ల ఎన్నో వ్యాధులు వస్తున్నాయని సాయిరాం గ్యాస్ట్రో హాస్పిటల్ వైద్యులు జంగాల సునీల్‌కుమార్ తెలిపారు. మనిషి శరీరంలో అత్యంత ముఖ్య మైన అవయవాల్లో కాలేయం ఒకటన్నారు. ఇది ఏమాత్రం దెబ్బతిన్నా శరీరం అదుపుతుందన్నారు. కొన్నేళ్లుగా కాలేయ వ్యాధిగ్రస్తుల సంఖ్య క్రమేణా పెరుగు తున్నట్లు డబ్ల్యూహెచ్‌వో వెల్లడించిందని తెలిపారు. ''డాక్టర్స్ డే' సందర్భంగా 'నవతెలంగాణ'తో మాట్లాడారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే...

అనుచిత మందులు అనర్థదాయకం...

అనుచిత మందులు వాడకుండా కాలేయ జబ్బులున్నవారు ప్రాథమిక దశలో ఆస్పత్రికి వస్తే వ్యాధిని మందులతో నయం చేయవచ్చు. శరీరంలో కాలేయం రెండో అతిపెద్ద అవయవం. జీర్ణవ్యవస్థ సక్రమంగా పనిచేయాలంటే కాలేయం పనితీరు బాగుండాలి. ఇండియాలో అత్యధిక మంది కాలేయ వ్యాధి బారిన పడుతున్నారని గణాంకాలు తెలుపుతున్నాయి. దీనికి ముఖ్య కారణాలు ఆల్కాహాల్, హెపటైటిస్–బీ, హెపటైటిస్–సీ, అధిక బరువు.

సరైన పోషకాలు కీలకం..

ఆరోగ్యకరమైన, పోషకాలతో కూడిన సమతుల్య ఆహారాన్ని తీసుకోవాలి. అధిక ప్రోటిన్ ఉండే పాలు, గుడ్లు, చేపలు, బాదం, వాల్‌నట్, పుచ్చపండు గింజలు అధికంగా తీసుకోవాలి. విటమిన్స్ ఉండే ఆహారం స్వీకరించాలి. ఆకుకూరలు, తాజా పండ్లు, పొద్దుతిరుగుడు గింజలు తీసుకోవాలి.

భయంతో రోగనిరోధకశక్తి తగ్గుతుంది...

భయం వల్ల రోగనిరోధక శక్తి 50శాతం తగ్గుతుంది. సాధారణంగా జీర్ణకోశ నాళం నుంచి వచ్చే రక్తాన్ని కాలేయం వడపోస్తుంది. ఆ తర్వాత రక్తం శరీరంలోని అన్ని భాగాలకు సరఫరా అవుతుంది. మనం తీసుకున్న ఆహారం వల్ల వచ్చే వ్యర్థాలను తొలగించడంలో ప్రముఖ పాత్ర పోషిస్తుంది. ఇన్ఫెక్షన్‌లు, కొవ్వులు, షుగర్‌లను కాలేయం నియంత్రిస్తుంది. మారుతున్న ఆహారపు అలవాట్లతో కొన్నేళ్లుగా యువతలో ఎక్కువమంది లివర్ సమస్యలతో బాధపడుతున్నారు. హెపటైటిస్–బి, సీతో బాధపడేవారు ముందుగానే తగు జాగ్రత్తలు తీసుకుని చికిత్స వరకు వెళ్లకుండా తమను తామే కాపాడుకోవాలి. వీటిని ముందుగానే గుర్తించడం కోసం 'జంగాల రాజేశ్వరరావు సేవ్ యువర్ లివర్ ఫౌండేషన్' చారిటబుల్ ట్రస్టును స్థాపించాం. ప్రతినెలా మొదటి ఆదివారం ఉచిత హెపటైటిస్– బీ, సీ రక్తపరీక్షలు నిర్వహించాం. ఇప్పటి వరకు దాదాపు 5వేల మందికి ఉచిత హెపటైటిస్–బీ వ్యాక్సిన్ ఇచ్చాం.

డాక్టర్, పేషెంట్ రిలేషన్‌షిప్ కీలకం

డాక్టర్, రోగికి సంబంధబాంధవ్యాలు కీలకం. నమ్మకంతోనే సగం జబ్బు తగ్గిపోతుంది. ఈ రిలేషన్‌షిప్‌ను చాలా మంది దెబ్బతీస్తున్నారు. ఈ బంధాన్ని పవిత్రంగా కొనసాగించడం మనందరి బాధ్యత.

రోగ నిర్ధారణలో రేడియాలజీ కీలకం

- స్నేహా డయాగ్నస్టిక్ సెంటర్
- రేడియాలజిస్టు డా॥అనిల్‌కుమార్, సీనియర్ పెథాలజిస్టు డా॥ లతీఫ్

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

రోగ నిర్ధారణలో రేడియాలజీ అత్యంత కీలకమని ఖమ్మంలోని స్నేహ డయాగ్నస్టిక్ సెంటర్ సీనియర్ రేడియాలజిస్టు డా॥ అనిల్‌కుమార్, సీనియర్ పెథాలజిస్టు డా॥ లతీఫ్ స్పష్టం చేశారు. డాక్టర్స్ డే సందర్భంగా 'నవతెలంగాణ'తో ప్రత్యేకంగా మాట్లాడారు. గత 35 ఏళ్లుగా రేడియాలజీ, పెథాలజీ విభాగంలో ఖమ్మంలో స్నేహ డయాగ్నస్టిక్ సెంటర్ సేవలందిస్తున్నట్లు చెప్పారు. అత్యాధునిక వైద్య పరీక్ష పరికరాలతో ఖమ్మం ప్రజలకు చేరువైనట్లు పేర్కొన్నారు. రేడియాలజీ విభాగంలో రోగ నిర్ధారణ అత్యంత సూక్ష్మంగా గుర్తించే 2డీ, 3డీ, 4డీ స్కానింగ్ మెషిన్‌లను అందుబాటులోకి తెచ్చామన్నారు. మారుతున్న వైద్య అవసరాలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు నూతన ఆవిష్కరణలను ప్రజలకు అందుబాటులోకి తేవడంలో స్నేహ డయాగ్నస్టిక్ ముందుంటుందన్నారు. ముఖ్యంగా రోగ నిర్ధారణ, ఫెర్టిలిటీ సమస్యకు రేడియాలజీ అత్యంత కీలకమని పేర్కొన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని నిరంతరం క్వాలిటీ వైద్యం అందిస్తున్నామన్నారు. రోగ నిర్ధారణ పరీక్షల కోసం 9246313646, 7875963433 నెంబర్లను సంప్రదించాల్సిందిగా సూచించారు.

నిల్వ పదార్థాలతో హాని

- గ్రామీణ వైద్యుడు సుబ్బారావు



నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి:

సీజన్ ఏదైనా నిల్వ ఉండే పదార్థాలతో ఎప్పటికీ ముప్పేనని గ్రామీణ వైద్యుడు సుబ్బారావు హెచ్చరించారు. డాక్టర్స్ డే సందర్భంగా 'నవతెలంగాణ'తో మాట్లాడారు. " నిల్వ ఉన్న ఆహారాన్ని అస్సలు తీసుకోకూడదు. మరీ ముఖ్యంగా ఈ కాలంలో నిల్వ ఉంచిన మాంసం వల్ల చాలా ప్రమాదం ఉంది. నిల్వ పదార్థాలతో వాంతులు, విరేచనాలు అయ్యే ప్రమాదం ఉంది. ఒక్కోసారి ప్రాణాల మీదకు కూడా రావచ్చు. వానకాలంలో పొంచివుండే అతిపెద్ద సమస్య దోమల ఉత్పత్తి. దోమకాటు వల్ల మలేరియా, డెంగ్యూ, చికునుగున్యా తదితర జ్వరాలు వస్తాయి. ఇంటి సమీప ప్రాంతాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. అలా ఉంటే లార్వ చేరి ప్రాణహాని జరగొచ్చు. దోమకాటుకు గురికాకుండా దోమ తెరలు, మార్కెట్లో దొరికే మస్కిటో కాయిల్స్ వంటివి వాడాలి. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో డయేరియా ప్రబలే అవకాశం ఉంది. తినే ఆహారం, తిరిగే పరిసరాలు శుభ్రంగా ఉంటే ఈ ప్రమాదం నుంచి బయటపడవచ్చు. వ్యాధి నిరోధక శక్తిని పెంపొందించే పండ్లు, కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలి. సీ విటమిన్ ఉంటే పండ్లు బత్తాయి, ద్రాక్ష, నిమ్మకాయ వంటి వాటికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలి."

Advt Spl. Feature నవతెలంగాణ ప్రత్యేక అనుబంధం | 01 శనివారం, జూలై 2023

Advt Spl. Feature నవతెలంగాణ ప్రత్యేక అనుబంధం | 01 శనివారం, జూలై 2023

'సురక్షిత' వైద్యం

- ఖమ్మంలో అతిపెద్ద ట్రామా కేర్ సెంటర్
- సురక్ష హాస్పిటల్‌లో అన్ని రకాల సర్జరీల నిపుణులు
- మోకాళ్ల మార్పిడి స్పెషలిస్టు, సర్జికల్ రుమటాలజిస్టు, పిడియాట్రిక్ ఆర్థోపెడిక్స్
- నిపుణులు డాక్టర్ జంపాని రవితేజ

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

ఒకప్పుడు ముంబయి, హైదరాబాద్ వంటి పెద్ద నగరాల్లో మాత్రమే అందుబాటులో ఉన్న పెల్విఎస్టాబ్లర్ సర్జరీని ఖమ్మం జిల్లా కేంద్రానికి అందుబాటులోకి తీసుకొచ్చింది శ్రీవేద హెల్త్‌కేర్ సురక్ష హాస్పిటల్. మల్టీస్పెషాలిటీ, ఎమర్జెన్సీ, అతిపెద్ద ట్రామా కేర్ సెంటర్‌గా జిల్లాలోనే ఇది ఘనతికెక్కింది. సురక్ష హాస్పిటల్ ప్రత్యేకతలు, ఇక్కడ లభిస్తున్న వైద్య సేవల గురించి మోకాళ్ళ మార్పిడి స్పెషలిస్టు, సర్జికల్ రుమటాలజిస్టు, పిడియాట్రిక్ ఆర్థోపెడిక్స్ నిపుణులు జంపాని రవితేజ 'డాక్టర్స్ డే' సందర్భంగా ప్రత్యేకంగా వివరించారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే...

సురక్ష హాస్పిటల్ ప్రత్యేకతలు...

సురక్ష హాస్పిటల్ స్థాపనకు ముందు స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ వేర్వేరుగా ఉండేవి. ఓఎండీ, ఓఎంఎస్ మాత్రమే ఉండేవారు. ఆ తర్వాత హయ్యర్ ట్రీట్‌మెంట్‌కు రిఫర్ చేసుకోవాల్సి వచ్చేది. ఎంసీహెచ్, డీఎం వరకు వెళ్లాల్సి వచ్చేది. కాబట్టి సురక్షలో మేము స్పెషాలిటీ, సూపర్ స్పెషాలిటీలను ఒకేచోట చేర్చాం. జనరల్ డిపార్టుమెంట్లు జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, ఆర్థోపెడిక్, గైనకాలజిస్టు, స్పెషాలిటీ డిపార్టుమెంట్లు న్యూరాలజీ, న్యూరోసర్జరీ, యూరాలజీ ఇవన్నీ ఒకేచోట చేర్చాం. ఒకసారి పేషెంట్ సురక్షకు వస్తే వివిధ పరీక్షల కోసం బయటకు వెళ్లాల్సిన పనిలేకుండా అన్ని రకాల డయాగ్నస్టిక్ సర్వీసెస్ అందిస్తున్నాం. ఒక ఎంఆర్ఐ స్కాన్ మినహా ల్యాబ్, అల్ట్రాసౌండ్ స్కాన్, ఎక్స్‌రే సౌకర్యాలున్నాయి. క్లిష్టమైన పేషెంట్స్ వస్తే అందరు డాక్టర్లు ఒకేచోట ఉండటం వల్ల చర్చించుకుని చికిత్స చేస్తాం.

సురక్ష ఆర్థో ప్రత్యేకతలు...

సురక్షలో టోటల్ ఆర్థో కేర్ ఇస్తున్నాం. ఆర్థోపెడిక్‌లో చాలా భాగాలుంటాయి. ఒకటి కీళ్లమార్పిడి, యాక్సిడెంట్ జరిగి చేతులు, కాళ్లు విరిగితే అదొక విభాగం, పెల్విఎస్టాబ్లర్ సర్జరీ (నడుం దగ్గర ఎముకలు విరిగినప్పుడు దాని సమీపంలో ఉండే అవయవాలు దెబ్బతినకుండా చేసే చికిత్స), కీళ్లవాతం (రుమటాలజిస్టు), స్పైన్ ఇవి ఐదు ఒకేచోట ఉండటాన్ని టోటల్ ఆర్థోపెడిక్ కేర్ అంటాం. ఆర్థోపెడిక్‌లో ఏమి చేసినా ఆ తర్వాత ఫిజియోథెరఫీ అనేది కీలకం. మా హాస్పిటల్‌లోనే స్వాగత్ అనే ఫిజియోథెరపిస్టు సైతం అందుబాటులో ఉన్నారు.



కీళ్లమార్పిడిలో అడ్వాన్సెస్...

ఒకప్పుడు కీళ్ల మార్పిడి అనేది అరుదైన సర్జరీ. కానీ ఇప్పుడు సాంకేతికత వృద్ధి చెందడం, నిపుణులు ఎక్కువవడంతో హైదరాబాద్, ముంబయికే కాకుండా ఇప్పుడు చాలా చోట్ల కీళ్లమార్పిడి చేస్తున్నారు. కీళ్లమార్పిడి మొదట్లో సిమెంటెడ్ ఫిక్సేషన్ చేసేవారు. క్రూసియల్ రిటైనింగ్ (సీఆర్ నీ), మొబైల్ బేరింగ్ (ఎంబీనీ) ఇప్పుడు కొత్తగా వచ్చాయి. ఇప్పుడు అత్యంత కొత్త విధానం అందుబాటులోకి వచ్చింది అదే సిమెంట్ లెస్ నీ ప్లేస్‌మెంట్. ఇక తొంటి మార్పిడి విషయానికొస్తే ఒకప్పుడు ప్రాసిసిస్‌లు మార్చేవారు. ఆ తర్వాత అందుబాటులోకి వచ్చిన సిమెంటెడ్ హిప్ రీప్లేస్‌మెంటెడ్, అన్ సిమెంటెడ్ హిప్ రీప్లేస్‌మెంటెడ్ చికిత్సలు కూడా సురక్షలో చేస్తున్నాం. ఒకసారి రీప్లేస్‌మెంట్ అయ్యాక 15 ఏళ్ల తర్వాత అరిగినా రివిజన్ హిప్ రీప్లేస్‌మెంట్ చేస్తున్నాం. ఈ విధానంలో కప్‌కేజ్ సిస్టం, కేజీ కప్ సిస్టం రెండింటినీ ఉపయోగించి పేషెంట్‌ను త్వరగా నడిపించగలుగుతున్నాం.

పెల్విఎస్టాబ్లర్ సర్జరీ...

ఆర్థోపెడిక్స్‌లో అత్యంత క్లిష్టమైన సర్జరీ విభాగం పెల్విఎస్టాబ్లర్ సర్జరీ. రోడ్డుప్రమాదాల వంటివి చోటుచేసుకున్నప్పుడు పేషెంట్ నడుం మీదుగా లారీ, ట్రాక్టర్లు, బస్సుల వంటివి వెళుంటాయి. ఈ క్రమంలో నడుంలో ఉన్న ఎముకలన్నీ విరిగిపోతాయి. ఆ నడుంలో ఉన్న ఎముకలనే పెల్విఎస్టాబ్లర్ అంటాం. వెన్నుపూస నుంచి నడుంకు సపోర్టు ఇచ్చేది పెల్వి, నడుం నుంచి కాళ్లకు సపోర్టు ఇచ్చేది ఎస్టాబ్లర్. పెల్విఎస్టాబ్లం సర్జరీ ఎందుకు క్లిష్టమంటే పెల్విఎస్టాబ్లంలోనే మూత్రసంచివి, గర్భసంచి, మలం పైపు వంటివి ఉంటాయి. ఈ సర్జరీ చేసేందుకు యూరాలజిస్టు, జనరల్ సర్జరీ, ఆర్థోపెడిక్ సర్జరీ నిపుణులు ఉన్నారు.

సురక్షలో ఎన్నో ప్రత్యేకతలు..

సురక్ష హాస్పిటల్‌లో ఆర్థోపెడిక్స్, జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, గైనకాలజీ, న్యూరో సర్జరీ, యూరాలజీ, సైకియాట్రీ, రేడియాలజీ, ఫిజియోథెరఫీ, కార్డియాలజీ, క్రిటికల్ కేర్ సౌకర్యాలు సురక్షలో అందుబాటులో ఉన్నాయి.

సురక్ష ధ్యేయం...

పేషెంట్ ఒక్కసారి హాస్పిటల్‌కు వస్తే అన్నిరకాల సదుపాయాలు ఇక్కడే కల్పించాలనేది మా హాస్పిటల్ ధ్యేయం. ఖమ్మం, కొత్తగూడెం జిల్లాలో అతిపెద్ద ట్రామాసెంటర్ కావాలనేది మా ఆకాంక్ష.

పాము కాటు వేస్తే భయాందోళన వద్దు

- సురక్ష హాస్పిటల్ వైద్యులు రుద్ర గౌతమ్
- నరేష్, ఎంబీబీఎస్, ఎండీ (జనరల్ మెడిసిన్)

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి:



డా॥ గౌతమ్ నరేష్
MBBS, M.D.
(Gen. Medicine)
కన్సల్టెంట్ ఫిజీషియన్

వర్షాకాలంలో పాములు ఎక్కువగా సంచరిస్తుంటాయి. ఇటువంటి సమయంలో రైతులు, వ్యవసాయ కూలీలు, ఇతరత్ర వర్కర్లు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సురక్ష ట్రామా అండ్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు, కన్సల్టెంట్ ఫిజిషియన్ డాక్టర్ రుద్ర గౌతమ్ నరేష్ పేర్కొన్నారు. పాము కాటు వేస్తే ఎలాంటి భయాందోళనవసరం లేదని సకాలంలో విషానికి విరుగుడు ఇస్తే సరిపోతుందన్నారు. ఇప్పటికీ తాను 500కు పైగా పాముకాటు కేసులకు సక్సెస్‌ఫుల్‌గా వైద్యం చేశామన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా పాముకాటుకు సంబంధించిన జాగ్రత్తలు, వైద్యంపై 'నవతెలంగాణ'తో మాట్లాడారు. పాముకాట్లు రెండు రకాలని చెప్పారు. వీటిలో ఒకటి రక్తానికి, మరొకటి నరాలకు సంబంధించిందన్నారు. రక్తపింజర వంటి పాములు రక్తానికి సంబంధించినవి అన్నారు. ఇవి కాటు వేసినప్పుడు రక్తం గడ్డ కడుతుందని, నరాలు చిట్లుతాయని తెలిపారు. శరీర భాగాల నుంచి బ్లీడింగ్ అవుతుందన్నారు. రెండో రకం నరాలపై ప్రభావం చూపే పాముకాటు విషయానికొస్తే తాచుపాము, కట్లపాము వంటివి కాటువేసినప్పుడు సకాలంలో వైద్యం అందకపోతే కనురెప్పలు ఉబ్బడం, పక్షవాతం లాగా వచ్చి ప్రాణాపాయ స్థితికి మనిషి చేరుకుంటాడని వివరించారు. పాము ఏదైనా కాటు వేసిన 15 నిమిషాల్లో స్థానిక పీహెచ్‌సీలకు వెళ్లి ప్రాథమిక వైద్యం తీసుకుని గంటలోపు తమ వద్దకు వస్తే ప్రాణాపాయం నుంచి బయటపడవేస్తామని తెలిపారు. విరుగుడు ఇంజక్షన్లు ఇవ్వడం, కాటు వేసిన చోట శుభ్రం చేయడం, ఆక్సిజన్ పెట్టడం వంటి వైద్యం అందించాలన్నారు. కాటు వేసిన చోట చీము పట్టే అవకాశం ఉందన్నారు. దీనికి ట్రీట్‌మెంట్ ఇస్తామని.. పాము కాటు ప్రభావం పది రోజుల వరకు ఉంటుందన్నారు. వర్షాకాలంలో రాళ్లు, పొదలు, మట్టి పనులు చేసేవారు మోకాళ్ల కిందివరకు ఉండే దుస్తులు, లేదంటే షూ ధరించాలన్నారు. చేతులకు కచ్చితంగా గ్లౌస్ వేసుకోవాలన్నారు. తగు జాగ్రత్తలు తీసుకోనప్పుడే పాణ్రాపాయం పొంచివుంటుందని హెచ్చరించారు.

ఛాతినొప్పి.. గుండెపోటు వేర్వేరు..

- గోపగాని సురేందర్, బ్రీత్ చెస్ట్ అండ్ జనరల్ హాస్పిటల్

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి



కన్సల్టెంట్ : డా॥ గోపగాని సురేందర్
M.B.B.S., M.D., DTCD
ఛాతి మరియు జనరల్ వైద్యనిపుణులు

ఛాతి నొప్పి, గుండె నొప్పికి తేడాలు గుర్తించడంలో కొందరు పొరబడుతుంటారని బ్రీత్ ఛెస్ట్ అండ్ జనరల్ హాస్పిటల్ వైద్యులు గోపగాని సురేందర్ తెలిపారు. ఇవి రెండూ వేర్వేరు అని చెప్పారు. 'డాక్టర్స్' డే సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడారు. ఛాతి భాగంలో నొప్పి, కల్లె పచ్చగా పడటం, శ్వాస తీసుకునేటప్పుడు నొప్పి రావడం ఇలాంటివన్నీ న్యుమోనియా లక్షణాలుగా చెప్పుకోవచ్చున్నారు. ఛాతినొప్పి, గుండెనొప్పికి తేడా గుర్తించేందుకు కొన్ని మెలకువలు సూచించారు. గుండెపోటు అనేది షుగర్, బీపీ, స్థూలకాయం, థైరాయిడ్ సరిగా పనిచేయని వారికి, కొవ్వుశాతం, బ్యాడ్ కొలెస్ట్రాల్ ఉన్నవారికి వచ్చే అవకాశం ఉందన్నారు. మిగతా గుండెనొప్పులు గ్యాస్టిక్ ప్రాబ్లం ఉన్నవారికి వస్తుంటాయన్నారు. సిగరేట్, బీడీ సేవించే వారికి అన్నవాహిక పనిచేయకుండా పోయి తీవ్ర నొప్పి వస్తుందన్నారు. ఊపరితిత్తుల్లో సూక్ష్మక్రీములు చేరడాన్ని ప్లూరసీ అంటారని తెలిపారు. ఎన్ని మందులు వాడినా తగ్గదన్నారు. తెల్లవారుజామున వచ్చిన ఛాతి నొప్పులను నిర్లక్ష్యం చేయకుండా ఉండాలన్నారు. వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలన్నారు. మైలిన్ అనే కొవ్వు పొర కరిగి పోవడం వల్ల షుగర్ పేషెంట్లకు నొప్పి తెలియదన్నారు. కొన్ని సందర్భాల్లో గుండెనొప్పి మెడకు కూడా పాకే అవకాశం ఉందన్నారు. ప్రథమచికిత్సగా సార్బిట్రేట్ 10 ఎంఎల్ ట్యాబ్లెట్‌ను నాలుక కిందబెట్టి ఆస్పత్రికి వెళ్లాలన్నారు. ఈ ట్యాబ్లెట్‌తో నొప్పి తగ్గితే గుండెపోటు కాదని, లేదంటే హార్ట్‌ఎటాక్‌గా నిర్ధారించుకోవాలన్నారు.

అనువదనం... జనస్వరం Advt Spl. Feature నవతెలంగాణ ప్రత్యేక అనుబంధం | 01 శనివారం, జూలై 2023

వర్షాకాలంలో పిల్లల ఆరోగ్యం జాగ్రత్త..!

- జాబిల్లి తల్లీ పిల్లల ఆస్పత్రి వైద్యులు డాక్టర్ మోపర్తి సురేష్ బాబు



నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల ప్రభావం ఎక్కువ పిల్లల ఆరోగ్యం విషయంలో జాగ్రత్తగా ఉండాలి.. లేకుంటే అనేక రకాల జబ్బులు వస్తాయని ఖమ్మంలోని ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ మోపర్తి సురేష్ బాబు చెప్పారు. డాక్టర్స్ డే సందర్భంగా 'నవతెలంగాణ'తో ప్రత్యేకంగా మాట్లాడారు. వివరాలు డాక్టర్ మాటల్లోనే...'వర్షాకాలంలో పిల్లలను చాలా జాగ్రత్తగా చూసుకోవడం ముఖ్యం.. జ్వరం, శ్వాసకోశ ఇన్ఫెక్షన్లు, ఫంగల్ ఇన్ఫెక్షన్లు, పొత్తికడుపు ఇన్ఫెక్షన్ల సమస్యలు పెరుగుతాయి. వర్షకాలంలో పిల్లలకు పరిశుభ్రత పద్ధతులు, జాగ్రత్తల గురించి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉంది.

వానాకాలంలో పిల్లల ఆరోగ్యం కోసం చిట్కాలు..


వర్షాకాలంలో పిల్లలకు శుద్ధి చేసిన తాగునీరు, మరగించి చల్లార్చిన నీంం తాగేలా చూసుకోండి.. లి.మలేరియా, డెంగ్యూ ఇతర వ్యాధుల వ్యాప్తిని నివారించడానికి దోమల వద్దిని నివారించడానికి పరిసరాలను శుభ్రంగా ఉంచండి..

ఫంగల్ ఇన్ఫెక్షన్లను నివారించడానికి తడి బట్టలు, బూట్లు తప్పనిసరిగా ఆరుబయట ఆరబెట్టాలి..

- పిల్లలు భోజనానికి ముందు చేతులు బాగా కడుక్కునేలా ప్రోత్సహించండి
- స్కిప్పింగ్, హెూపింగ్, టేబుల్ టెన్నిస్ మొదలైన ఇండోర్ ఫిజికల్ యాక్టివిటీస్ వంటి శారీరక శ్రమ కలిగించే క్రీడలను ప్రోత్సహించండి..
- ఫాస్ట్ ఫుడ్, జంక్ ఫుడ్ లను ఎంతవరకు తగ్గిస్తే అంతమంచిది..
- శరీరంపై టాల్కమ్ పౌడర్ రాసుకోవాలి
- వర్షాలు పడుతున్న సమయంలో రెయిన్‌కోట్‌లు, గొడుగులు, గమ్ బూట్లు ఉపయోగించండి.
- ఆహారంలో తులసి, దాల్చిన చెక్క, నిమ్మ అల్లం మరియు ఇతర మసాలా దినుసులు చేర్చండి. వీటిలో జ్వరాన్ని నివారించడంలో , ఉష్ణోగ్రతను తగ్గించడంలో సహాయపడతాయి..
- పిల్లలు బయటకు వెళ్లినప్పుడు పొడవాటి చేతుల దుస్తులు, పూర్తి పొడవు కలిగిన ప్యాంటులను వేసుకునేలా చూడండి. దోమలు కుట్టకుండా అవసరమైతే, దోమతెర ఉపయోగించండి..
- పిల్లలను బయటి నుండి వచ్చిన తర్వాత గోరువెచ్చని నీటితో వారి పాదాలను కడగమని చెప్పండి. ప్లాస్టిక్, కాన్వాస్ లేదా లెదర్ బూట్లు ధరించడం మానుకోండి. సాధారణ చెప్పులు ధరించమని చెప్పండి.
- పిల్లలు అలెర్జీలకు గురయ్యే అవకాశం ఉన్నట్లయితే, ఇన్ఫెక్షన్-కారణమైన సూక్ష్మక్రిమి పెరుగుదలకు కారణమైన తెమ్మతో కూడిన గోడలు, తివాచీలు, కర్టెన్‌లను పరిశీలించి వాటిని శుభ్రపరుచుకోవాలి.
- అనారోగ్య వ్యక్తులతో, ముఖ్యంగా శరీర ద్రవాలతో సన్నిహిత సంబంధాన్ని కలిగి ఉండటాన్ని నివారించాలి. ఇంట్లో ఎవరైనా అనారోగ్యంతో ఉంటే, ఇన్ఫెక్షన్ కలిగించే జెర్మ్స్ వ్యాప్తిని తగ్గించడానికి కలుషితమైన ప్రదేశాలు, వస్తువులను శుభ్రం చేయాలి.

ఇవన్నీ తూచ తప్పక ఫాలో అయితే పిల్లలను వర్షాకాలంలో వచ్చే వ్యాధుల నుంచి కాపాడవచ్చు.





ఆహారం జాగ్రత్తలతో గర్భిణుల ఆరోగ్యం

- డాక్టర్ టి..సుగుణ, ప్రసూతి- స్త్రీల వైద్య నిపుణులు

నవతెలంగాణ - ఖమ్మం కార్పొరేషన్



గర్భిణులు అహారం విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ టి. సుగుణ వివరించారు. గర్భిణులు గర్భం దాల్చిన దగ్గర నుంచి తగు జాగ్రత్తలతో ఆహారం తీసుకోవాలని అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా 'నవతెలంగాణ'తో ఆమె ప్రత్యేకంగా మాట్లాడారు. చాలామంది చిన్నతనం నుంచి తల్లిదండ్రులు గారాబంగా పెంచడం, జంక్ఫుడ్ తినడం వల్ల అదే అలవాటును గర్భవతి అయిన తర్వాత కూడా కొనసాగిస్తుంటారు. కానీ అది తల్లికి బిడ్డకు చాలా ప్రమాదకరం. ప్రస్తుత పరిస్థితుల్లో గర్భం దాల్చిన దగ్గర నుంచే రెస్ట్ పేరుతో విశ్రాంతి తీసుకోవడం వంటివి చేస్తున్నారు.

తల్లితండ్రులు, భర్త వారిని అమితంగా ఆహారం తీసుకోవాలని ప్రోత్సహిస్తుంటారు. ఇది కూడా మంచిది కాదు. ఎక్కువగా కూర్చుని ఉండడం వల్ల కండరాలు పట్టుకుపోయి ఇబ్బందులు వస్తాయి. శారీరక శ్రమతోనే ఆరోగ్యంగా ఉంటారు. పౌష్టికాహారం తగు మోతాదులో తీసుకోవాలి. అమితంగా ఆహారం తీసుకోవడం వల్ల ఉపయోగం లేదు.

సుగుణ స్పెషాలిటీస్...

సుగుణ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో స్త్రీలకు, పిల్లలకు, ప్రత్యేక సౌకర్యాలు ఉన్నాయి. సాధారణ, క్లిష్టమైన కాన్పులు, కాన్పు నొప్పి తెలియకుండా మత్తు ఇచ్చే సౌకర్యం, మధుమేహం, బీపీ తదితర ప్రమాదకర వ్యాధులకు గర్భిణులకు ప్రత్యేక చికిత్స, స్త్రీలకు, నవజాత శిశవులకు అన్ని రకాల ఆపరేషన్లు, లాపరోస్కోపిక్ ఆపరేషన్, పిల్లలు లేని దంపతులకు ప్రత్యేక చికిత్స, 24 గంటలు అత్యవసర చికిత్సతో పాటు గైనకాలజిస్ట్, పిల్లల వైద్యులు, ఎమర్జన్సీ వైద్యులు కూడా అందుబాటులో ఉన్నారు.





అత్యాధునిక సౌకర్యాలతో శ్రీ దివ్య డయాగ్నస్టిక్

- ప్రముఖ పెథాలజిస్టు డాక్టర్ వాసుదేవ్

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి:



ప్రముఖ పెథాలజిస్టు డాక్టర్ వాసుదేవ్ పర్యవేక్షణలో గత 15 ఏళ్లుగా ఖమ్మంలో నిర్వహిస్తున్న శ్రీ దివ్య డయాగ్నస్టిక్ సెంటర్ అత్యాధునిక సౌకర్యాలతో ముందుకెళ్తోంది. అనేక సౌకర్యాలు ఈ డయాగ్నస్టిక్ సెంటర్‌లో లభిస్తున్నాయి. డాక్టర్స్ డే సందర్భంగా శ్రీ దివ్య డయాగ్నస్టిక్ సెంటర్ నిర్వహణపై డాక్టర్ వాసుదేవ్ 'నవతెలంగాణ'తో ప్రత్యేకంగా మాట్లాడారు. వివరాలు ఆయన మాటల్లోనే..." అత్యాధునిక పరికరాలతో మైక్రోబయాలజీ, పెథాలజీ, హెమటాలజీ, బయోకెమిస్ట్రీ పరీక్షలు శ్రీ దివ్య డయాగ్నస్టిక్ సెంటర్లో చేయబడుతాయి. అల్ట్రాసౌండ్ స్కానింగ్, సిటీ స్కానింగ్, ఎంఆర్ఐ స్కానింగ్, రొటీన్ ఎక్స్‌రే, ఓపీజీ ఎక్స్‌రే సౌకర్యాలు కూడా కలవు. క్వాలిఫైడ్ ఫెథాలజిస్టు, రేడియాలజిస్టులతో గత 15 సంవత్సరాలుగా నిర్వహించబడుతున్న సంస్థ. ప్రత్యేకంగా హెల్త్ కార్డు సౌకర్యం ఉంది. హెల్త్‌కార్డు ఉండే 30% రాయితీ లభిస్తుంది. హెల్త్ ప్రొఫైల్స్ 40-50% డిస్కౌంట్ ఇస్తున్నాం."





30 ఏండ్లుగా తక్కువ ఫీజుతో వైద్యం

• బుగ్గవీటి ఈఎన్‌టీ హాస్పిటల్ వైద్యులు
రాహుల్, హరిప్రసాద్



నవతెలంగాణ - ఖమ్మం

దివంగత బుగ్గవీటి నర్సింహారావు నెలకొల్పిన బుగ్గవీటి ఈఎన్‌టీ ఆస్పత్రి 30 ఏళ్లుగా ప్రజలకు తక్కువ ఫీజు, కొందరు పేదలకు ఉచితంగా వైద్యసేవలందిస్తోంది. గతేడాది బుగ్గవీటి నర్సింహారావు మృతి చెందడంతో ఆస్పత్రి నిర్వహణ బాధ్యతలను ఆయన కుమారుడు రాహుల్, డాక్టర్ హరిప్రసాద్ పర్యవేక్షిస్తున్నారు. ఖమ్మం, కొత్తగూడెం, సూర్యాపేట, మహబూబాబాద్, నల్లగొండ జిల్లాలతో పాటు ఏపీలోని కృష్ణ, తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల నుంచి కూడా ఇక్కడికి పేషెంట్లు వస్తుంటారు. జర్మన్ మేడ్ పరికరాలతో అన్ని లేజర్ ట్రీట్‌మెంట్ సౌకర్యాలున్న ఈఎన్‌టీ హాస్పిటల్‌గా ఇది ఘనతకెక్కింది. ఈ హాస్పిటల్ ప్రత్యేకతల గురించి 'డాక్టర్స్ డే' సందర్భంగా వైద్యులు హరిప్రసాద్ వివరించారు.

బుగ్గవీటి నర్సింహారావు బాటలోనే...

హాస్పిటల్ వ్యవస్థాపకులు బుగ్గవీటి నర్సింహారావు ఆశయాలను కొనసాగిస్తూ ఆయన తరహాలోనే ఆస్పత్రిలో వైద్యసేవలందిస్తున్నాం. క్యాన్సర్ నిర్ధారణ, చెవి, ముక్కు, గొంతు సమస్యలు పరిష్కరించుకోవడానికి ఇక్కడికి ఆయా జిల్లాల నుంచి పేషెంట్లు వస్తుంటారు. హాస్పిటల్‌లో అన్ని సౌకర్యాలున్నాయి. జర్మన్ మేడ్ పరికరాలు, స్టార్జ్, జీస్ మైక్రోస్కోప్‌తో సర్జరీ చేస్తాం. లేజర్ ఎక్విప్‌మెంట్ కూడా పూర్తిస్థాయిలో ఉంది. ఖమ్మం జిల్లాలో పూర్తిస్థాయి పరికరాలతో ఉన్న ఏకైక ఈఎన్‌టీ హాస్పిటల్‌గా బుగ్గవీటి ఆస్పత్రిని చెప్పవచ్చు.

హాస్పిటల్ ప్రత్యేకతలు...

బుగ్గవీటి ఈఎన్‌టీ ఆస్పత్రిలో థైరాయిడ్ సమస్యలు, ఉమ్మిగ్రంథి, క్యాన్సర్ కనుతులు, చేవిలో చీము రావడం, ముక్కు కండలు పెరగడం, స్వరపేటికపై మాంసం పెరగడం, చిన్నపిల్లలు చెవి, ముక్కులో రాళ్లు, గింజలు, ఏవైనా వస్తువులు పెట్టుకోవడం, మాంసం, చేపల వంటివి తిన్నప్పుడు ముళ్లు గొంతులో ఇరుక్కుపోవడం వంటివి చోటుచేసుకున్నప్పుడు ఎండోస్కోప్ ద్వారా సర్జరీ చేసి తొలగిస్తాం. చిన్నపిల్లలకు మొర్రి, క్యాన్సర్ కణతులకి అపరేషన్, బ్లాక్ ఫంగస్ వచ్చినవారికి చికిత్స చేశాము, ముక్కు, చెవిలో ప్లాస్టిక్ సర్జరీ, గురుక చికిత్స అందిస్తున్నాం. ప్రభుత్వ ఉద్యోగులకు ఫీజు రియింబర్స్‌మెంట్ సౌకర్యం, సింగరేణి ఉద్యోగులకు క్యాష్‌లెస్ సౌకర్యం, ఉద్యోగులకు హెల్త్ ఇన్సూరెన్స్, క్యాన్సర్, చెవి, ముక్కు, గొంతు శస్త్ర చికిత్సలు మా ప్రత్యేకతలు

కలుషిత నీరే కారణం



శ్రీరాం కిడ్నీసెంటర్ డాక్టర్ గురునాథం

నవతెలంగాణ- ఖమ్మం

ఎనభై శాతం వ్యాధులకు కలుషిత నీరు కారణమవుతుందని 'శ్రీరాం' కిడ్నీ సెంటర్ వైద్యులు డాక్టర్ కె. గురునాథరావు తెలిపారు. శు ద్ధమైన నీరు దివ్యౌషధంలా పనిచేస్తుందన్నారు. ప్రతిరోజు ఐదు నుంచి ఆరు లీటర్ల నీరు తాగాలన్నారు. ఇలా చేస్తే శరీరంలోని మలినాలన్నీ బయటకు వెళ్లి సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటామన్నారు. 'నవతెలంగాణ'తో మాట్లాడుతూ... ప్రస్తుత కాలంలో కిడ్నీలో రాళ్లు రావడం పరిపాటిగా మారిందన్నారు. నీరు సరిగా తాగకపోవడం, కాల్షియం పదార్థాలు. జంక్ ఫుడ్స్ ఎక్కువగా తీసుకోవడం వల్ల కిడ్నీలో రాళ్లు ఏర్పడుతాయన్నారు. కిడ్నీలో రాళ్లను తొలగించేందుకు సాంకేతిక పరిజ్ఞానం అందివచ్చిందన్నారు. రాయి ఉన్న ప్రదేశాన్ని బట్టి దాన్ని తొలగిస్తామన్నారు. లేజర్ ద్వారా కోత, కుట్లు లేకుండా మూత్రపిండంలోని రాళ్లను తొలగించుట. - మూత్రపిండంలోని రాళ్లను లీథో ట్రిఫీ ద్వారా - ఆపరేషన్ లేకుండా హెరీల్ ద్వారా మూత్రపిండంలోని రాళ్లు తీయడం. మూత్రపిండం, మూత్రనాళంలోని రాళ్లను ఆపరేషన్ లేకుండా తీయడం. మూత్రనాళాలను లైట్ ద్వారా పరీక్షిం అడ్డంకులు తొలగించుట.


వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



• ఇండస్ హాస్పిటల్ వైద్యులు
అల్లంపాటి రమేష్‌రెడ్డి, ఎండీ
జనరల్ మెడిసిన్

నవతెలంగాణ- ఖమ్మం

సీజనల్ వైరల్ ఫీవర్స్ పొంచివున్నాయి కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇండస్ హాస్పిటల్ వైద్యులు అల్లంపాటి రమేష్‌రెడ్డి సూచించారు. తన తోటి వైద్యులకు 'డాక్టర్స్ డే' శుభాకాంక్షలు తెలుపుతూ డెంగ్యూ, మలేరియా వంటి ఎపిడమిక్ డిసీజ్‌లు, రికెట్సియల్ జ్వరాల విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. చుట్టుపక్కల ప్రాంతాల్లో నీటి నిల్వలు లేకుండా దోమల లార్వా వృద్ధి చెందకుండా చూసుకోవాలన్నారు. జ్వరం వచ్చినప్పుడు దగ్గు, ఆయాసం వంటివి ఉంటే ఆర్‌టీపీసీఆర్ టెస్టు చేయించుకొని కరోనా సోకిందో లేదో నిర్ధారించుకోవాలన్నారు. షుగర్, బీపీ, క్యాన్సర్, కిడ్నీ, కాలేయ సమస్యలున్నవారు సీజనల్ వైరల్ ఫీవర్, కోవిడ్ విషయంలో అప్రమత్తంగా ఉండాలన్నారు. వైరల్ లోఫైల్స్, కోవిడ్ ఆర్టీపీసీఆర్, ఫీవర్ ప్రొఫైల్స్ తదితర టెస్టులు చేయించుకుని సీజనల్ వ్యాధుల విషయంలో ప్రతిఒక్కరూ జాగ్రత్తగా ఉండటం మంచిదన్నారు. కోవిడ్ ఒక్కటే కాకుండా మిగతా సీజనల్ వ్యాధుల విషయంలోనూ అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు.









జోయాలో ఫెర్టిలిటీ సౌకర్యం...

- సంతాన సాఫల్య కేంద్రం
- నైమా సుల్తానా, వింగ్స్ జోయా నర్సింగ్ హెూమ్

నవతెలంగాణ - ఖమ్మం



గర్భిణులు, సంతానం లేని వారికి ప్రత్యేక వైద్యం చేస్తున్నామని వింగ్స్ జోయా నర్సింగ్‌హెూమ్ డాక్టర్ నైమా సుల్తానా తెలిపారు. సామాన్యులకు సైతం సంతాన సాఫల్యం చేసుకునేందుకు వింగ్స్ జోయా ఐవీఎఫ్ కేంద్రాన్ని స్థాపించామన్నారు. ఇప్పటి వరకు టాబ్లెట్స్, ఇంజక్షన్స్, ఐవీఎఫ్ పద్ధతి ద్వారా సంతానం సాఫల్యం చేస్తున్నట్లు వివరించారు. 'డాక్టర్స్ డే' సందర్భంగా 'నవతెలంగాణ'తో మాట్లాడారు. తమ హాస్పిటల్‌కు ఖమ్మం, కొత్తగూడెం, వరంగల్, సూర్యాపేట, కృష్ణ తదితర జిల్లాల నుంచి పేషెంట్లు వస్తున్నారని తెలిపారు. ఇటీవల పిల్లలు లేనివారు అధికమయ్యారన్నారు. తాము ప్రారంభించిన ఐవీఎఫ్ కేంద్రం ద్వారా ఎంతోమంది నిరుపేద దంపతులు సైతం సంతాన లేమి నుంచి బయటపడుతున్నారన్నారు. ఇండియాలోనే టాప్ ఇనిస్టిట్యూట్ నుంచి శిక్షణ తీసుకుని సంతాన సాఫల్యకేంద్రం అందుబాటులో ఉంది. అదే వింగ్స్ జోయా ఐవీఎఫ్ అని తెలిపారు. ఐవీఎఫ్, ఇక్సీ వంటి అధునాతన పద్ధతుల్లో ముందుకు వస్తున్నామన్నారు. గర్భసంచి గడ్డలు, ల్యాప్రోస్కోపి, హిస్టిరోస్కోపి సౌకర్యం కూడా ఉందన్నారు. గర్భిణుల అభీష్టం మేరకు సాధారణ డెలవరీలు సైతం చేస్తున్నామన్నారు. క్లిష్టమైన కేసులను సైతం తీసుకుని పరిష్కరిస్తున్నామన్నారు. లాభాపేక్ష లేకుండా వైద్యం చేస్తున్నామన్నారు. ఆరోగ్యవంతమైన ఆహారం, డ్రైఫ్రూట్స్, పండ్లు, ఆకుకూరలు, మాంసం వంటివి తీసుకోవాలన్నారు. గర్భిణులకు సానుకూల దృక్పథం, మనోధైర్యంతో ఉంటే ముప్పు ఉండదన్నారు. గర్భిణులకు ఆత్మస్థైర్యంతో ఉండాలన్నారు. తమ హాసిటల్ నందు గర్భిణీలకు నొప్పి లేకుండా సాధారణ ప్రసవాలు అయ్యేందుకు అత్యాధునిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తున్నామన్నారు.

సీజనల్ వ్యాధులతో జాగ్రత్త

- కొల్లి అనుదీప్, ఎంబీబీఎస్, ఎండీ (జనరల్ మెడిసిన్, క్రిటికల్ కేర్), ఆయు హాస్పిటల్

నవతెలంగాణ- ఖమ్మం



వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాదుల పట్ట జాగ్రత్తగా ఉండాలని, వైద్య వృత్తి అనేది ఒక సేవా దృక్పథమైన వృత్తి అని ఆయు హాస్పిటల్ డాక్టర్ కొల్లి అనుదీప్ తెలిపారు. దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు రెండు, నాల్గో శనివారాల్లో ఉచిత ఓపీ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. 'డాక్టర్స్ డే'ను పురస్కరించుకుని 'నవతెలంగాణ'తో ప్రత్యేకంగా మాట్లాడారు. దీర్ఘకాలిక వ్యాధులు రాష్ట్రంలోనే అత్యధికంగా ఖమ్మం జిల్లాలో ఉన్నాయన్నారు. సీజనల్ వ్యాధులకు సాధారణ జబ్బులకు తేడా తెలియకుండా పోయిందన్నారు. వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. ఇల్లు, ఇంటి పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. చెత్తాచెదారం, మురుగు లేకుండా చూసుకుంటే దోమల సంతతి వృద్ధి చెందదన్నారు. తద్వారా మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా వంటి జ్వరాలు రాకుండా ఉంటాయన్నారు. జనరల్ వార్డు, ఐసీయూ, వెంటలేటర్ సౌకర్యం ఉందన్నారు. ఇద్దరు స్పెషలిస్టు డాక్టర్లు, ఒక అనస్థసిస్టు అందుబాటులో ఉన్నట్లు వివరించారు. 24 గంటల ఎమర్జెన్సీ సౌకర్యం కల్పించామన్నారు.





వైద్యులందరికీ జాతీయ డాక్టర్స్ డే శుభాకాంక్షలు

- ఆర్కా హాస్పిటల్ డాక్టర్ రవికుమార్

నవతెలంగాణ-ఖమ్మం



ఈ కరోనా విపత్కర పరిస్థితుల్లో, సేవలు అందించే క్రమంలో అసువులు బాసిన వైద్యులు అందరికి నివాళులు. ఇకపై కరోనా గురించి ప్రజల పెద్దగా భయ పడాల్సిన పనిలేదు. దేశంలో వ్యాక్సినేషన్ ప్రక్రియ పూర్తయింది కారణంగా కరోనా అంత శక్తివంతమైనదిగా ఉండే అవకాశం లేదు. అయితే తేలికగా తీసుకొని అజాగ్రత్తగా ఉంటే పెను ముప్పు పొంచి ఉంది. అలాగే సీజనల్ వ్యాధులు కాలం మొదలైంది. ప్రతి ఒక్కరూ, అప్రమత్తంగా ఉండి, తగు జాగ్రత్తలు తీసుకుంటూ వైద్య నిపుణుల సూచనలు పాటిస్తూ స్వీయ రక్షణ పాటిస్తే..... అందరూ ఆరోగ్య సమస్యల నుంచి రక్షణ పొందుతారు.



అనుదినం.. జనస్వరం నవతెలంగాణ Advt Spl. Feature ప్రత్యేక అనుబంధం 01 శనివారం, జూలై 2023

ఛాతి రోగులకు సీజనల్ ముప్పు

- మెడిషైన్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ నియాజ్ ఫర్‌హాత్

నవతెలంగాణ - ఖమ్మం




సీజనల్ వ్యాధుల కారణంగా ఛాతి జబ్బులున్న వారి పరిస్థితి తీవ్రతరం కావచ్చునని మెడిషైన్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ నియాజ్ ఫర్‌హాత్ అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా 'నవతెలంగాణ'తో ప్రత్యేకంగా మాట్లాడారు."వర్షాకాల సమయంలో సీజనల్ వ్యాధులు రావడానికి ప్రధాన కారణం. అధిక వర్షపాతం వల్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉంటుంది. పాత వస్తువుల్లో నీరు చేరి దోమలు గుడ్లు పెడతాయి. కలుషిత నీరు తాగడం వల్ల కూడా వ్యాధులు ప్రబలుతాయి. గాలిలో ఎక్కువ సమయం క్రిములుంటాయి. రోగ నిరోధక శక్తి తక్కువగా ఉన్నవారు అంటే మధుమేహం, టీబీ, మూత్రపిండాల సంబంధిత వ్యాధులు, క్యాన్సర్ బారిన పడినవారు, కోలుకున్నవారు, హెచ్ఐవీ బాధితులు సీజనల్ వ్యాధుల విషయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలి. ఈ సీజన్‌లో మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా, డయేరియా, వైరల్ ఫీవర్స్ వంటివి వస్తే పరిస్థితి విషమించే అవకాశం ఎక్కువగా ఉంది. ఛాతి సంబంధిత జబ్బులున్నవారు టీబీ, ఆస్తమా, ఉబ్బసం, బ్రాకైంటిన్ ఎలర్జితో బాధపడుతున్న వారు మరింత ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉంది. 60 ఏళ్లు పైబడినవారికి రోగనిరోధక శక్తి తక్కువగా ఉంటుంది. సీజనల్ వ్యాధుల బారిన పడిన వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి.

ఛాతి, గుండె నొప్పికి వ్యత్యాసం...

ఛాతినొప్పి, గుండెనొప్పికి తేడా గుర్తించేందుకు కొన్ని మెలకు వలున్నాయి. గుండెపోటు అనేది షుగర్, బీపీ, స్థూలకాయం, థైరాయిడ్ సరిగా పనిచేయని వారికి, కొవ్వుశాతం, బ్యాడ్ కొలెస్ట్రాల్ అధికమయ్యే అవకాశం ఉంది. గ్యాస్టిక్ ప్రాబ్లం ఉన్నవారికి మిగతా గుండెనొప్పులు వస్తాయి. సిగరేట్, బీడీ సేవించే వారికి అన్నవాహిక పనిచేయకుండా పోయి తీవ్ర నొప్పి వస్తుందన్నారు. ఊపరితిత్తుల్లో సూక్ష్మక్రిములు చేరడాన్ని ఫ్లూరసీ అంటారు. ఎన్ని మందులు వాడినా ఇది తగ్గదు. తెల్లవారుజామున వచ్చిన ఛాతి నొప్పులను నిర్లక్ష్యం చేయకుండా ఉండాలి. వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి. తమ హాస్పిటల్‌లో ఎమర్జెన్సీ అండ్ క్రిటికల్ కేర్ సర్వీస్‌లు ఇసిజీ, ఐసియు, ఏఎంసీ, టూడికో, స్పెషల్ రూమ్‌లు, సెంట్రల్ ఆక్సీజన్, 24 గంటలు ల్యాబ్, ఫార్మసీ, అంబులెన్స్ సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.

రోగాలకు కారణం ఒత్తిడే...

శ్రీనిర్వహణ ఆస్పత్రి వైద్యులు వీరేందర్ చిట్టే

నవతెలంగాణ - ఖమ్మం



ప్రస్తుతం మారుతున్న కాలానికి అనుగునంగా పనుల ఒత్తిడి వలన మానసిక ఆందోళనకు గురై రోగాలకు కారణమవుతున్నాయని డాక్టర్ వీరెందర్ చిట్టే తెలిపారు. ఆర్నెల్లలో ముగ్గరిలో ఒకరికి మానసిక సమస్యలు తలెత్తుతున్నాయని, మానసిక సమస్యల్లో భయం, దడ, ఆందోళన, చనిపోతానేమోనని అనిపించడం, నిద్ర సమస్యలు, అతిగా ఆలోచనలు, దు:ఖం ఎక్కువ, చేతులు కడుక్కోవడం, అతిశుభ్రత వంటివి ఎక్కువగా కనిపిస్తున్నాయని వివరించారు. ఒత్తిడి ఎక్కువగా ఉండటం వల్ల మత్తు పదార్థాలు, పొగాకు, ఆల్కాహాల్, గంజాయికి బానిసలవుతున్నారని తెలిపారు మంచి ఆహారం, నిద్ర, వ్యాయామం, ఎక్కువ సమయం కుటుంబసభ్యులు, ఫ్రెండ్స్‌తో గడపడం వంటివి చేయాలన్నారు. ఒత్తిడిని జయించాలంటె ఎనిమిది గంటల పనిదినాలు ఎక్కుసేపు నిద్రించడం, వారంలో 150 నిమిషాలు ఎక్సర్‌సైజ్ చేయడం, రెండురోజులు సెలవు తీసుకొని కుటుంబ సభ్యలతో కలిసిఉండడం వలన ఒత్తిడికి దూరమై మనిషి ఎటువంటి రోగాలు దరిచేకకుండా ఆరోగ్య వంతులుగా ఉంటారు. ఎంత పనిఉన్న ఒత్తిడికి గురికావద్దని తెలిపారు

చిన్నారుల ఆరోగ్యం పట్ల అప్రమత్తం...

సన్‌రైజ్ చిల్డ్రన్స్ హాస్పిటల్ వైద్యులు యాలమూడి గౌతమ్

నవతెలంగాణ - ఖమ్మం



సీజనల్ వ్యాదుల పట్ల చిన్నపిల్లల విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సన్‌రైజ్ చిల్డ్రన్స్ హాస్పిటల్ వైద్యులు యాలమూడి గౌతమ్ అన్నారు. వర్షాకాల సీజన్‌లో చిన్నారుల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. 'డాక్టర్స్ డే' సందర్భంగా 'నవతెలంగాణ'తో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. పిల్లలు ఎంతో సుకుమారంగా ఉంటారు కాబట్టి ప్రాణాంతక వ్యాధులు త్వరగా ప్రబలే అవకాశం ఉంటుందన్నారు. దోమల వల్ల డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా వంటి వ్యాధులు వస్తాయన్నారు. కొన్నిరకాల శ్వాసకోశ వ్యాధులు కూడా ప్రబలే ప్రమాదం ఉందన్నారు. తమ ఆస్పత్రిలో నవజాత శిశువులకు 20 పడకలతో అత్యాధునిక ఎస్ఐసీయూ, పీఐసీయూ సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయన్నారు. అత్యాధునిక వెంటిలేటర్ సౌకర్యం కూడా కల్పించామన్నారు. అత్యధిక సామర్థ్యం ఉన్న ఓసిలేటర్ ఫొటో థెరఫీ కూడా అందుబాటులో ఉందన్నారు. సెంట్రల్ ఆక్సిజన్, 24 గంటల లేబరేటరీ, అంబులెన్స్ సౌకర్యం అందుబాటులో ఉంచామన్నారు.

మన ఖమ్మం... అధునాతన వైద్యం

- అందుబాటులో మెడికల్ సదుపాయాలు
- ఎటువంటి జబ్బునైనా నయం చేయగల నిపుణులు
- 230కి పైగా ఆస్పత్రులు... అత్యాధునిక డయాగ్నస్టిక్ సెంటర్లు
- కొత్తగా ప్రభుత్వ మెడికల్ కళాశాల...100 సీట్లతో అడ్మీషన్లు
- హైదరాబాద్ తర్వాత తెలంగాణలోనే వైద్యపరంగా ముందంజ

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

వివిధ రంగాల్లో రాష్ట్రంలోనే ముందంజలో ఉన్న ఖమ్మం..వైద్యరంగంలోనూ తన ప్రత్యేకతను చాటుకుంటోంది. మెడికల్ పరంగా అన్ని రకాల వైద్యసదుపాయాలు ఇక్కడ లభిస్తున్నాయి. నూతనంగా ఖమ్మం జిల్లాకు మెడికల్ కళాశాల సైతం మంజూరు కావడం గమనార్హం. పాత కలెక్టరేట్‌ను దానికి కేటాయించారు. ఈ ఏడాది నుంచి క్లాస్‌లు ప్రారంభించేందుకు రంగం సిద్ధం చేశారు. హైదరాబాద్ తర్వాత తెలంగాణలోనే అత్యాధునిక వైద్య సేవలు ఖమ్మంలోనే అందుబాటులో ఉన్నాయి. చుట్టుపక్కల రాష్ట్రాలు, జిల్లాల నుంచి కూడా పేషెంట్లు ఇక్కడికి వచ్చి జబ్బులు నయం చేయించుకుని వెళ్తున్నారు. ఖమ్మం జిల్లాతో పాటు కొత్తగూడెం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి, ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఛత్తీస్‌గఢ్ తదితర రాష్ట్రాల నుంచి కూడా ఇక్కడికి పేషెంట్లు వస్తుంటారు. ఖమ్మంలో 235 ప్రైవేట్ ఆస్పత్రులకు అనుమతులున్నాయి. నాలుగు అర్బన్ హెల్త్‌సెంటర్లు, 30 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ప్రభుత్వ ఆధీనంలో కొనసాగుతున్నాయి. జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రిలోనూ అత్యాధునిక వైద్య సదుపాయాలు ఉండటం గమనార్హం. ఈ ఆస్పత్రిలో డయాగ్నస్టిక్ సెంటర్‌ను సైతం నెలకొల్పారు. సిటీ స్కాన్ సౌకర్యాన్నీ కల్పించారు. నాణ్యమైన వైద్యసేవలందిస్తున్నందుకు గాను జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రికి అనేక జాతీయ స్థాయి అవార్డులు సైతం వచ్చాయి.

నూతనంగా మెడికల్ కాలేజీ..

ఖమ్మం జిల్లాకు నూతనంగా మెడికల్ కాలేజీ మంజూరైన విషయం విదితమే. వంద సీట్లతో ఏర్పాటు చేసిన ఈ కాలేజీలో ఈ విద్యాసంవత్సరానికి సంబంధించిన అడ్మిషన్లు ప్రారంభం అవుతున్నాయి. జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రికి ఎదురుగా ఐదు ఎకరాల స్థలంలో ఉన్న పాత కలెక్టరేట్, 3 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఆర్‌అండ్‌బి బిల్డింగ్‌లలో ఈ కళాశాల నెలకొల్పారు. అధ్యాపక బృందం, ల్యాబ్‌లు, తరగతి గదులు, లైబ్రరీ, ప్రయోగశాలలు...ఇలా అన్ని మౌలిక సదుపాయాలతో మెడికల్ కళాశాలను నెలకొల్పినట్లు ప్రిన్సిపాల్ రాజేశ్వరరావు తెలిపారు. పాత కలెక్టరేట్ భవనాన్ని రూ.9 కోట్లతో ఆధునికీకరించి ఈ కళాశాలను ఏర్పాటు చేస్తున్నారు. నేషనల్ మెడికల్ కమిషన్ అనుమతితో ఏర్పాటు చేస్తున్న ఈ మెడికల్ కళాశాలకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రూ.166 కోట్లను కేటాయించడం గమనార్హం. కాళోజీ నారాయణరావు హెల్త్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో 2023-24 సంవత్సరానికి అడ్మిషన్లను ప్రారంభిస్తున్నారు.

పేరెన్నికగన్న ప్రైవేట్ ఆస్పత్రులు...

జిల్లా కేంద్రంలో పేరెన్నికగన్న ప్రైవేట్ ఆస్పత్రులు అనేకం ఉన్నాయి. అత్యాధునిక డయాగ్నస్టిక్ సెంటర్లు అందుబాటులో ఉన్నాయి. మమత మెడికల్ కళాశాలకు అనుబంధంగా పనిచేస్తున్న మమత హాస్పిటల్‌లో సూపర్ స్పెషాలిటీ సేవలు రాయితీపై లభిస్తున్నాయి. హైదరాబాద్, విశాఖపట్నం, తిరుపతి, విజయవాడ కేంద్రంగా కొనసాగుతున్న కార్పొరేట్ ఆస్పత్రి అంకుర హాస్పిటల్‌కు ఖమ్మంలోనూ బ్రాంచీ ఉండటం గమనార్హం. అత్యాధునిక డయాగ్నస్టిక్ సౌకర్యాలున్న డాల్ఫిన్ డయాగ్నస్టిక్ సర్వీసెస్‌కు తెలంగాణ రాష్ట్రంలోనే ఏకైక బ్రాంచీ ఖమ్మంలోనే ఉంది. డాల్ఫిన్ డయాగ్నస్టిక్ సర్వీసెస్‌లో డిజిటల్ రేడియోగ్రఫీ, ఆల్ట్రాసౌండ్, ల్యాబోరేటరీ మెడిసిన్, డిజిటల్ ఎంఆర్ఐ 1.5టీ, కంప్యూటెడ్ టోమోగ్రఫీ (ఎండీసీటీ) పరీక్షలు నిర్వహించేందుకు అత్యాధునిక



పరికరాలు అందుబాటులో ఉన్నాయి. టోటల్ డయాగ్నసిస్ సొల్యూషన్స్ సర్వీసెస్ ఇక్కడ లభిస్తున్నాయి. 1.5 టెస్లా ఎంఆర్ఐ, ఎండీసీటీ, మామోగ్రఫీ, 4డీ కలర్ డోప్లర్, డిజిటల్ ఎక్స్‌రే, ఈఈజీ, ఈసీజీ అండ్ ఈఎన్ఎంజీ, హిస్టోపాథాలజీ, ఫుల్లీ ఎక్విప్డ్‌ల్యాబ్ డాల్ఫిన్ డయాగ్నస్టిక్ సర్వీసెస్ ప్రత్యేకతలుగా చెప్పుకోవచ్చు. ఖమ్మంలో 30 ఏళ్లక్రితం స్థాపించిన బుగ్గవీటి ఈఎన్‌టీ హాస్పిటల్‌కు హైదరాబాద్‌లోనూ బ్రాంచి ఉంది. ఒకప్పుడు ముంబయి, హైదరాబాద్ వంటి పెద్ద నగరాల్లో మాత్రమే అందుబాటులో ఉన్న పెల్విఎస్టాబ్లర్ సర్జరీని ఖమ్మం జిల్లా కేంద్రంలోనూ అందుబాటులోకి ఉంది. మల్టీస్పెషాలిటీ, ఎమర్జెన్సీ, అతిపెద్ద ట్రామా కేర్ సెంటర్లు ఇక్కడున్నాయి. సంతాన సాఫల్యకేంద్రాలు, టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్లు, ఎటువంటి గైనిక్ సమస్యలనైనా నయం చేయగల సామర్థ్యం ఉన్న నిపుణులు ఇక్కడున్నారు. చిన్నజబ్బు నుంచి గుండె జబ్బుల వరకు నయం చేయగల డాక్టర్లు ఖమ్మంలో ఉండటంతో ఎక్కడెక్కడి నుంచో పేషెంట్లు ఇక్కడికి వస్తున్నారు. కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తున్నప్పటికీ హైదరాబాద్‌తో పోల్చితే ఖమ్మంలో ఫీజులు కూడా తక్కువగా ఉండటంతోవివిధ రాష్ట్రాలు, జిల్లాల నుంచి పేషెంట్స్ ఇక్కడికి వైద్యం కోసం వస్తున్నారు. ఏ జబ్బు వచ్చినా ఖమ్మంలో నయం చేయగల నిపుణులు ఉండటం ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు.

వర్షాకాలంలో పిల్లల సంరక్షణ

- అంకుర ఉమన్ అండ్ చిల్డ్రన్స్ హాస్పిటల్ సీనియర్ కన్సల్టెంట్ పీడియాట్రిషియన్ డాక్టర్ రాజేష్

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి:



వేసవి వేడి నుంచి ఒక్కసారిగా వర్షాకాలం తేమ వాతావరణంలోకి మారడంతో వైరస్ వ్యాప్తి ఎక్కువగా ఉంటుందని, ఇటువంటి సమయంలో పిల్లల ఆరోగ్యం విషయంలో అత్యంత శ్రద్ధ తీసుకోవాలని ఖమ్మంలోని అంకుర ఉమన్ అండ్ చిల్డ్రన్ హాస్పిటల్ సీనియర్ కన్సల్టెంట్ పీడియాట్రిషియన్ డాక్టర్ రాజేష్ పేర్కొన్నారు. వైరల్ ఫీవర్‌తో కొన్ని సార్లు దీర్ఘకాలిక అనారోగ్యానికి గురయ్యే ప్రమాదం ఉందని హెచ్చరించారు. డాక్టర్ డే సందర్భంగా 'నవతెలంగాణ'తో ప్రత్యేకంగా మాట్లాడారు. ఫ్లూ, శ్వాసకోశ ఇన్ఫెక్షన్, ఇన్‌ఫ్లూఎంజా వైరస్ వ్యాప్తి తేమ వాతావరణంలో అధికంగా ఉంటుందన్నారు. సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (సీడీసీ) ప్రకారం కోవిడ్-19 సమయం నుంచి తగు జాగ్రత్తలు తీసుకుంటుండటంతో 2020-21లో ఫ్లూ కేసులు కొంతమేర తగ్గాయన్నారు. కరోనా ప్రభావం తగ్గడం, కేసుల సంఖ్య తగ్గినప్పటి నుంచి కొంత ఏమరుపాటుగా ఉంటున్న నేపథ్యంలో వైరస్ వ్యాప్తి అధికమవుతోందన్నారు. ఈ నేపథ్యంలో ఐదేళ్ల లోపు పిల్లల విషయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. పిల్లలు రోగాల బారినపడిన వెంటనే హాస్పిటల్‌కు తీసుకురావాలన్నారు. ఫ్లూ బారిన పడిన పిల్లలు జ్వరం, ఆకలి మందగించడం, చీమిడి కారడం, దగ్గు, గొంతు నొప్పి, అలసట, చెవి నొప్పి, కండరాల నొప్పులతో బాధపడుతుంటారని వివరించారు. కొన్నిసార్లు వాంతులు, విరేచనాలు కూడా అవుతుంటాయన్నారు. సకాలంలో వైద్యం తీసుకోకపోతే మరింత ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. ఫ్లూ బారిన పడిన పిల్లల్లో శ్వాసతీసుకోవడంలో ఇబ్బందులు, చర్మం నీలిరంగులోకి మారడం, ఛాతి ఇన్ఫెక్షన్ (న్యూమోనియా), రోజుల తరబడి జ్వరం రావడం వంటి లక్షణాలు కనిపిస్తాయన్నారు. న్యూమోనియా బారిన పడితే కచ్చితంగా ఆస్పత్రిలో చేర్పించి వైద్యం చేయించాలని తెలిపారు. వైరస్ కారణంగా ఇబ్బంది ఎదుర్కొంటున్న పిల్లలను పాఠశాలలకు పంపించొద్దన్నారు. ఇన్‌హెయిలర్స్, స్ప్రేల వంటివి ఉపయోగిస్తే మూసుకుపోయిన శ్వాసనాళాల నుంచి ఉపశమనం పొందవచ్చని తెలిపారు. సెలైన్ స్ప్రేలు మూసుకుపోయిన ముక్కు నుంచి శ్లేష్మం తొలగించడానికి ఉపయోగపడతాయన్నారు.ఐదేళ్ల కంటే ఎక్కువ వయస్సు పిల్లలు రద్దీ ప్రదేశాల్లో మాస్కులు ఉపయోగించాలని తెలిపారు. టీకాలు, వ్యాక్సినేషన్ ద్వారా వైరస్ వ్యాప్తి నుంచి రక్షణ పొందవచ్చన్నారు. ఆరు నెలలు, అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న పిల్లలు ప్రతి సంవత్సరం వ్యాక్సిన్ తీసుకోవడం ఉత్తమమని తెలిపారు.

ఏజెన్సీ ప్రజలకు ఆధునిక వైద్యం

నవతెలంగాణ-మణుగూరు

మణుగూరు సబ్ డివిజన్ కేంద్రంగా వంద పడకల ఆసుపత్రిలో 24 గంటల వైద్య సౌకర్యం అందుబాటులోనికి వచ్చింది. ప్రజలకు ఆధునిక వైద్యం ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ ఆర్.రాంప్రసాద్ ఆధ్వర్యంలో అందిస్తున్నారు. 2009లో ఆనాటి రాష్ట్ర వైద్య శాఖ ఆరోగ్య మంత్రి సంభాని చంద్రశేఖర్ 30 పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేశారు. దీనినే అనంతరం 2014లో మూడు కోట్ల 15 లక్షలతో 30 పడకల నుండి 100 పడకల ఏరియా ఆసుపత్రికి ప్రస్తుత ఎమ్మెల్యే రేగా కాంతారావు శంకుస్థాపన చేశారు. 2017 సంవత్సరంలో ఆనాటి జిల్లా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దీనిని ప్రారంభించారు. సుమారు ఐదు సంవత్సరాలపాటు సరైన సిబ్బంది వైద్య సౌకర్యాలు లేక నిరుపయోగముగా ఉంది. దీని కారణంగా ఈ ప్రాంత ప్రజలకు ఆధునిక వైద్యం అందుబాటులోనికి రాకుండా పోయింది. ఆసుపత్రి అందుబాటులో ఉన్న చిన్న చిన్న రోగాలకు ప్రమాదాలకు ప్రజలు మరణించేవారు. గతంలో అధికారపక్షం ప్రతిపక్షం పోటీపడి వంద పడకల ఆసుపత్రిలో వైద్య సిబ్బంది ఆధునిక వైద్య పరికరాల కోసం అనేక పోరాటాలు నిర్వహించారు. ప్రభుత్వ విప్ రేగా కాంతారావు కృషి కారణంగా నేడు వంద పడకల ఆసుపత్రికి 24 గంటల వైద్య సౌకర్యం వైద్యుల అందుబాటులో ఉండి ఆధునిక, కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తున్నారు. ఈ సందర్భంగా ఏరియా సూపర్డెంట్ ఆర్.రాంప్రసాద్‌తో నవతెలంగాణ ముఖాముఖి

1.రోజువారి ఓపీ సంఖ్య ఎంత?



డాక్టర్ : మణుగూరు 100 పడకల ఆస్పత్రిలో ప్రతిరోజు 400 నుండి 500 వరకు సాధారణ ఓపి నమోదు అవుతున్నది. 60కి పైగా ఇన్ పేషెంట్లు ఉంటున్నారు.

2.వంద పడకల ఆసుపత్రిలో సరైన సిబ్బంది ఉన్నారా?

డాక్టర్ : ఐదుగురు ఎంబిబిఎస్ డాక్టర్లు ఒక జనరల్ సర్జన్, ఆర్తో డెంటల్ ఇద్దరు గైనకాలజిస్టులు మరో ఇద్దరు మత్తుమందు ఇచ్చే డాక్టర్లు వంద పడకల ఆసుపత్రిలో వైద్యం అందిస్తున్నారు. చిన్న పిల్లల వైద్యులు ఏ క్షణమైనా వైద్యం అందించేందుకు ఆసుపత్రిలో సిద్ధంగా ఉన్నారు.

3.స్పెషలిస్ట్ నర్సులు ఎంతమంది ఉన్నారు?

డాక్టర్ : వృత్తి నైపుణ్యత శిక్షణ పొందిన నర్సులు ఉన్నారు. ప్రతి నెల సుమారు 60 మందికి పైగా కాన్పులు నిర్వహిస్తున్నారు. మే నెలలో 52 మంది కాన్పులు నిర్వహించగా 33 మంది నార్మల్ డెలివరీ అయ్యారు. 19 మందికి ఆపరేషన్ నిర్వహించారు. మరో ఆరుగురికి గర్భసంచి తొలగించమన్నారు.

4.కేసుల వివరాలను తెలుపగలరు?

డాక్టర్ : ఇప్పటివరకు 30 మందికి పైగా కిడ్నీ వ్యాధి బాధితులకు డయాలసిస్ నిర్వహించాము. 90 ఆరోగ్యశ్రీ కేసులు 55 చిన్న ఆపరేషన్లు నిర్వహించాము. డెంగ్యూ కేసులు పెరుగుతున్నాయి. రోజుకు నాలుగు కేసులు నమోదు అవుతున్నాయి. మణుగూరు, కరకగూడెం, పినపాక మండలాల నుండి ఎక్కువగా వస్తున్నాయి.

5.ఇంకా ఏమేమి సౌకర్యాలు అవసరం?

డాక్టర్ : ప్రస్తుతం హాస్పిటల్లో బ్లడ్ బ్యాంక్ స్టోరేజ్ అవసరం. ఆర్తో ఎక్విప్మెంట్ ఎక్సరే తదితర పరికరాలు అవసరం ఉన్నది స్థానిక శాసన సభ్యులు రేగా కాంతారావు సహకారంతో అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేసుకుంటున్నాం. డాక్టర్స్ డే సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజల మేలు కోరే యల'మంచి'లీ పాలీ క్లీనిక్



నిరుపేదలకు సరసమైన ధరల్లో ఆధునిక వైద్య సేవలు

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి

ఖమ్మం- వైరారోడ్డులోని బాబూ రావు పెట్రోల్ బంక్ ఎదురుగా నెలకొల్పిన కిమ్స్ హాస్పిటల్ సేవలు నలుదిశలా విస్తరిస్తున్నాయి. ఏజెన్సీ వాసుల కోసం తాజాగా రాములోరి సన్నిధి భద్రాచలంలోనూ కిమ్స్ ఆస్పత్రిని నెలకొల్పారు. అత్యాధునిక సూపర్‌స్పెషాలిటీ వైద్యసేవలతో కిమ్స్ ఆస్పత్రి ఎంతో ముందుకెళ్తోంది. నిరుపేదలకు సరసమైన ధరల్లో ఆధునిక వైద్య సేవలను అందిస్తోంది. అత్యంత అనుభవజ్ఞులైన వివిధ విభాగాల వైద్యనిపుణులు హాస్పిటల్‌లో అందుబాటులో ఉన్నారని డైరెక్టర్ చావ శివరామకృష్ణ తెలిపారు. కార్డియాలజీ, నెఫ్రాలజీ, జనరల్ సర్జరీ, న్యూరో సర్జరీ, ఆర్థోపెడిక్, జనరల్ మెడిసిన్, ఛాతి వైద్య నిపుణలు ఇలా అన్ని రకాల వైద్యులు ఒకే గొడుగు కింద కిమ్స్ ఆస్పత్రిలో ఉన్నారన్నారు. కిమ్స్ ఆస్పత్రిలో నెట్‌వర్క్ క్యాష్‌లెస్ ఇన్సూరెన్స్ సౌకర్యం కూడా అందుబాటులో ఉందన్నారు. సీనియర్ ఇంటర్‌వెన్షనల్ కార్డియాలజిస్టు డాక్టర్ డి.కృష్ణకిషోర్, ఎ.ప్రేమ్‌కుమార్, నెఫ్రాలజిస్టు అండ్ ట్రాన్స్‌ప్లాన్ట్ డాక్టర్ వినోద్‌బాబు మురకొండ, జనరల్ సర్జన్ రజిత యార్లగడ్డ, న్యూరో సర్జరీ గట్టినేని సురేష్, ఆర్థోపెడిషియన్ మేదరమెట్ల అనిల్‌కుమార్, జనరల్ మెడిసిన్ డాక్టర్ టి.కిరణ్, ఛాతి వైద్య నిపుణులు యమున కాట్రగడ్డ వంటి ప్రముఖ వైద్యులు పలువురు అందుబాటులో ఉన్నారని వివరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రీయింబర్స్‌మెంట్ సౌకర్యం ఉన్నట్లు తెలిపారు.

- డాక్టర్ వై.రాధాకృష్ణమూర్తి పేరుతో ప్రతినెలా వైద్య శిబిరం
- రూ.100కే రూ.3000 విలువైన మందులు
- సేవా దృక్పథాన్ని చాటుతున్న డాక్టర్లు రామకోటేశ్వరరావు, రవీంద్రనాథ్, నాగమణి, రమాదేవి

నవతెలంగాణ - ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి:

ఖమ్మం కిన్నెరసాని థియేటర్ అప్‌లోని డాక్టర్ రాధాకృష్ణమూర్తి యలమంచిలి పాలి క్లీనిక్ సరసమైన ఫీజులతో సుదీర్ఘకాలంగా వైద్యసేవలందిస్తోంది. డాక్టర్ రామకోటేశ్వరరావు, ఎంబీబీఎస్, డీవో (ఆప్తమాలజిస్టు), డాక్టర్ వై.నాగమణి, ఎంబీబీఎస్, డీసీహెచ్ (పిడియాట్రిక్స్), డాక్టర్ వై.రమాదేవి ఎంబీబీఎస్, ఎండీ, డీజీవో (గైనకాలజిస్టు), డాక్టర్ వై. రవీంద్రనాథ్, ఎంబీబీఎస్, ఎంఎస్ (జనరల్ సర్జన్)లు వ్యాపార దృక్పథంతో కాకుండా ప్రజా శ్రేయస్సుకు అధిక ప్రాధాన్యం ఇస్తూ వైద్య సేవలందిస్తున్నారు. మాజీ ఎంపీ డాక్టర్ యలమంచిలి రాధాకృష్ణమూర్తి పేరిట నెలకొల్పిన ఈ హాస్పిటల్ ఆయన ఏ ఆశయంతోనైతే దీనిని నెలకొల్పారో దానిని నెరవేర్చడంలో ఆయన వారసులు చిత్తశుద్ధితో కృషి చేస్తున్నారని చెబుతుంటారు. పూర్తి







శాస్త్రీయ దృక్పథంతో ఆస్పత్రిని ముందుకు తీసుకెళ్లడమే కాకుండా డాక్టర్ వైఆర్‌కే నెలనెలా వైద్యశిబిరం పేరిట ప్రతి రెండో శనివారం గుమస్తాల సంఘం భవనంలో హెల్త్ క్యాంప్‌ను కూడా నిర్వహిస్తుండటం గమనార్హం. యర్రా శ్రీకాంత్, బండారు రమేష్, యాదాల చార్లెస్ సహకారంతో ఇప్పటి వరకు 40 వారాలకు పైగా వైద్య శిబిరాలు నిర్వహించారు. ఇప్పటి వరకు దాదాపు 3,500 మంది ఈ వైద్యశిబిరం ద్వారా వైద్యసేవలు, మందులు పొందారు. దాదాపు రూ.4 లక్షలకు పైగా ఈ విద్యశిబిరం నిర్వహణకు ఖర్చు చేశారు. హెల్త్ క్యాంప్‌లతో పాటు సెమినార్లు కూడా నిర్వహిస్తున్నారు. మూడు సంవత్సరాలకు పైగా ఈ వైద్యశిబిరం నిర్విరామంగా కొనసాగుతోంది. 19 అక్టోబర్‌న డాక్టర్ వైఆర్‌కే వర్ధంతి సందర్భంగా సెమినార్లు నిర్వహిస్తారు. వీటికి పలువురు చీఫ్ గెస్టులను ఆహ్వానించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ మెడికల్ క్యాంప్‌కు వైఆర్‌కే కుటుంబంలోని వైద్యులతో పాటు డాక్టర్లు చీకటి భారవి, ఏ. ప్రవీణ్‌కుమార్, కొల్లు అనుదీప్, పి.సుబ్బారావు, కేవీ భాస్కర్‌రావు, పి.వెంకటేశ్వర్లు తదితరులు సైతం సహకరిస్తున్నారు. మొత్తమ్మీద ఈ వైద్య శిబిరం మూలంగా ఎందరో పేద ప్రజలకు లబ్ధి చేకూరుతుంది. రూ.3వేల వరకు విలువ చేసే దీర్ఘకాలిక వ్యాధులకు సంబంధించిన మందులు కేవలం రూ.100కే లభిస్తుండటం గమనార్హం. యలమంచిలి పాలీ క్లీనిక్‌లోనూ ఫీజుల పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం వంటివి ఏమాత్రం ఉండవు. సామాన్యులకు సైతం అందుబాటులో ఉండే ఫీజులతో ఇక్కడ వైద్య సేవలందిస్తుండటం గమనార్హం.

వైద్యం పురోగతి

మొదటి పేజీ తరువాయి

రకాల పరీక్షలు చేస్తోంది. ఇప్పటి వరకు 94,718 మంది నమూనాలు సేకరించి, 1.86,642 పరీక్షలు చేశారు. ఆరోగ్య మేళ ద్వారా 5,800 మంది మహిళలకు సేవలందించారు. వీరిలో 1310 రెఫరల్ కేసులు, మామోగ్రామ్ 429 కేసులు నమోదయ్యాయి. అమ్మఒడి కింద 11 వాహనాలు ఏర్పాటు చేసి జిల్లా ఆస్పత్రి, సీహెచ్‌సీలకు వైద్యసేవలందిస్తున్నాం.

- టీకాలు..వ్యాక్సిన్‌లు...

ఒకప్పుడు 9 రకాల టీకాలు వేస్తే ఇప్పుడు 12 రకాల టీకాలు వేస్తున్నారు. జిల్లాలో కోవిడ్ వ్యాక్సినేషన్‌ను 104% ఫస్టు, సెకండ్ డోస్‌లు పూర్తి చేశారు. 50% మందికి ప్రికాషనరీ డోస్‌లు ఇచ్చాం. డెంగ్యూ మలేరియా కేసులు 1231 నుంచి 13కు మలేరియా కేసులు పడిపోగా, 16 నుంచి 0కు డెంగ్యూ కేసులు పడిపోయాయి. జిల్లాలో బోదకాలు వ్యాధి గ్రస్తులు 3,592 మంది, ఆసరా పెన్షన్ లబ్ధిదారులు 1,402 మంది ఉన్నారు. గతంలో వీరు రూ.1000 పెన్షన్ పొందితే ఇప్పుడు నెలకు రూ.2016 పెన్షన్ లభిస్తుంది. అసంక్రమిత వ్యాధిగ్రస్తులను గుర్తించడంతో పాటు ఉచితంగా మందులు సైతం ప్రభుత్వం పంపిణీ చేస్తుంది. రక్తపోటుకు సంబంధించిన ఎన్‌సీడీ కిట్ 68,112 మందికి అందించాం. క్యాన్సర్‌ను గుర్తించేందుకు 30 సం॥ పైబడిన వారిని స్క్రీనింగ్ చేస్తున్నాం. ప్రతి పంచాయతీలో టీబీ క్లబ్స్ ఏర్పాటు చేశాం. ఇంకా అనేక సేవలతో జిల్లా వైద్యఆరోగ్యశాఖ పురోగతిలో ఉంది.



ఏజెన్సీలో మెరుగైన వైద్య సేవలు

- సమస్యత్మాక గ్రామాల్లో దోమల నివారణ
- వైద్య సిబ్బంది కొరత లేదు... 24 గంటలు వైద్యసేవలు
- వైద్యశాఖ అధికారి

నవతెలంగాణ-కొత్తగూడెం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రభలకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, సమస్యత్మాకంగా ఉన్న గ్రామాల్లో ఇప్పటికే దోమల నివారణకు మందులు పిచికారి చేశామని, సరిహద్దు ఏజన్సీ గిరిజన, ఆదివాసీ, ప్రాంతాల్లో కోవిడ్, ఇరత అంటు వ్యాధులు ప్రభలకుండా ముందస్తు చర్యలతో సీజనల్ వ్యాధుల కట్టడికి చర్యలు తీసుకున్నాం... జిల్లాలో సీజనల్ వాధ్యుల పట్ల ప్రజలు నిర్లక్ష్యం చేయవద్దని, ఎలాంటి అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించాలని జిల్లా వైద్య శాఖ అధికారి "నవతెలంగాణకు" తెలిపారు.

ఏజెన్సీలో సీజనల్ వ్యాధుల పట్ల ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు..?

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎక్కువ భాగం ఏజన్సీ ప్రాంతం కావడంలో ముందస్తు ప్రణాళికలతో ఎలాంటి అంటు వ్యాధులు ప్రభలకుండా చర్యలు తీసుకున్నాం. గుత్తికోయ ఆవాసాలు, గూడాలలో, తండాలలో సీజనల్ వ్యాధులు రాకుండా ముందస్తుగా ఏజన్సీ ప్రాంతంలోని గ్రామాలలో ఐఆర్‌ఎస్ ద్రావణాన్ని పిచికారి చేశాం. సమస్యత్మాక గ్రామాలుగా గుర్తించిన 297 గ్రామాల్లో సమారు 150 గ్రామాల్లో మందు పిచికారి చేశారు. దోమతెరలు పంపిణీ సిద్ధం చేస్తున్నాము.

మలేరియా వ్యాధులు నమోదు ఎలా ఉంది..?

జిల్లాలో టైపాయిడ్, మలేరియా, డెంగ్యూ లాంటి వ్యాధులేమి నమోదు కావడంలేదు. ముందస్తు చర్యలతో ఇలాంటి వ్యాధులు అదుపులో ఉన్నాయి. ఇప్పటికే ఆరోగ్య సిబ్బందితో గ్రామాల్లో సర్వేలు చేయించాం. రక్త పరీక్షల ద్వారా స్వల అస్వస్తం ఉన్నవారికి సమీప ఆరోగ్య కేంద్రాల్లో వైద్యం అందించాం. సరిహద్దు ప్రాంతాల్లో కొన్ని కేసులు నమోదు అవుతున్నాయి.

రక్త పరీక్షా కేంద్రాలపై నిఘా విధంగా ఉంది..ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు..?

జిల్లాలో లైసెన్సు లేని ఆసుపత్రులు, రక్త పరీక్షా కేంద్రాలు ఉంటే వారిపై కఠిన చర్యలు తప్పవు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి నుండి అనుమతి తీసుకోవాలి. పూర్తి అనుమతులు లభించిన తర్వాతనే ఆసుపత్రుల్లో వైద్యసేవలు అందించాలి. అనుమతులు లేకుండా వైద్యం చేస్తే కఠిన చర్యలు తప్పవు. ఆస్పత్రి సీజ్ చేస్తాం. ఇటీవల 3 స్కానింగ్ సెంటర్స్ ఆకస్మింగా తనిఖీ చేసి నోటీసులు జారీ చేశాం. పేద, మధ్య తరగతి ప్రజలకు కొత్తగూడెం, భద్రాచలంలో అసుపత్రుల్లోనే వైద్య అందిస్తున్నాం.

ప్రజలకు ఎలాంటి వైద్య సేవలు అందుతున్నాయి...?

జిల్లాలో 24 గంటల వైద్య సేవలు అందుతున్నాయి. జిల్లాలో పీహెచ్సీలు 29 ఉన్నాయి. 5 అర్బన్ హెల్త్ సెంటర్స్ ఇతర ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నాం.24 గంటలు పనిచేసే 15 ఆరోగ్య కేంద్రాల ద్వారా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నాం. కొత్తగూడెంలో నూతనంగా నిర్మించిన 100 పడకల మాతశిశుఆరోగ్య కేంద్రం ద్వారా మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నాం. సేవలు విస్తృతంగా అందిస్తున్నాం.

సిబ్బంది సరిపడా ఉందా..?

జిల్లాలో వైద్య సిబ్బంది పూర్తిస్థాయిలో ఉంది. జిల్లాలో ఉన్న ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులున్నారు. ఇటీవలే డాక్టర్స్, నర్సులు, ఆరోగ్య సిబ్బంది.

టి-హబ్ ఎలా పనిచేస్తుంది...?

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠత్మకంగా ఏర్పాటు చేసిన తెలంగాణ డయాగ్నస్టిక్ సెంటర్ ద్వారా అనేక ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నాం. జిల్లాలోని ప్రతి ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో సేకరిచిన రక్త, ఇరత నమూనాలు కొత్తగూడెం ఏరియా ఆసుపత్రిలో ఏర్పాటు చేసి డయాగ్నస్టిక్ సెంటర్‌లో పరీక్షలు నిర్వహించడం జరుగుతుంది. దీని ద్వారా పేద మధ్యతరగతి ప్రజానీకానికి ఎంతో మేలుజరుగుతుంది. ప్రతి గర్భిణికి అన్ని రకాల పరీక్షలు నిర్వహించడం వలన పుట్టే బిడ్డ ఆరోగ్యంగా జన్మించే అవకాశం ఉంది. గత ఏడాది కంటే ఈ ఏడాది ప్రభుత్వ అసుపత్రిలో ప్రసవాలు తగ్గాయి.

పేద ప్రజలకు అత్యవసర సేవలు ఏలా అందిస్తున్నారు...?

జిల్లాలో అత్యవసర వైద్య సేవలకు ఉపయోగ పడేలా 'బేసిక్ లైఫ్ సపోర్టు అంబులెన్స్ ఉపయోగంలోకి తీసుకు వచ్చాం. తాజాగా జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ అంబులెన్స్ ప్రారంభించారు.

బేసిక్ లైఫ్ అంబులెన్స్ అత్యవసర వైద్య సేవలకోసం ఉంది.మెడికల్ ఆక్సిజన్ ఫర్ ఆల్ అనే సంస్థతో సహకారంతో సుమారు.రూ.28 లక్షలు 55 వేల ఖరీదుతో అధునాత పద్దతిలో ఏర్పాటుచేసిన అంబులెన్స్ సిద్ధం చేశాం. ప్రభుత్వం అందించే వైద్యసేవల కోసం కాకుండా ప్రజలు ముందస్తుగా వారి పరిసరాలు శభ్రంగా ఉంచుకోవడం, పరి శుభ్రమైన భోజనం, వేడిగా ఉన్నప్పుడే భోంచేయడం, నీరు కలుషితం కాకుండా శుభ్రమైన మంచినీరు తాగడం, తరుచూ వైద్యపరీక్షలు నిర్వహించడం వలన మన ఆరోగ్యం మనచేతులోనే ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లాలో ప్రభుత్వ, ప్రయివేటు సంస్థల ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న వైద్యులకు డాక్టర్ డే శుభాకాంక్షలు తెలిపారు. జిల్లాకు మెడికల్ కాలేజ్ మంజూరు కావడం సంతోషంగా ఉంది.

అనునిత్యం... జనస్వరం
Advt Spl. Feature
నవతెలంగాణ
ప్రత్యేక అనుబంధం | 01 శనివారం, జూలై 2023

మిమ్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు





- **డాక్టర్ ఆది మోహన్ రావు**

నవతెలంగాణ-భద్రాచలం రూరల్

తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్, చత్తీస్గడ్, ఒరిస్సా, మధ్యప్రదేశ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతమైన భద్రాచలం ఏజెన్సీ ప్రజలకు అన్ని రకాల మెరుగైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో భద్రాచలం పట్టణంలో మిమ్స్ హాస్పటల్ ప్రారంభించామని శ్రీనివాస నర్సింగ్ హెూమ్ అధినేత డాక్టర్ మోహన్ రావు అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్ ఆది మోహన్ రావు నవతెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడుతూ...భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో గత 30 సంవత్సరాలుగా శ్రీనివాస నర్సింగ్ హెూమ్ ఆధ్వర్యంలో వైద్య సేవలు ఈ ప్రాంత ప్రజలకు అందిస్తున్నామని తెలిపారు. మారుతున్న కాలానికి అనుగుణంగా ఈ ప్రాంత ప్రజలకు మల్టీ స్పెషాలిటీ వైద్య సేవలు అవసరాన్ని గుర్తించి అటువంటి కార్పొరేట్ వైద్యం కోసం ఇతర ప్రాంతాలకు ఈ ప్రాంత ప్రజలు వెళ్లే అవసరం లేకుండా భద్రాచలం పట్టణంలోనే శ్రీనివాస నర్సింగ్ హెూమ్ ఆధ్వర్యంలో అన్ని సౌకర్యాలతో మిమ్స్ హాస్పటల్‌ని జూన్ 14వ తారీఖున ప్రారంభించడం జరిగిందని అన్నారు.

నూతనంగా ప్రారంభించిన మిమ్స్ హాస్పటల్లో నైపుణ్యం, అనుభవిజ్ఞులైన నెఫ్రాలజీ, రేడియాలజిస్ట్, యూరాలజి, గ్యాస్ట్రో ఎంట్రాలజీ, జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్స్, లాప్రోస్కోప్ సర్జరీ, వంటి వైద్య సేవలను అందుబాటులోకి తెచ్చామని అదేవిధంగా అధునాతన టెక్నాలజీ కలిగిన సిటీ స్కాన్, ఫోర్ జి అల్ట్రా సౌండ్ స్కాన్, అనుభవం కలిగిన రేడియాలజిస్ట్ పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహిస్తున్నామని అదేవిధంగా అత్యాధు నికమైన యంత్రాలతో రక్త మూత్ర పరీక్షలు నిర్వహి ంచేందుకు ప్రత్యేక ల్యాబ్ నీ ఏర్పాటు చేశామని స్పష్టం చేశారు. భద్రాచలం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో నెలకొల్పిన మిమ్స్ హాస్పటల్ నందు 24 గంటల పాటు ఎమర్జెన్సీ క్రిటికల్ కేర్ వైద్య సదుపాయం కల్పిస్తూ అత్యవసర వైద్యం నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్లే అవసరం లేకుండా చూస్తున్నామని అన్నారు. ఏజెన్సీలో విస్తరించే సీజనల్ విష జ్వరాలు, గుండెపోటు, నరాలు సమస్యలు మెదడుకి సంబంధించిన జబ్బులతో పాటు పొట్టకు సంబంధించిన అన్ని సమస్యలకు వైద్య సేవలు అందించాలని లక్ష్యంతో మిమ్స్ హాస్పటల్ నెలకొల్పడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా పాము కాటు, యాక్సిడెంట్లు వంటి అత్యవసర పరిస్థితులలో ప్రాణాలు పోకుండా నిలిపే ప్రయత్నంలో భాగంగానే పట్టణ కేంద్రంలో మిమ్స్ హాస్పటల్ నేలకొల్పి వైద్య సేవలను అందిస్తున్నామని డాక్టర్ మోహన్ రావు స్పష్టం చేశారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- **ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ ఆర్.రాంప్రసాద్**

నవతెలంగాణ-మణుగూరు



వర్షాకాలం కారణంగా సీజనల్ వ్యాధులు విజృంభిస్తాయని ప్రజల అప్రమత్తంగా ఉండాలని మణుగూరు 100 పడకల ఆసుపత్రి సూపర్డెంట్ ఆర్.రాంప్రసాద్ తెలిపారు. డాక్టర్స్ డే సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడుతూ దోమల కారణంగా డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా తదితర విష జ్వరాలు పొంచి ఉంటాయన్నారు. వర్షాకాలంలో ప్రజలు పాటించాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. పరిసరాలలో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. నీటి గుంటలలో, కాళీ కొబ్బరి బోండాలలో, టైర్లలో తదితర ప్రదేశాలలో వీటిని లేకుండా చేయాలన్నారు. లార్వా అభివృద్ధి జరగకుండా చూడాలన్నారు. పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. తప్పనిసరిగా దోమతెరలు వాడాలన్నారు. రాత్రి వేళల్లో దోమలు దరిచేరకుండా జట్ కాయిల్స్, ఆల్ అవుట్ వెలిగించుకోవాలన్నారు. గృహాలను రోజువారి శుభ్రం చేసుకోవాలన్నారు. ఆహార పదార్థాలను పరిశుభ్రమైన ప్రదేశంలో భద్రపరచుకోవాలన్నారు. కాచి వడభూషిన నీటిని తాగాలన్నారు. వేడి ఆహార పదార్థాలను భుజించాలన్నారు.

ఛాతినొప్పి వస్తే... నిర్లక్ష్యం తగదు

- **ప్రసూన కార్డియాక్, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు, ఇంటర్నేషనల్ కార్డియాలజిస్టు శ్రీకర్ మిర్యాల**

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి:



ప్రస్తుత పరిస్థితుల్లో చిన్నవయస్సులోనే గుండెపోటు వస్తున్న దృష్ట్యా ఛాతినొప్పి విషయంలో నిర్లక్ష్యం తగదని ఇంటర్నేషనల్ కార్డియాలజిస్టు (ఉస్మానియా), ఖమ్మంలోని ప్రసూన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ శ్రీకర్ మిర్యాల సూచించారు. గుండెపోటు వచ్చినప్పుడు ఎంత త్వరగా వైద్యం అందితే మరణానికి ఆమడదూరం వెళ్లవచ్చు అన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా 'నవతెలంగాణ'తో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. హృదయ సంబంధ వ్యాధులు ప్రపంచంలోనే అత్యధిక మరణాలకు కారణమవుతున్నాయన్నారు. వీటిలో మయోకార్డియల్ ఇన్ఫెక్షన్ (గుండెపోటు, కార్డియో మయోపతి) అనగా గుండె కండరాల వ్యాధి అత్యంత ప్రమాదకరమైనది. భారతదేశంలో గుండెపోటు వచ్చేవారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. గుండెపోటుకు గురయ్యేవారి వయస్సు తగ్గుతోంది. చిన్నవయస్సు వారు కూడా గుండెపోటు బారిన పడుతున్నారు. దీనికి ధూమపానం, మద్యపానం, కలుషిత వాయువు, తిండిపదార్థాలు, పాశ్చాత్య ఆహార అలవాట్లు, వ్యాయామాలు తగినంత చేయకపోవడం, మానసిక ఒత్తిళ్లు అధికమవడం వల్ల పెరుగుతున్నాయని పరిశోధనలు తెలుపుతున్నాయి. గుండె ఆరోగ్యానికి కచ్చితంగా ఆహార నియమాలు పాటించడంతో పాటు వ్యాయామం, మానసిక ఒత్తిళ్లకు దూరంగా ఉండటం వంటివి సత్ఫలితాలనిస్తాయి. ఎప్పుడైనా ఛాతిలో నొప్పి ఉంటే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సంబంధిత డాక్టర్‌ను సంప్రదిస్తే ప్రాణాపాయం తప్పుతుందని డాక్టర్ శ్రీకర్ సూచించారు.

అధిక ఎక్సర్‌సైజ్ అనర్థదాయకం

- **ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు మహేంద్రకుమార్**

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి:



అధిక వ్యాయామం అంతమంచిది కాదని ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు కొలికొండ మహేంద్రకుమార్ పేర్కొన్నారు. డాక్టర్స్ డే సందర్భంగా 'నవతెలంగాణ'తో మాట్లాడారు. " హెవీ ఎక్సర్‌సైజులు ఎముకలతో పాటు కండరాలకు ముప్పు తెస్తాయి. కండరాలు బలహీనపడటం, ఎముకల్లో సత్తువ తగ్గిపోవడం కనిపిస్తుంది. కరోనా సెకండ్ వేవ్ ప్రారంభ సమయం నుంచి ఇప్పటి వరకు ఇలాంటి కేసులు చాలానే వస్తున్నాయి. ప్రతి ఒక్కరూ విపత్కర పరిస్థితిని అధిగమించి తేలికపాటి వ్యాయామం చేయడం అలవర్చుకోవాలి. హెవీ ఎక్సర్‌సైజ్‌లు చేయకుండా వాకింగ్, జాగింగ్ లాంటివి చేస్తే మంచిది. ప్రస్తుత వర్షాకాలంలో రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా సంభవిస్తుంటాయి. కాబట్టి వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్త వహించాలి. ఈ సమాజంలో మనిషి మనుగడ సాధించాలంటే విద్య తప్పనిసరి, నిత్యం ఒత్తిళ్ల జీవితంలో ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే వైద్యం కూడా అంతే అవసరం. అత్యంత ప్రాధాన్యమైన విద్యా, వైద్యాన్ని ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందన్నారు. ఫలితంగా ఇవి ప్రభుత్వ పరిధిలో నుంచి తొలగిపోయి పూర్తిగా ప్రైవేట్ చేతుల్లో చేరాయి. ఈ రెండు రంగాల్లో ప్రైవేట్ వ్యక్తుల అజామాయిషీ పెరిగి వ్యవస్థపై ప్రభావం చూపుతుంది. ప్రభుత్వాలు బాధ్యతా యుతంగా వ్యవహరించాల్సిన విద్యా, వైద్యరంగాలపై ప్రైవేట్ వ్యక్తుల పెత్తనాన్ని అరికట్టక పోగా...ప్రోత్సహిస్తుండటం వల్ల సాధారణ, మధ్యతరగతి ప్రజలకు అందే పరిస్థితి లేకుండాపోయాయి. ప్రజలే తమ ఆరోగ్యాలను కాపాడుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. నిత్యం వ్యాయామం చేయడం, మంచి ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యపరిరక్షణ సాధ్యమవుతుంది. పరిసరాల అపరిశుభ్రత, ప్రమాదాలు సంభవించినప్పుడు సాధారణ ప్రజలకు ఇబ్బంది లేకుండా ఉండాలంటే హెల్త్ ఇన్సూరెన్స్ ఒక్కటే మార్గం."

సీజనల్ జ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- **డాక్టర్ సీతారామరాజు, ఎండి ఫిజీషియన్**

నవతెలంగాణ-భద్రాచలం రూరల్



ఏజెన్సీ ప్రాంతంలో వర్షాకాలం శీతాకాలంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల షుగర్, బీపీ, గుండె జబ్బు వంటి దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు జాగ్రత్తగా ఉండాలని ప్రముఖ వైద్య నిపుణులు మెడిలైఫ్ హాస్పిటల్స్ డాక్టర్ బి.వి సీతారామరాజు తెలియజేశారు. ఏజెన్సీ ప్రాంతంలో ప్రధానంగా వర్షాకాలంలో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి విష జరాలు విజృంభిస్తుంటాయని వాటి నివారణకు మన పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచడంతో పాటు డాక్టర్ పర్యవేక్షణలో వైద్యాన్ని చేయించుకోవాలని సూచించారు. డెంగ్యూ, టైఫాయిడ్ వంటి విష జ్వరాలు వచ్చినప్పుడు ఆ వ్యక్తులలో ఎక్కువగా ప్లేట్లెట్ సమస్య తలెత్తుతుందని ఆ సందర్భంలో ఖచ్చితంగా డాక్టర్ పర్యవేక్షణలోనే వైద్య సేవలు పొందాలని ఆయన కోరారు. సీజనల్‌లో వచ్చే డెంగ్యూ టైఫాయిడ్, మలేరియా వంటి విష జ్వరాలతో పాటు దీర్ఘకాలిక జబ్బులైన బీపీ, మధుమేహం, గుండె జబ్బులకు, మేడి లైఫ్ హాస్పిటల్స్‌లో ప్రత్యేక వైద్య సేవలు అందించటంతో అన్ని రకాల రక్త, మూత్ర పరీక్షలు అత్యాధునికమైన పరికరాలతో నిర్వహిస్తున్నామని వీటితో పాటు కిడ్నీ, గ్యాస్ట్రో, లివర్, సమస్యలకు అనుభవం కలిగిన ప్రత్యేక వైద్య నిపుణులతో తమ మెడి లైఫ్ హాస్పటల్లో ప్రత్యేక వైద్య సేవలు అందిస్తున్నామని అంతేకాక తమ హాస్పిటల్లో చెవి, ముక్కు, గొంతు సమస్యలకు డాక్టర్ సురేష్ కుమార్ సేవలు అందిస్తున్నారని ఈ సందర్భంగా డాక్టర్ సీతారామరాజు నవతెలంగాణతో తెలియజేశారు.

పౌష్టికాహారంతోనే తల్లిబిడ్డ క్షేమం

- **ప్రముఖ గైనకాలజిస్ట్ స్పందన**

నవతెలంగాణ-భద్రాచలం రూరల్



గర్భం దాల్చిన నాటినుండి పౌష్టికాహారాన్ని తీసుకుంటూ శరీరానికి తగిన వ్యాయామాని అందిస్తూ ఎటువంటి ఒత్తిళ్ళకు గురికాకుండా ఉండటమే తల్లిబిడ్డకు క్షేమమని ప్రముఖ గైనకాలజిస్ట్ జీవన్ హాస్పటల్ డాక్టర్ స్పందన తెలియజేశారు. బుధవారం ఆమె మాట్లాడారు. భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో ప్రధానంగా గర్భిణీలకు పౌష్టికాహారం లోపంతోనే అనేక రకాల సమస్యలు తలెత్తుతున్నాయని వాటిని అతికిమించేందుకు డాక్టర్ సలహా సూచనల ప్రకారం క్రమం తప్పకుండా మందులు వాడుతూ పౌష్టిక ఆహారం తీసుకోవాలని తెలియజేశారు. చిన్న వయసులో వివాహాలు చేయటం వల్ల కూడా ప్రసూతి సమస్యలు తలెత్తుతాయని, తల్లితండ్రులు విజ్ఞతతో ఆలోచించి ఆడపిల్లలకు 22 ఏండ్లు వచ్చాకే వివాహం చేయాలని ఆమె సూచించారు. వీలైనంతవరకు మేనరికపు వివాహాలను కూడా నివారించాలని ఆమె కోరారు. తమ జీవన ఆస్పటల్ ప్రారంభించినపటి నుండి వీలైనంతవరకు సహజ కానుపులకే అధిక ప్రాధాన్యత ఇస్తూ తల్లి బిడ్డల క్షేమం కోసం నిరంతర కృషి చేస్తున్నామని భవిష్యత్తులో దీన్ని కొనసాగిస్తామని ఆమె స్పష్టం చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో వైద్య సేవలు అందించడం అదృష్టమని ఈ బాధ్యతని ఒక గౌరవంగా స్వీకరిస్తూ వీలైనంతవరకు ఏజెన్సీ మహిళలకు మెరుగైన వైద్యం అందించగలుగుతున్నామని ఆమె ఈ సందర్భంగా నవతెలంగాణతో తెలియజేశారు.

స్ప్రింగ్ హాస్పిటల్ ప్రస్థానం

- **13 సంవత్సరాలుగా అలుపెరగని పోరాటం**

నవతెలంగాణ-మణుగూరు





తనను తాను రక్షించుకుంటూ తన ప్రాణాలను ఫణంగా పెట్టి...చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్న వారికి ప్రాణం పోసే శక్తి వైద్యులకు మాత్రమే ఉంది. ఫ్రంట్ లైన్ వారియర్‌గా గర్భిణీలకు సేవలందిస్తున్నారు ప్రముఖ గైనకాలజిస్ట్ డాక్టర్ సంఘమిత్ర. సహజంగానే మహిళలకు రక్తహీనత ఎక్కువగా ఉంటుంది. తమ ఆసుపత్రి వచ్చేవారికి ఎలాంటి ఆహారం తీసుకుంటే తల్లి పిల్లలు సుఖంగా ఉంటారో గర్భిణీలకు కౌన్సిలింగ్ ఇస్తూ ఉంటారు. సుఖ ప్రసవం పై అవగాహన కల్పిస్తారు. స్ప్రింగ్ హాస్టల్ ప్రారంభం కాకముందు 10 సంవత్సరాలు సింగరేణిలో వైద్య సేవలు అందించారు. ప్రజలకు సేవలందించేందుకు స్వతహాగా ప్రసూతి ఆసుపత్రిని ప్రారంభించారు. స్ప్రింగ్ ప్రసూతి ఆసుపత్రి ద్వారా వైద్య సేవలు అందిస్తూ, నర్సింగ్ పూర్తి చేసిన మహిళలకు, ప్రత్యక్షంగా పరోక్షంగా అనేక మందికి ఉపాధి కల్పిస్తున్నారు. ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతాల ప్రజలకు విస్తృత సేవలు అందిస్తూ తమకంటూ ప్రత్యేక స్థానం నిలబెట్టుకున్న గైనకాలజిస్ట్ డాక్టర్ సంఘమిత్ర. ప్రతి సంవత్సరం ఆస్పత్రి ప్రారంభోత్సవం రోజున పేదలకు అనాథలకు అన్నదానం చేస్తున్నారు. తమ ఆస్పత్రిలో పనిచేసే వారితో కుటుంబ సభ్యులుగా ఉంటూ ప్రొఫెషనల్‌గా వైద్య ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నా డాక్టర్ సంఘమిత్ర డాక్టర్ రమాకాంత్ ఏజెన్సీలో కంటి వైద్య నిపుణులుగా సుపరిచితులు ఎందరికో అభాగ్యులకు వెలుగునిచ్చారు. సుమారు 20 సంవత్సరాల నుండి రావుస్ కంటి హాస్పిటల్ ద్వారా వైద్య సేవలను అందిస్తున్నారు. డాక్టర్ సంఘమిత్ర డాక్టర్ రమాకాంత్‌లకు వేణు మెడికల్, ఆప్టికల్ హృదయపూర్వక డాక్టర్స్ డే శుభాకాంక్షలు.

అనుదినం.. జనపక్షం నవతెలంగాణ Advt Spl. Feature ప్రత్యేక అనుబంధం | 01 శనివారం, జూలై 2023

వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం

- కూరపాటి పిల్లల హాస్పిటల్

డా॥ప్రదీప్ కుమార్ కూరపాటి



నవతెలంగణ ఖమ్మం

వర్షాకాలం వచ్చే సీజనల్ వ్యాదులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డా.ప్రదీప్ కుమార్ కూరపాటి అన్నారు. డాక్టర్స్‌డే సందర్భంగా డాక్టర్లకు శుభాకాంక్షలు తెలిపారు. నవతెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడారు. మలేరియా ఇతర ఇన్‌ఫెక్షన్ల కన్నా మలేరియా జ్వరాన్ని త్వరగానే గుర్తించవచ్చు. చలితో కూడిన తీవ్రమైన జ్వరం 103 డిగ్రీల ఫారన్‌హిట్ ఉంటే మలేరియా గానే పరిగణించాలి. అయితే కొన్ని సార్లు సాధారణ జ్వరం వచ్చినపుడు కూడా చలిగా ఉంటుంది. కాని మలేరియా జ్వరంలో చలి వస్తూపోతు ఉంటుంది. జ్వరంలో తరచుగా హెచ్చుతగ్గులు కనిపిస్తూ నాలుగైదు రోజులైనా బాధ తగ్గకపోతే మలేరియా గానే పరిగణించాలి. జ్వరంతో పాటు తీవ్రమైన తలనొప్పి, ఒంటి నొప్పులు బాధిస్తాయి.

డెంగ్యూ : మన చుట్టుపక్కల నీరు నిలిచి ఉన్న కుంటల్లో పెరిగే దోమలే కాదు. మన ఇంట్లోని చిన్నచిన్న వస్తువుల్లో నిలిచిపోయిన నీటిలో ప్రవేశించిన దోమలు సైతం హాని కలిగిస్తాయి. డెంగ్యూను వ్యాప్తి చెందించే దోమలు ఇలాంటివే. పాడయిపోయిన డబ్బాలు, టైర్లు, ఇతర వస్తువుల్లో పడిన వర్షం నీటిలో ఈ దోమలు పెరుగుతాయి. డెంగ్యూ మూడు రకాలుగా ఉంటుంది. ఎముకల నొప్పితో కూడిన డెంగ్యూ జ్వరం చాలా వరకు దానికదే తగ్గిపోతుంది. కాని కొన్నిసార్లు ఈ జ్వరం వల్ల చర్మం పైన దద్దుర్లు ఏర్పడతాయి. రక్తనాళాలు పగిలి రక్తవూసావం అవుతుంది. ఈ స్థితి ప్రాణహాని కలిగిస్తుంది. దీన్ని హెమరేజిక్ డెంగ్యూ జ్వరం అంటారు. కొందరిలోరక్తం పరిమాణం తగ్గిపోయి రక్తపోటు పడిపోతుంది. మూత్రవిసర్జన కూడా తక్కువగా ఉంటుంది. ఇలాంటి డెంగ్యూకి గురైన చిన్నారులు అచేతన స్థితికి చేరుకుని మరణానికి చేరువవుతారు. ఈవ్యాధుల బాధ పోవాలంటే దోమల నివారణే ఉత్తమ మార్గం.

చికెన్ గునియా : చికెన్ గునియా వ్యాధిని చికెన్ గునియా జ్వరము అని అంటారు. ఈవ్యాధి వైరస్ అనే అతిసూక్ష్మక్రిముల ద్వారా వస్తుంది. చికెన్ గునియా ఎలా వ్యాపిస్తుంది? చికెన్ గునియా వ్యాధి 'ఏడిస్' అనే దోమ ద్వారా వ్యాపిస్తుంది. ఈ వ్యాధితో బాధ పడుతున్న వ్యక్తి నుండి ఆరోగ్యవంతమైన వ్యక్తికీ ఈ దోమద్వారా వ్యాధి సంక్రమిస్తుంది.

లక్షణాలు : చలిజ్వరము, తలనొప్పి, వాంతులు వచ్చినట్లు ఉండడం, వాంతులు, కీళ్లనొప్పులు, కొన్ని సందర్భాలలో చర్మముపై దద్దుర్లు కూడా రావచ్చు, విపరీతమైన కీళ్ళ నొప్పులు ఈ వ్యాధికి ప్రధాన లక్షణము, జ్వరతీవ్రత తగ్గినా, ఈ కీళ్ల నొప్పులు కొంతకాలము వ్యక్తికి ఉంటాయి.

టైఫాయిడ్ : టైఫాయిడ్, జ్వరంతోపాటే వస్తుంది. సాల్మోనెల్లాటైఫీ బ్యాక్టీ రియా ద్వారా ఇది సంక్రమిస్తుంది. ముఖ్యంగా నీరు, ఆహారం కలుషితమైతే రోగం బారిన పడతారు.ఈ టైఫాయిడ్ వ్యాధి సాల్మోనెల్లా పారా టైఫి అనే బ్యాక్టీరియా వల్ల కూడా వస్తుంది. ఇది ఆహారం, నీటిలో పొంచి వుండి వ్యాపి ్తచెందుతుంది. మలం ద్వారా వ్యాపించటానికి బలమైన కారణాలున్నాయి. ముఖ్యంగా జ్వరం వచ్చిన నాలు గైదు రోజులలో దీని ప్రభావం బాగా వుంటుంది.

వైరల్ జ్వరాలు : అయితే, వైరల్ జ్వరం అన్ని సీజన్‌లలో కంటే ఎక్కువగా వర్షాకాలంలో వస్తాయి. నార్మల్‌గా వచ్చే వైరల్ ఫీవర్ 9 రోజుల వరకూ మీ మీద ప్రభావం చూపుతుంది. చల్లని వాతావరణం మనసుకు ఆహ్లాదాన్నయితే ఇస్తుంది. కానీ, ఈ చల్లదనానికి సూక్ష్మక్రిముల బారినుండి కాపాడే శరీర భాగాలు కొన్ని శక్తి హీనంగా మారి పోతాయి. ఫలితంగా సూక్ష్మక్రిములు చాలా సులువుగా శరీరంలోకి ప్రవేశిస్తాయి. అందుకే శీతాకాలంలో, వర్షాకాలంలో ఎక్కువ మంది వ్కెరల్ జ్వరాలకు గురవుతుంటారు. ఈ రకమైన జ్వరం గొంతు నొప్పితో మొదలవు తుంది. అయితే కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే ఈ సమస్యలను అడ్డుకోవడం సాధ్యమే.

కామెర్లు : అపరిశుభ్ర పరిసరాలు, అపరిశుభ్ర నీళ్ళు, అపరిశుభ్ర ఆహారం వల్ల హెపటైటిస్-ఎ, హెపటైటిస్-ఇ ఇన్‌ఫెక్షన్స్ రావచ్చు. కాబట్టి ఈ మూడు పరిశుభ్రంగా చూసుకోవడం అవసరం. జ్వరం, నీరసం, ఆకలిలేకపోవడం, తలతిరగడం, కడుపులో అసౌకర్యంతో పాటు క్రమంగా జాండిస్ లాంటి లక్షణాలు బయట పడవచ్చు. హెపటైటిస్-ఎ, హెపటైటిస్-ఇ ఇన్‌ఫెక్షన్స్‌ని తగ్గించడానికి మందులేమీ లేవు. పరిశుభ్రతతో రాకుండా కాపాడుకోవచ్చు. కాబట్టి పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత ముఖ్యంగా కాళ్ళు, చేతులు కుడుక్కోవడం లాంటి విషయాల గురించి అందరికీ తెలియజెప్పాలి.

కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వాస్పత్రి

- కోవిడ్ సేవల్లో ప్రశంసలు
- ఆక్సిజన్ ప్లాంట్ సహా వైరాలజీ ల్యాబ్, డయాగ్నస్టిక్ సెంటర్
- అనేక అవార్డులు ఖమ్మం జిల్లా కేంద్ర ఆస్పత్రి సొంతం
- 'నవతెలంగాణ'తో సూపరింటెండెంట్ డాక్టర్ బి.వెంకటేశ్వర్లు



నవతెలంగాణ- ఖమ్మం

అత్యాధునిక వైద్య సదుపాయాలతో ఖమ్మం జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్‌కు దీటుగా సేవలందిస్తోందని సూపరింటెండెంట్ డాక్టర్ బి.వెంకటేశ్వర్లు తెలిపారు. కోవిడ్ విషయంలో ఆస్పత్రి సిబ్బంది అందించిన సర్వీసెస్‌పై ప్రశంసలు చూరగొన్నట్లు చెప్పారు. 'డాక్టర్స్ డే' సందర్భంగా వైద్యులు, నర్సింగ్, ఆస్పత్రి సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కేంద్ర ప్రభుత్వాస్పత్రి గురించి అనేక విషయాలను 'నవతెలంగాణ'కు వివరించారు. ఆయన మాటల్లోనే...

ఆస్పత్రిలోని పడకలు...

జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రిలో మొత్తం 410 పడకలున్నాయి. దీనిలో మెటర్నిటీ, పిడియాట్రిక్ కోసం 40, గర్భిణులకు 50, చిన్నపిల్లలకు 40, కరోనా సెకండ్ వేవ్ వచ్చాక 320 బెడ్స్ వరకు కరోనా పేషెంట్లకు కేటాయించాం. పెనుబల్లి, సత్తుపల్లి ఏరియా ఆస్పత్రులు సైతం ఆస్పత్రి పరిధిలోనే ఉన్నాయి. 50 బెడ్స్‌తో ఐసీయూ సౌకర్యం కల్పించాం. హైదరాబాద్ గాంధీ ఆస్పత్రి తర్వాత అత్యధిక కోవిడ్ కేసులు జిల్లా ఆస్పత్రికి వచ్చాయి. ఐసీయూ బెడ్స్ కూడా గాంధీ తర్వాత ఇక్కడే అత్యధికం వచ్చాయి.

హాస్పిటల్‌లోని సౌకర్యాలు...

ఇటీవల డయాగ్నస్టిక్ సెంటర్ ప్రారంభించాం. దీనిలో మొత్తం 57 రకాల టెస్టులు చేస్తున్నారు. ఆర్టీపీసీఆర్ (వైరాలజీ ల్యాబ్) ల్యాబ్ కూడా మంజూరైంది. ఆక్సిజన్ ప్లాంట్, ఎల్‌వోటీ సౌకర్యం ఉంది. సారపాకలోని ఐటీసీ నుంచి ఆక్సిజన్ ఇక్కడకు సరఫరా చేస్తున్నారు. మాతాశిశు సంరక్షణ కేంద్రంతో పాటు ఆస్పత్రితో కలిపి మొత్తం 570 బెడ్లు ఉండగా దీనిలో 410 వరకు సెంట్రల్ ఆక్సిజన్ సరఫరా అయ్యే పడకలు ఉన్నాయి. ఎక్కడా ఒక పాయింట్ కూడా ఖాళీ లేకుండా సెంట్రల్ ఆక్సిజన్ సౌకర్యం కల్పించాం.

అవార్డులు, ప్రశంసలు...

హాస్పిటల్ అభివృద్ధికి రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎంపీ నామ నాగేశ్వరరావు, కలెక్టర్ పి.వి గౌతమ్, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమలరాజ్ అందిస్తున్న సహకారం ఎనలేనిది. ఆస్పత్రిలో పారిశుధ్య నిర్వహణ ఆధారంగా ఇచ్చే కాయకల్ప అవార్డును జిల్లా ఆస్పత్రి ఐదుసార్లు దక్కించుకుంది. వైద్యప్రమాణాల ఆధారంగా ఇచ్చే ఎన్‌కాస్ సర్టిఫికెట్‌ను సైతం ఆస్పత్రి మూడుసార్లు గెలుచుకుంది. శిశు సంజీవని నిర్వహణ తీరు ఆధారంగా ఇచ్చే నేషనల్ నియో ఫామ్ (ఎన్‌ఎన్‌ఎఫ్) అక్రిడిటేషన్‌ను సైతం ఆస్పత్రి దక్కించుకుంది. గైనిక్ డిపార్టుమెంట్ నిర్వహణ తీరుకు ఇచ్చే లక్ష్య అవార్డు వచ్చింది. కాయకల్ప అవార్డులో భాగంగా రెండుసార్లు రూ.50వేల నగదు పారితోషికాన్ని నెగ్గింది.

- ఆస్పత్రి అందిస్తున్న సర్వీసెస్...

కార్డియాలజీ, న్యూరోసర్జరీ, యూరాలజీ, నెఫ్రాలజీ సర్వీసెస్ ఇస్తున్నాం. సిటీ స్కాన్, ఎంఆర్ఐ , 72 లక్షలతో రేడియాలజీ డిపార్ట్‌మెంట్, రెండు పిజీ కోర్సులు (డిఎన్‌జి) మంజూరైంది. మొత్తంగా ఆల్ సూపర్ స్పెషాలిటీ సర్వీసెస్ అందుబాటులోకి వచ్చాయి. క్యాన్సర్ లెవల్-2 పరీక్షలు చేసుకునే అవకాశం కూడా త్వరలో కలగనుంది. జిల్లా ప్రజలకు అందుబాటులో మెడికల్ కాలేజీ మంజూరై ఈ ఏడాది నుండి తరగతులను ప్రారంభించనున్నామని తెలిపారు.

వైద్యరంగంలోనూ ముందంజ

- అందుబాటులో అత్యాధునిక వైద్య సదుపాయాలు
- ఎటువంటి జబ్బునైనా నయం చేయగల నిపుణులు
- 250కి పైగా ఆస్పత్రులు... అత్యాధునిక డయాగ్నస్టిక్ సెంటర్లు
- హైదరాబాద్ తర్వాత తెలంగాణలోనే వైద్యపరంగా ముందంజ

నవతెలంగాణ - ఖమ్మం


వివిధ రంగాల్లో రాష్ట్రంలోనే ముందంజలో ఉన్న ఖమ్మం..వైద్యరంగంలోనూ తన ప్రత్యేకతను చాటుకుంటోంది. మెడికల్ పరంగా అన్ని రకాల వైద్యసదుపాయాలు ఇక్కడ లభిస్తున్నాయి. హైదరాబాద్ తర్వాత తెలంగాణలోనే అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయి. చుట్టుపక్కల రాష్ట్రాలు, జిల్లాల నుంచి కూడా పేషెంట్లు ఇక్కడికి వచ్చి జబ్బులు నయం చేయించుకుంటున్నారు. ఖమ్మం జిల్లాతో పాటు కొత్తగూడెం, నల్లగొండ, సూర్యాపేట, మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి, ఆంధ్రప్రదేశ్‌లోని కృష్ణ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఛత్తీస్‌గఢ్ తదితర రాష్ట్రాల నుంచి కూడా ఇక్కడికి పేషెంట్లు వస్తుంటారు. ఖమ్మంలో 250 ప్రైవేట్ ఆస్పత్రులకు అనుమతులున్నాయి. నాలుగు అర్బన్ హెల్త్‌సెంటర్లు, 30 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు ప్రభుత్వ ఆధీనంలో ఉన్నాయి. జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రిలోనూ అత్యాధునిక వైద్య సదుపాయాలు ఉండటం గమనార్హం. తాజాగా ఈ ఆస్పత్రిలో డయాగ్నస్టిక్ సెంటర్‌ను సైతం నెలకొల్పారు. సిటీ స్కాన్, అల్ట్రాసౌండ్ సౌకర్యాన్నీ కల్పిస్తున్నారు. నాణ్యమైన వైద్యసేవలందిస్తున్నందుకు గాను జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆస్పత్రికి అనేక జాతీయ స్థాయి అవార్డులు సైతం వచ్చాయి.

పేరెన్నికగన్న ప్రైవేట్ ఆస్పత్రులు...

జిల్లా కేంద్రంలో పేరెన్నికగన్న ప్రైవేట్ ఆస్పత్రులు అనేకం ఉన్నాయి. అత్యాధునిక డయాగ్నస్టిక్ సెంటర్లు అందుబాటులో ఉన్నాయి. మమత మెడికల్ కళాశాలకు అనుబంధంగా పనిచేస్తున్న మమత హాస్పిటల్‌లో సూపర్ స్పెషాలిటీ సేవలు రాయితీపై లభిస్తున్నాయి. హైదరాబాద్, విశాఖపట్నం, తిరుపతి, విజయవాడ కేంద్రంగా కొనసాగుతున్న కార్పొరేట్ ఆస్పత్రి అంకుర హాస్పిటల్‌కు ఖమ్మంలోనూ బ్రాంచీ ఉండటం గమనార్హం. అత్యాధునిక డయాగ్నస్టిక్ సౌకర్యాలున్న డాల్ఫిన్ డయాగ్నస్టిక్ సర్వీసెస్‌కు తెలంగాణ రాష్ట్రంలోనే ఏకైక బ్రాంచీ ఖమ్మంలోనే ఉంది. డాల్ఫిన్ డయాగ్నస్టిక్ సర్వీసెస్‌లో డిజిటల్ రేడియోగ్రఫీ, ఆల్ట్రాసౌండ్, ల్యాబోరేటరీ మెడిసిన్, డిజిటల్ ఎంఆర్ఐ 1.5టీ, కంప్యూటెడ్ టోమోగ్రఫీ (ఎండీసీటీ) పరీక్షలు నిర్వహించేందుకు అత్యాధునిక పరికరాలు అందుబాటులో ఉన్నాయి. టోటల్ డయాగ్నసిస్ సొల్యూషన్స్ సర్వీసెస్ ఇక్కడ లభిస్తున్నాయి. 1.5 టెస్లా ఎంఆర్ఐ, ఎండీసీటీ, మామోగ్రఫీ, 4డీ కలర్ డోప్లర్, డిజిటల్ ఎక్స్‌రే, ఈఈజీ, ఈసీజీ అండ్ ఈఎన్‌ఎంజీ, హిస్టోపాథాలజీ, ఫుల్లీ ఎక్విప్డ్‌ల్యాబ్ డాల్ఫిన్ డయాగ్నస్టిక్ సర్వీసెస్ ప్రత్యేకతలుగా చెప్పుకోవచ్చు. ఖమ్మంలో 30 ఏళ్లక్రితం స్థాపించిన బుగ్గవీటి ఈఎన్‌టీ హాస్పిటల్‌కు హైదరాబాద్‌లోనూ బ్రాంచి ఉంది. ఒకప్పుడు ముంబయి, హైదరాబాద్ వంటి పెద్ద నగరాల్లో మాత్రమే అందుబాటులో ఉన్న పెల్విఎస్టాబ్లర్ సర్జరీని ఖమ్మం జిల్లా కేంద్రంలోనూ అందుబాటులోకి ఉంది. మల్టీస్పెషాలిటీ, ఎమర్జెన్సీ, అతిపెద్ద ట్రామా కేర్ సెంటర్లు ఇక్కడున్నాయి. సంతాన సాఫల్యకేంద్రాలు, టెస్ట్ ట్యూబ్ బేబీ సెంటర్లు, ఎటువంటి గైనిక్ సమస్యలనైనా నయం చేయగల సామర్థ్యం ఉన్న నిపుణులు ఇక్కడున్నారు. చిన్నజబ్బు నుంచి గుండె జబ్బుల వరకు నయం చేయగల డాక్టర్లు ఖమ్మంలో ఉండటంతో ఎక్కడెక్కడి నుంచో పేషెంట్లు ఇక్కడికి వస్తున్నారు. కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తున్నప్పటికీ హైదరాబాద్‌తో పోల్చితే ఖమ్మంలో ఫీజులు కూడా తక్కువగా ఉండటంతోవివిధ రాష్ట్రాలు, జిల్లాల నుంచి పేషెంట్స్ ఇక్కడికి వైద్యం కోసం వస్తున్నారు. ఏ జబ్బు వచ్చినా ఖమ్మంలో నయం చేయగల నిపుణులు ఉండటం ప్రత్యేకతగా చెప్పుకోవచ్చు. ఈ ఏడాది నుంచి ఖమ్మంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీతో పాటు ప్రభుత్వ ఆసుపత్రిలో క్యాథ్‌ల్యాబ్, న్యూరో, సంబందింత వ్యాదులకు ప్రత్యేకంగా ఏర్పాటు చేశారు.

నీళ్లల్లో ఫ్లోరైడ్ శాతాన్ని పరీక్షించుకోవాలి...

దంత వైద్యనిపుణులు ఉదయ్‌కుమార్



నవతెలంగాణ-ఖమ్మం

తాగునీరు 90శాతం ఆరోగ్య సమస్యలకు కారణమవుతుందని మురారి డెంటల్ హాస్పిటల్ వైద్యులు, ప్రముఖ దంత వైద్యనిపుణులు డాక్టర్ ఉదయకుమార్ అన్నారు. 'డాక్టర్స్ డే' సందర్భంగా 'నవతెలం గాణ'తో మాట్లాడారు. తాగునీటిలో ఫ్లోరైడ్ వల్ల దంత క్షయం వస్తుందన్నారు. బోరు నీరు తాగేవారు ఫ్లోరైడ్ శాతాన్ని పరీక్షించుకున్న తర్వాతే తాగాల న్నారు. ప్రాంతాన్ని బట్టి బోరు నీళ్లలో లవణాలు మారు తాయన్నారు. తాగేందుకు అనువైనవని నిర్ధారించు కున్నాకే బోరు నీళ్ల తాగాలన్నారు. ఆహారంలో పోషకాల లోపాల వల్ల కూడా దంత సమస్యలు ఏర్పడుతాయన్నారు. చిన్నపిల్లలకు కొత్తగా దంతాలు వచ్చేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాల న్నారు.మనం ఆహారం తిన్నప్పుడు పళ్ల మధ్యలో కొంత ఇరుక్కుపోవడం, చాక్లెట్లు, బిస్కెట్లు, ఐస్క్రీమ్లు, కూల్డ్రింక్స్ వంటి వాటి ప్రభావం వల్ల కూడా దంతాలు పుచ్చి పోతాయన్నారు. పిప్పళ్లు ఏర్పడుతాయన్నారు.

Advt Spl. Feature
నవతెలంగాణ
ప్రత్యేక అనుబంధం | 01 శనివారం, జూలై 2023

అందరికీ అందుబాటులో జాగృత్ సేవలు

జాగృత్ హాస్పిటల్ వైద్యులు డాక్టర్ రాజశేఖర్ గౌడ్

నవతెలంగాణ- ఖమ్మం



జిల్లాలోనే అత్యాధునిక సదుపాయలతో ప్రజలందరికి అందుబాటులో జాగృత్ హాస్పిటల్ నందు సేవలు అందిస్తున్నామని డాక్టర్ రాజశేఖర్ గౌడ్ అన్నారు. డాక్టర్స్‌డే సందర్భంగ డాక్టర్లకు శుభాకాంక్షలు తెలిపారు. అసందర్భంగా నవతెలంగాణతో ప్రత్యేకంగా మాట్లాడారు... తమ హాస్పిటల్‌లో ఎమర్జెన్సీ కేసులు, ఎమ్మెల్సీ కేసులతో పాటు పాముకాటు, తేలుకాటు, పాయిజనింగ్, యాక్సిడెంట్ కేసులు 24 గంటలు వైద్యులు అందుబాటులో ఉండి చికిత్సలు అందిస్తారని, తమ హాస్పిటల్‌లో ఐసియూ, ఎఎంసి, ఇసిజీ, టూడీ ఎకో స్పెషనల్ రూమ్స్ ఇన్‌ఫిషన్ పంప్స్, ఎంటిలేటర్ సౌకర్యం మల్టీపేర మానీటర్స్, సెంట్రల్ ఆక్సీజన్ అత్యాదునిక ఆపరేషన్ థియోటర్, ల్యాబ్, ఫార్మిసీ 24 గంటలు వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. ఆస్పత్రిలో న్యూరోఫిజిషియన్, గ్యాస్ట్రో ఎంటరాలజిస్ట్, కిడ్నీ వ్యాదినిపుణులు, అందుబాటులో ఉన్నారని తెలిపారు.

'పల్స్'లో అత్యాధునిక వైద్యసేవలు

డాక్టర్ అన్వర్

నవతెలంగాణ- ఖమ్మం



పల్స్ హాస్పిటల్‌లో అత్యాధునిక వైద్య పరికరాలతో వైద్య సేవలు అందిస్తున్నామని డాక్టర్ అన్వర్ తెలిపారు. డాక్టర్స్ డే సందర్భంగా వైద్యులకు శు భాకాంక్షలు తెలాపారు. ఈసందర్భంగా నవతెలంగాణతో మాట్లాడుతూ.. వర్షాకాలం సీజన్ కావడంతో వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని వాటి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తమ హాస్పిటల్‌లో మలేరియా, డెంగ్యూ, విషజ్వరాలు, ప్లేట్‌లెట్స్ పడిపోవడం, తలనొప్పి, కళ్లుతిగరడం, మోకాళ్లు, కీళ్ల నొప్పులు, బిపీ, షుగర్, ఆస్తమా, పాయిజన్ అండ్ ఎమర్జెన్సీ టిబీ, కామర్లు అండ్ హైపెటైటీస్, తైరాయిడ్, పక్షవాతం, చాతినొప్పి, కిడ్నీలో రాళ్లు, కిడ్నీ ఫెయిల్యూర్స్, హెచ్ఐవి, ఎయిడ్స్ రోగులకు అత్యాదునిక సధుపాయాలతో వైద్యసేవలు అందిస్తున్నామన్నారు. తమ హాస్పిటల్‌లో అత్యాదునిక వెంటిలేటర్ సౌకర్యం అత్యదునిక సామర్థ్యంగల అత్యవసర సంరక్షణ ఐసియూ కేంద్రం సెంట్రల్ ఆక్సీజన్ ఎంయంసీ క్యాజువాటీ జనరల్‌వార్డు, 24 గంటలు పార్మసీ, ల్యాబ్ అంబులెన్స్ సౌకర్యం అందుబాటులో ఉన్నాయిని తెలిపారు. అంతే కాకుండా అపెండిక్స్, పిత్తాశయం, గర్భాశయం, అండాశయాలను ల్యాప్రాస్కోఫి సర్జరీలు, ఉబ్బిన నరాలకు, ఫైల్, ఫిష్టులాలకు లేజర్ సర్జరీలు వాస్క్యులర్ సర్జరీ, డయబెటీ ఫుడ్‌కేర్, మగవారిలో సంతాన సమస్యలు, కాలిన గాయాలకు ప్రత్యేక చికిత్సలు అందిస్తున్నామని తెలిపారు.

నియోజక వర్గ కేంద్రంలో పునాది వేసుకుంటున్న అంతర్జాతీయ సంస్థలు

● విస్తరిస్తున్న కార్పొరేట్ వ్యాపారం

నవతెలంగాణ-అశ్వారావుపేట

మారుమూల గిరిజన ప్రాంతం అయిన నియోజక వర్గం కేంద్రం అయిన అశ్వారావుపేటలో సైతం అంతర్జాతీయ వ్యాపార సంస్థలు పునాది వేసుకుంటున్నాయి. పట్టణంలోని జంగారెడ్డిగూడెం రోడ్‌లో పూర్వ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ స్థానంలో నూతనంగా నిర్మించిన రిలయన్స్ స్మార్ట్ పాయింట్‌ను



శుక్రవారం స్థలం యజమాని, జడ్పీటీసీ పూర్వ సభ్యులు అంకత మల్లికార్జున్ రావుతో పాటు రిలయన్స్ స్మార్ట్ పాయింట్ మేనేజర్ పవన్ కుమార్‌లు ప్రారంభించారు. ఇప్పటికే పట్టణంలో ట్రెండ్స్ వస్త్ర దుకాణం వ్యాపారం సాగిస్తుంది. అపోలో, మెడి ప్లస్ లాంటి కార్పొరేట్ ఔషధ దుకాణాలు వాటి బ్రాంచ్‌లను ఇక్కడ ఏర్పాటు చేయడంతో పట్టణ పౌరులు కార్పొరేట్ సంస్కృతికి అలవాటు పడుతున్నారు.

మంత్రి తన్నీరు హరీష్‌రావుకు స్వాగతం

నవతెలంగాణ- ఖమ్మం

ఉమ్మడి ఖమ్మం జిల్లాలలో గిరిజనులకు పోడు పట్టాలు పంపిణీ కార్యక్రమానికి ఖమ్మం వచ్చిన రాష్ట్ర వైద్య, ఆరోగ్య, నీటిపారుదల, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు శుక్రవారం మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీ నారాయణ స్వగృహంకు వచ్చిన సందర్భంగా మంత్రి హరీష్‌రావుకు బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం జిల్లా అధ్యక్షులు చింతనిప్పు కృష్ణ చైతన్య ఘనస్వాగతం పలికారు. అనంతరం మంత్రి తన్నీరు హరీష్‌రావును కష్ణ చైతన్య మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను బహుకరించారు.

యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

బోనకల్ : తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ శాసనసభాపక్ష నేత, మధిర శాసనసభ్యులు భట్టి విక్రమార్క మల్లు చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్ర ముగింపు సభ జూలై 2 ఆదివారం ఖమ్మంలో జరుగు తెలంగాణ జనగర్జన సభను జయప్రదం చేయాలని బోనకల్ మండలంలో బోనకల్ క్రాస్ రోడ్ నుండి రావినూతల, బోనకల్ గ్రామాల మీదుగా ముష్టికుంట్ల గ్రామం వరకు యూత్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీకి ముఖ్య అతిథిగా సిఎల్పీ నేత భట్టి విక్రమార్క కుమారుడు మల్లు సూర్య విక్రమాదిత్య పాల్గొని కార్యకర్తలను ఉత్సాహపరిచారు. అనంతరం ముష్టికుంట్ల గ్రామంలో జరిగిన సభలో సూర్య విక్రమాదిత్య మాట్లాడారు. కార్యక్రమంలో టీపిసిసి సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గాలి దుర్గారావు, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామకోటేశ్వరావు డిసిసి కార్యదర్శి బంధం నాగేశ్వరరావు, మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు షేక్ జమాలుద్దీన్, మధిర నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి, ఉపాధ్యక్షుడు ఉమ్మనేని రమేష్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు బుక్యా భద్రు నాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు మారపల్లి ప్రేమ్ కుమార్, బిసి సెల్ అధ్యక్షులు కందుల పాపారావు, ఎస్టీ సెల్ అధ్యక్షుడు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కేసీఆర్ వెంటే తెలంగాణ ప్రజలు

కారేపల్లి : తెలంగాణ ప్రజలు ముఖ్యమంత్రి కేసీఆర్ వెంటే ఉన్నారని ప్రతిపక్షాల కుయుక్తులు తెలంగాణలో తేలిపోనున్నాయని బీఆర్ఎస్ మండల అధ్యక్షులు పెద్దబోయిన ఉమాశంకర్ అన్నారు.శుక్రవారం బీఆర్ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశం కారేపల్లిలోని బీఆర్ఎస్ కార్యాలయంలో జరిగింది. ఈసమావేశంలో వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ, మండల రైతు బంధు కన్వీనర్ ఈసాల నాగేశ్వరరావు, నాయకులు తోటకూరి పిచ్చయ్య, అజ్మీర వీరన్న, తోటకూరి రాంబాబు, అడపా పుల్లారావు, బాణోత్ పద్మావతీ, సర్పంచ్‌లు కుమార్, సక్రు, జర్పుల శాంతిహచ్చు పాల్గొన్నారు.

త్రీఫేజ్ విద్యుత్ సరఫరా చేయాలని వినతి

కారేపల్లి : వ్యవసాయ సీజన్ నడుస్తున్న క్రమంలో త్రీ ఫేజ్ విద్యుత్ సరఫరా ఇవ్వాలని చీమలపాడు సబ్ స్టేషన్ పరిధిలోని చీమలపాడు, పాటిమీదిగుంపు, బాజుమల్లాయిగూడెం పంచాయతీల రైతులు ట్రాన్స్‌కో డీఈ కోరారు. ఈ ప్రాంత రైతులు వాట్సఫ్ ద్వారా పిర్యాదు చేశారు. త్రీ ఫేజ్ కరెంట్ ఇవ్వక పోవటంతో పోసిన మిరప నార్లు రక్షించుకోవటాని అవస్థలు పడుతున్నట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. త్రీఫేజ్ విద్యుత్ సరఫరాపై స్థానిక ట్రాన్స్‌కో అధికారులను సంప్రదించిన సరైన సమాధానం ఇవ్వటం లేదని రైతులు అగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రైతులు మొరను ఆలకించి త్రీ ఫేజ్ విద్యుత్‌ను సరఫరాను చేయాలని కోరారు. దీనిపై డీఈ సానుకూలంగా స్పందించినట్లు రైతు బానోత్ బావుసింగ్ తెలిపారు.

విద్యార్థులకు టై, బెల్ట్‌లు వితరణ

కల్లూరు : స్థానిక కల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో లైన్స్ క్లబ్ జోన్ చైర్మన్ చలువాధి నగేష్ పాఠశాలలోని 60 మంది విద్యార్థిని విద్యార్థులకు టై, బెల్ట్‌లను వితరణగా అందజేశారు. కార్యక్రమంలో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, స్థానిక కల్లూరు లైన్స్ లైన్స్ క్లబ్ అధ్యక్షులు దారా సురేష్, ఉపాధ్యక్షులు గంగుల నారాయణరావు, లైన్స్ క్లబ్ సభ్యులు కొప్పవరపు నరసింహారావు, ఇందోజు రమేష్ పాల్గొన్నారు..

వాటర్ బాటిళ్లు, మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

కల్లూరు : కల్లూరు మండల పరిధిలోని 31 గ్రామపంచాయతీలో పనిచేస్తున్న 7700 మందికి, ఆయా గ్రామాల్లో ఉపాధిహామీ పనులు చేస్తున్న కూలీలకు వాటర్‌బాటిళ్లు, మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ బీరవల్లి రఘు, జడ్పిటిసి కట్టా అజయ్‌కుమార్, చెన్నూరు సొసైటీ అధ్యక్షుడు టిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ అధ్యక్షుడు పాలపు రామారావు, లక్కినేని రఘు, పసుమర్తి చంద్రరావు, కాటంనేని వెంకటేశ్వరరావు, గ్రామల సర్పంచులు, పార్టీ నాయకులు, ఎంపీటీసీలు, ఉపాధి హామీ ఫీల్డ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైద్యశాలలకు ఆక్సిజన్ కన్సన్ట్రేటర్లు అందజేత

నవతెలంగాణ-దుమ్ముగూడెం



మండలంలోని దుమ్ముగూడెం, నర్సాపురం ప్రాదమిక ఆరోగ్య కేంద్రాలను రోగులకు అత్యవసర సమయంలో ఉపయోగించే ఆక్సిజన్ కన్సన్ట్రేటర్లను భద్రాచలం పట్టణానికి చెందిన ప్రథమ్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ వారు శుక్రవారం అందజేశారు. ఒక్కో వైద్యశాలకు రెండు ఆక్సిజన్ కన్సన్ట్రేటర్లను సంస్థ హెడ్ అనూషరెడ్డి చేతుల మీదుగా వైద్య సిబ్బందికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్లేస్‌మెంట్ కోఆర్డినేటర్ స్వర్ణదేవితో పాటు ఆయా వైద్యశాలల సిబ్బంది పాల్గొన్నారు.

నోట్ పుస్తకాలు పంపిణీ

నవతెలంగాణ-వైరా

ఖమ్మం జిల్లా వాసిరెడ్డి సేవా సమితి ఆధ్వర్యంలో వైరా మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. శుక్రవారం వైరా మండలంలోని విప్పలమడక ప్రాథమికోన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, లింగన్నపాలెం పిఎస్, కోస్టాల పిఎస్, రెబ్బవరం బిసి కాలని, ఎస్‌సి కాలనీ ప్రాథమిక పాఠశాలలు, అష్ణగుర్తి, వల్లాపురం యుపిఎస్ పాఠశాల విద్యార్థులు 187 మందికి సుమారు 700 నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి కొత్తపల్లి వెంకటేశ్వర్లు, వాసిరెడ్డి సేవా సమితి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వాసిరెడ్డి సుబ్బారావు, వీరభద్రం, అర్జునరావు, రాధాకృష్ణ, వెంకటేశ్వర రావు, రవికుమార్, విప్పలమడక మాజీ సర్పంచ్ పారుపల్లి కృష్ణారావు, సొసైటీ డైరెక్టర్ బాణాల కృష్ణమాచారి, విప్పలమడక యుపిఎస్ విద్యా కమిటీ చైర్మన్ రుద్రాక్షల రవికుమార్, రెబ్బవరం కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ సివన్నారయణ, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సముద్రాల వెంకటేశ్వర్లు, దాసరి వెంకటేశ్వరరావు, గుజ్జా జ్యోతి, షేక్ సర్వర్ బాబు,పోలూరు సత్యనారాయణ,సి హెచ్ ప్రకాశం,బాలాజీ,మధుబాబు, విద్యా కమిటీ చైర్మన్లు విద్యార్థుల తల్లి దండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను గుర్తించి పేద విద్యార్థులకు సహాయ పడాలనే తపనతో వైరా మండల పాఠశాలలను ఎంచుకుని సుమారు 700 మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలు ఉచితంగా అందజేసిన వాసిరెడ్డి సేవా సమితి కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.

రోడ్డు ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

● గ్రీన్‌ఫీల్డ్ హైవే రహదారి సేఫ్టీ మేనేజర్ మహేంద్ర వాజ్‌పాయ్

వైరా ఖమ్మం జిల్లా వైరాలో "రహదారి భద్రత జీవితానికి రక్ష" అనే కార్యక్రమాన్ని రోడ్ సేఫ్టీ టీం ఆధ్వర్యంలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్‌స్టేషన్ ఎదురుగా ప్రధాన రహదారిపై వాహనదారులకు రోడ్ సేఫ్టీపై అవగాహన కల్పించారు. వాహనదారులు ప్రమాదాల నివారణకు హెల్మెట్లు, సీట్ బెల్టును ఉపయోగించాలని కోరారు. మద్యాన్ని సేవించి వాహనాన్ని నడపవద్దని కోరారు. అతివేగం ప్రమాదకరమని, వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని కరపత్రాలను పంపిణీ చేశారు. అనంతరం స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో పర్యావరణాన్ని పరిరక్షిం చేందుకు మొక్కలు నాటారు. కార్యక్రమంలో వైరా ఎస్సై మేడా ప్రసాద్, రోడ్ సేఫ్టీ అసిస్టెంట్ మేనేజర్ లోకేందర్ సింగ్, టీ మురళీమోహన్, సేఫ్టీ ఆఫీసర్ రిసీవర్ సంతోష్, లక్ష్మీపతి సతీష్ , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

జనగర్జన సభకు బస్సుల నిరాకరణపై...

● ఆర్టీసీ డిపో ఎదుట పొంగులేటి వర్గీయుల ధర్నా

నవతెలంగాణ-సత్తుపల్లి

2వ తేదీన ఖమ్మంలో జరిగే ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ జనగర్జన సభకు బస్సులు నిరాకరణపై మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి వర్గీయులు శుక్రవారం సత్తుపల్లి ఆర్టీసీ డిపో ఎదుట ధర్నా నిర్వహించారు. ఓ 60 బస్సులకు పైగా డీడీలు కట్టించుకొని, బస్సులు లేవంటూ ఆ డీడీలు ఆర్టీసీ అధికారులు తిరిగి ఇచ్చేయడంతో పొంగులేటి వర్గీయులు ధర్నాకు దిగారు. ఆర్టీసీ అధికారులు, బీఆర్ఎస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం బస్సులు ఏర్పాటు కోరుతూ ఆర్టీసీ డీఎం రాజ్యలక్ష్మీకి వినతిపత్రం అందించారు. ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సీ కార్పొరేషన్ మాజీ ఛైర్మెన్ పిడమర్తి రవి, కొండూరు సుధాకర్, ఉడతనేని అప్పారావు, పద్మజ్యోతి, మందపాటి ముత్తారెడ్డి, కిరణ్, సత్యంబాబు, కృష్ణారెడ్డి, మాధవరెడ్డి, సత్యనారాయణరెడ్డి, దయాకరరావు (నాని), ఉదయభాస్కర్, ఇరపా కృష్ణారావు, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

మద్యం మత్తులో రైతు బలవన్మరణం

నవతెలంగాణ-ఆళ్ళపల్లి (గుండాల)

మద్యం మత్తులో పురుగుల మందు తాగి ఓ రైతు బలవన్మరణానికి పాల్పడిన ఘటన గుండాల మండల పరిధిలోని కొడవటంచ గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. కుటుంబ సభ్యుల తెలిపిన వివరాల ప్రకారం.. కొట్టెం ప్రభాకర్ (38) ఐదు రోజుల క్రితం ఇంట్లో ఎవరు లేని సమయంలో పూటుగా మద్యం తాగి మత్తులో పురుగుల మందు తాగాడు. అతని పరిస్థితి గమనించిన కుటుంబ సభ్యులు 108 ద్వారా గుండాల ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకువచ్చి చికిత్స అందించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి ఆస్పత్రికి తీసుకువెళ్లారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో శుక్రవారం మృతి చెందాడని తెలిపారు. మృతుడు గతంలో రెండుసార్లు పురుగుల మందు తాగి సకాలంలో వైద్యం అందడంతో ప్రాణాలతో బయటపడ్డాడని అన్నారు. మృతుడికి భార్య రజిత, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

వెంకన్న కుటుంబానికి 10 లక్షల ఎక్స్గ్రేషియా ప్రకటించాలి

నవతెలంగాణ-ఆళ్ళపల్లి

ఆళ్ళపల్లి మండల కేంద్రానికి చెందిన కాళ్ల వెంకన్న చెట్టు మీద పడి ప్రమాదవశాత్తు మృతి చెందడం చాలా దురదృష్టకరమని, ప్రభుత్వం తన కుటుంబానికి రూ.10 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రేసు ఎల్లయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన వెంకన్న మృతదేహానికి నివాళులర్పించి, కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

ఆదివాసీలకు ఇండ్ల స్థలాలివ్వాలి

నవతెలంగాణ-చంద్రుగొండ

ఇల్లు లేని నిరుపేద ఆదివాసీలందరికీ ప్రభుత్వ స్థలాలలో ఇండ్ల స్థలాలు కేటాయించాలని తుడుం దెబ్బసరావుపేట నియోజకవర్గ కన్వీనర్ కుంజా వెంకటేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ తహసీల్దార్ కార్యాలయం ఇన్చార్జ్ రఘుకు వినతిని సమర్పించి, మాట్లాడారు. కార్యక్రమంలో నాగేశ్వరావు, యశోద, బచ్చల రమణ, పార్వతి, రాజేశ్వరి తదితరులు ఉన్నారు.

ఆదర్శ క్రీడాపాఠశాలకు ఎంపికైన విద్యార్థి రజిని సంతోష్

నవతెలంగాణ-దమ్మపేట

ఆదర్శ క్రీడాపాఠశాలకు టీడబ్ల్యూపీఎస్ మొద్దులగూడెం ఎస్టీ కాలనీ విద్యార్థి రాజిని సంతోష్ మార్చి 2023 నెల నందు మోడల్ స్పోర్ట్స్ స్కూలు కిన్నెరసాని నందు ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయిలో నిర్వహించిన పలురకాలైన క్రీడా అంశాల పరీక్షలలో అత్యున్నత ప్రతిభ కనబర్చి పరీక్షలలో ఉత్తీర్ణత సాధించి మోడల్ స్పోర్ట్స్ స్కూలు కిన్నెరసాని నందు సీటు సాధించటం జరిగింది. ఈ సందర్భముగా ఈక్రీడా పాఠశాలలో సీటు సాధించిన విద్యార్థి రాజిని సంతోష్, విద్యార్థి సీటు సాధనలో ప్రత్యేక శ్రద్ధ వహించి, సీటు సాధనలో కృషి చేసిన ప్రధానోపాధ్యాయులు నాగరాజుని ఎంఈఓ లక్ష్మీ, పాఠశాల ఎస్ఎంసీ కమిటీ ఛైర్మెన్ పూచి శ్రీనివాస్, సర్పంచ్ సున్నం రాము, గ్రామస్తులు ప్రత్యేకంగా అభినందించారు.

అక్రమ అరెస్టును ఖండించండి

నవతెలంగాణ-టేకులపల్లి

పోడు పట్టాలు పంపిణీ చేస్తున్న తరుణంలో ఏఐకెఎమ్ఎస్ జిల్లా అధ్యక్షులు బాణోత్ ఊక్లాను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడం అన్యాయమని పీవైఎల్ జిల్లా డివిజన్ కార్యదర్శి నోముల భానుచందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పోడు భూముల పట్టాలు అడుగుతే, అరెస్టు చేస్తారా! ఇందుకేనా తెలంగాణ సాధించుకున్నది. ముఖ్యమంత్రి కేసీఆర్ నియంత పాలనకు నిదర్శనమే ఈ అక్రమ అరెస్టులు అన్నారు. అరెస్టు చేసిన వారిని తక్షణమే విడుదల చేయాలని, పోడు భూముల పట్టాలకై దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికీ పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఇల్లందు : భద్రాద్రికొత్తగూడెం, మహబూబాద్ జిల్లాలో సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ, ఏఐకేఎంఎస్, పీవైఎల్ ప్రజాసంఘాల నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టుచేశారని ఎఐకెఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎదళ్ల సత్యం అన్నారు. ఈ చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. నిర్బంధాన్ని నమ్ముకుని అరెస్టులు, జైలతో ఉద్యమాలను అణిచివేయటం సాధ్యంకాదని కేసీఆర్ దొర గుర్తిస్తే మంచిదని అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ఫారిన్‌కు పంపే పోస్టులకు కొత్తగా డాక్ ఘర్

నవతెలంగాణ-కొత్తగూడెం

కొత్తగూడెం హెడ్ పోస్టాఫీసు నందు శనివారం నుండి ఫారిన్‌కు పంపే పోస్టుల కొరకు కొత్తగా డాక్ ఘర్ నిర్యత్ కేంద్ర పేరుతో అతి తక్కువ ఖర్చుతో నాణ్యమైన ఫారిన్‌కు పార్సిల్ సేవలు అందుబాటులోకి వచ్చినట్లు కొత్తగూడెం హెడ్ పోస్ట్ మాస్టర్ సంతోష్ ప్రకటనలో తెలిపారు. కావున కొత్తగూడెం, పరిసర ప్రాంతాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినయోగం చేసుకోవాలని కోరారు. వివరాలకు పోస్ట్ మాస్టర్ కొత్తగూడెం హెడ్ పోస్ట్ అఫీస్ లో సంప్రదించగలరని విజ్ఞప్తి చేశారు.

పివైఎల్ రాష్ట్ర మహాసభల పోస్టర్స్ ఆవిష్కరణ

నవతెలంగాణ-ముదిగొండ

ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) రాష్ట్ర 8వ మహాసభల పోస్టర్స్‌ను పివైఎల్ జిల్లా అధ్యక్షులు మాదారపు ఉమాశంకర్ పమ్మి గ్రామంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే నెల 4, 5 తేదీల్లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లెందులో జరిగే పివైఎల్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో పివైఎల్ నాయకులు అబ్దుల్ రహీం, నిశాంత్, ఉపేందర్, సైదులు, నరేష్, నరేందర్, నరసింహారావు, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.